సమాజంలో మానవ మనుగడ గూర్చి క్లుప్తంగా వివరించేది సామాజిక శాస్త్రం. మానవుల మధ్యగల సంబంధాలు, ఆచార సాంప్రదాయాలు, సంస్కృతీ కట్టుబాట్లను తెలుపుతూ పరిణామక్రమంలో భాగంగా సామాజిక పరిణితి ఎలా చెందుతుంది? ఎన్ని కొత్త విషయాలు పుట్టుకొచ్చి సమస్యలను తలపెడుతున్నాయి? వాటినెలా పరిష్కరించుకోవాలి? బంధాలు, అనుబంధాల వల్ల కలిగే లాభాలేంటి? పరిస్థితులను బట్టి మనిషి ఆలోచనారీతిలో మార్పులెలా వస్తాయి? వాటినెలా నియంత్రించుకోవాలి? అసలు మనిషి మనిషిలా జీవించడానికి ఏం చేయాలి? ఎలా చేయాలి? అని తెలియచేసేదే సామాజిక శాస్త్రం. ఈ శాస్త్రం అవసరం సమాజంలో ప్రతి ఒక్కరికి ఉంటుందనడంలో నిజంలేకపోలేదు. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రపంచం ఒక కుగ్రామంగా తయారయింది. పారిశ్రామికీకరణ, ప్రైవేటీకరణ, పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెంది, ప్రపంచమంతటా వ్యాప్తి చెందడంతో నగరీకరణ గావించి, పల్లెలు సైతం నగరాలుగా మారిపోతున్నాయి. పరిణామక్రమంలో భాగంగా క్రమంగా ఒకప్పటి పల్లె వాతావరణం కనుమరుగవుతున్నది. దానితోపాటు ఉమ్మడి కుటుంబాల స్థానంలో కుటుంబాలు వెలసి, పెరుగుతున్న సాంకేతికాభివృద్ధి వలన శ్రమ విభజన పెరిగి, మానవులు క్షణం తీరికలేకుండా యాంత్రిక జీవనం గడుపుతున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. ఒకప్పుడు భారతదేశం అంటేనే కట్టుబాట్లు, సంస్కృతి, ఆచార సాంప్రదాయాలను, ఒత్తిడిలను జయించడం లాంటి వాటిని పెద్దల నుండి నేర్చుకోవడానికి దోహదపడేవి. కానీ నేడు అలాంటి పరిస్థితులు కనుచూపు మేరలో కూడా కనిపించడం లేదు. యాంత్రిక జీవన విధానంలో చిన్న కుటుంబాలు వెలసి, పుట్టిన పసిపాపలను వివిధ కేర్ సెంటర్లలో ఉంచి భార్యాభర్తలిద్దరూ పొద్దునపోయి రాత్రికొచ్చే ఉద్యోగాలు చేస్తేగానీ నాలుగు డబ్బులు వెనుకేసుకోలేని పరిస్థితులు దాపురిస్తున్నాయనడంలో ఎలాంటి ఆశ్చర్యం అక్కరలేదు. అంతా పోటీ ప్రపంచంలా తయారై పిల్లలను సైతం పుస్తకాలను బట్టీపట్టే మిషన్‌లా తయారు చేస్తూ ర్యాంకులు, మార్కులంటూ వారిపై ఒత్తిడి తెచ్చే తల్లిదండ్రులెందరో ఉన్నారు. రోజురోజుకు పెరుగుతున్న సాంకేతికాభివృద్ధి వల్ల మనిషి ఒంటరి జీవితాలకు అలవాటు పడటం, ఒత్తిడిలను జయించలేక పలు సమస్యలను కొని తెచ్చుకోవడం, మానవ సంబంధాలను మంటగలిపే కార్యక్రమాలకు పూనుకోవడం, స్వార్థపూరితంగా ఆలోచించడం లాంటి కార్యకలాపాలకు పూనుకుంటున్నారంటే చదువుకున్న చదువులో ఆ విషయాలకు సంబంధించిన సమాచారం లేకపోవడమే ప్రధాన కారణమేనని చెప్పడంలో ఎలాంటి ఆశ్చర్యమక్కరలేదు. ప్రపంచంలో భారతదేశానికి ఒక విశిష్ట స్థానం ఉండటానికి గలకారణం మనదేశంలోని సంస్కృతీ, ఆచార సాంప్రదాయాలు, కట్టుబాట్లు, విలువలు, జానపద రీతులు, భిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగి ఉండటమే. వీటి గురించి తెలిపేదే సామాజికశాస్త్రం. సమాజ పరిణామ దశలను, సమాజంలోని మానవ సంబంధాలను, సమాజ మనుగడను, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, సామాజిక అంశాల గూర్చి వివరిస్తుంది. సమాజమనుగడ సక్రమంగా సరైన రీతిలో కొనసాగాలంటే సమాజంలోని అంతర్గత సంబంధాలు, సంస్కృతీకరణ, సామాజీకరణ, స్థిరీకరణ ఏవిధంగా జరుగుతుందో తెలుపుతుంది. ●

# ప్రజావాక్కు



## ఎన్నికలు ప్రశాంతంగా జరిపించాలి

**ఆంధ్రప్రదేశ్** ఓటర్‌జాబితాలో తవ్వేకొద్దీ అక్రమాలు బయట పడుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార పార్టీ నేతలు చేస్తున్న అరాచకాలను ఎన్నికల సంఘం పసికట్టలేకపోవడం,ఫిర్యాదుచేసినా పట్టించుకోకపోవడం, నకిలీలనుచేర్చడం,అర్హుల తొలగింపు వంటివి అక్రమార్కులకుబలం చేకూరుస్తుంది. జాబితాలోఫొటో, చిరునామా, పోలింగ్‌బూత్‌లు,నియోజకవర్గాలనే మార్చిఅర్హులను ఓటేయకుండా అయోమయానికి గురి చేస్తున్నారు. ఇప్పటికైనా ఎన్నికల సంఘం సమగ్ర దృష్టిసారించి అక్రమార్కులు, అధికారులపై కఠినచర్యలు చేపట్టాలి. రాబోవు సాధారణ ఎన్నికల్లో కేంద్రబలగాలు నేతృత్వంలోఎన్నికలు జరపాలి. అలాగే సక్రమమైన ఓటర్‌జాబితా తయారయ్యే వరకు అవసరమైతే ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు వాయిదా వేసైనా ప్రశాంతంగా జరిపించాలి.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

## జర్నలిస్టులకు రక్షణ ఏది?

**గతంలో** ఎన్నడూ లేనివిధంగా జర్నలిస్టులపైదాడులు జరుగుతున్నాయి. ప్రజలపైనే కాదు ప్రజల పక్షాన సమస్యలను వినిపిస్తూ వాస్తవాలను ప్రజలకు చేరవేస్తూ సమాజహితం కోసం అహర్నిశలు పనిచేసే విలేకరులపై, పత్రికా కార్యాలయాలపై కొందరు నాయకులు దాడులు చేయడం ఎంతో అమానుషం. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉండే జర్నలిస్టులపై దాడులుచేసే అల్లరిమూకలను కఠినంగా శిక్షించకపోగా నిందితులను ప్రోత్సహించేలా వ్యవహరించడం దురదృష్టకరం. గత చరిత్రను పరిశీలిస్తే పాత్రికేయులపై భౌతిక దాడులకుపాల్పడి పత్రికాస్వేచ్ఛనుహరించాలనే ఆలోచనతో ఉన్న ఏ ప్రభుత్వమూ మనుగడ సాగించలేదు.

-తూలుగు రమణారావు, శ్రీకాకుళం

## విద్యార్థుల విహారయాత్రలు

**తెలంగాణ** రాష్ట్రంలో ఉన్న వివిధప్రభుత్వ,ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులను వివిధప్రాంతాల్లోని చారిత్రాత్మకమైన ప్రదేశాలను, కట్టడాలను, నిర్మాణాలను, తవ్వకాలను వివిధ ప్రాంతాలకు వెళ్లి వీక్షించడానికిగాను ప్రతి విద్యాసంస్థ మండల జిల్లావిద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు విహార యాత్రలు ఏర్పాటు చేయాలి. విద్యార్థులు పాఠాలు విన్నదానికంటేవెళ్లి చూస్తే ఆ అనుభూతి ఉంటుంది.

-రాపాక రవీందర్, జనగామ

## వడ్డీ రేట్లు పెంచాలి

**బొగ్గు** పరిశ్రమలో పనిచేస్తున్న నాలుగు లక్షల మంది కార్మికుల కోల్‌మైన్స్ ప్రావిడెంట్ సంస్థ ట్రస్ట్ బోర్డు 180వ బోర్డు సమావేశం జరిపింది. ఈసమావేశంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సిఎంపిఎఫ్ సభ్యులకు 7.6 శాతం వడ్డీ రేటు ఇవ్వాలని ప్రతిపాదనపై అంగీకరించబడింది. దీని ఆమోదం కోసం ఆర్థిక మంత్రిత్వశాఖకుపంపబడుతుంది.అంటే గతసంవత్సరం బొగ్గు కార్మికుల కోసం సిఎంపిఎఫ్ బోర్డు ఆఫ్ ట్రస్టీ 2022-23 ఆర్థిక సంవత్సరానికి నిర్ణయించిన 7.6 శాతం వడ్డీ రేటును కొనసాగిస్తూ ఈసారి కూడా అంతే రేటు 7.6 శాతంగా నిర్ణయించారు. దీనివల్ల బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న లక్షలాది కార్మికులకు పెద్దదెబ్బ. ఎందుకంటే ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల ఇపిఎఫ్‌కు 35వసమావేశంలో 2023 ఆర్థిక సంవత్సరానికి ఆరు కోట్ల మంది సభ్యులకు 8.25 శాతం వడ్డీరేటును సిఫార్సుచేసింది. కేంద్రప్రభుత్వం కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ బలోపేతం చేస్తూ ఫండ్‌పై వడ్డీరేట్, పెన్షన్ పెంచాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

## జాతి రత్నాలు

**భారత** అంతరిక్ష పరిశోధన సంస్థఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తొలి మానవ సహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్‌కు ఎంపికైన నలుగురు వ్యోమగాములు భారత జాతి రత్నాలు. గ్రూప్ కెప్టెన్లు ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అజిత్ కృష్ణన్, అంగద్ ప్రతాప్, వింగ్ కమాండర్ శుభాన్షు శుక్లా నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూర్వ విద్యార్థులు, భారత వాయుసేన యుద్ధ పైలట్లు కావడం గమనార్హం. అంతరిక్షంలోకి వెళ్లిన మొదటి భారతీయుడుగా రాకేష్‌శర్మ గుర్తింపు పొంది ఉన్నారు. కల్పనాచావ్లా, సునీత విలియమ్స్ కూడా అంతరిక్ష యానం చేసిన భారత సంతతి మహిళలు.గగన్‌యాన్ ద్వారా యావత్ భారత జాతి ప్రతినిధులుగా అంతరిక్ష యానం చేయనున్న ఈ నలుగురు వ్యోమగాములు కూడా చరిత్రలో నిలిచిపోతారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ప్రాణాలకే ప్రమాదం

ప్రస్తుతకాలంలో ఏదైనా ఆరోగ్యసమస్యలు వచ్చినప్పుడు వైద్యుడి దగ్గరికి వెళ్లి సంప్రదించకుండా సొంతంగా యూ ట్యూబ్, గూగుల్ వంటి సోషల్ మీడియాలో వెతికి వచ్చిన రోగానికి సంబంధించిన మందులను మెడికల్ దుకాణాల్లో తెచ్చుకుని వేసుకుంటున్నారు. అలాగే యాంటి బయటిక్స్ పరిమితికి మించి వినియోగిస్తున్నారు.

-ఇట్టబోయిన రాజు, కొండాపూర్, జనగామజిల్లా

# విప్లవాత్మక సంస్కరణలతో 'సిద్ధం'

**రత్నకుమారి**

సిద్ధం సభలు వినూత్నంగా ఉన్నాయి. నిజాయితీగాను ఉన్నాయి. వైసిపి శ్రేణులను ఆత్మవిశ్వాసాన్ని ఉప్పొంగించేలా ఉన్నాయి. అంతేకాదు ప్రత్యర్థి నేతల గుండెలను దడదడ లాడించేలా ఉన్నాయి కూడా. ఆంధ్రప్రదేశ్‌లో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నద్ధతకు శ్రీకారం చుట్టి సిద్ధం సభలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇంత వరకు సిద్ధం సభలను మూడింటిని నిర్వహించడం జరిగింది. మొదటిది భీమిలిలోనూ రెండవది దెందలూరు లోను మూడవ సిద్ధం సభ రాప్తాడులో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ మూడు సిద్ధం సభలు ఒకటిని మించి మరొకటి నభూతో నభవిష్యత్తుగా వైసిపి శ్రేణుల కేరింతల మధ్య అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. రాప్తాడు సిద్ధం సభతో దానిని పోల్చి విశ్లేషణ చేయాల్సిన తప్పని పరిస్థితిని రాప్తాడు సృష్టించింది. సిద్ధం సభలు నిజాయితీగా ఉన్నాయి అని ఎందుకు విశ్లేషణ చేయాల్సి వచ్చిందంటే ఐదు సంవత్సరాల తన పరిపాలన కాలంలో ముఖ్యమంత్రిగా జగన్ తాను ఎపి ప్రజలకు ఏమిచేశారో, ఏయే సంక్షేమ పథకాలు అందించారో, ఏ అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించి అమలుచేశారో వివరించి తన ప్రభుత్వం వల్ల మీ ఇంటిలో మంచి జరిగి ఉంటేనే తనకు ఓటు వేయమని అడగడంలో నిజాయితీ ఉంది. తన ప్రభుత్వ విధాన నిర్ణయాల వల్ల మీ ఊరిలో మార్పు కనిపించితేనే తనకు ఓటు వేయండి అని అడగడంలోనే నిజాయితీ ఉంది.జగన్ ప్రభుత్వం వల్ల మేలు పొందని ఇండ్లు లేదు, మార్పు చెందని ఊరులేదు అన్న నానుడి సృష్టించబడింది అనడంలో అతిశయోక్తి లేదు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో జగన్ ప్రభుత్వం కొత్త పుంతలు తొక్కింది. ప్రతిపక్ష నేతలు సైతం ఔరా అనిపించేలా, మరో నేత అధికారంలోకి వస్తే ఈ సంక్షేమ పథకాలను అమలు చేయగలడా అన్న శంక, సంశయం,సందేహం ప్రజలలో రేకెత్తేల సంక్షేమ రారాజుగా జగన్ ఎపి రాజకీయ రంగంలో బలమైన ముద్ర నెలకొల్పగలిగాడు. అంతేకాకుండా తన 60 నెలల పాలన కాలాన్ని అవధిగా తీసుకొని తన ప్రభుత్వం సాధించిన విజయాలను, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించడంలోనే ఎక్కడలేని నిజాయితీ ఉంది. ఇలా కాకుండా తనను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటే 2047కు ఎపి ఇలా మారిపోతుందని,2070కి అలా మారిపోతుందని గ్రాఫిక్స్ వీడియోలు సృష్టించి ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నించకపోవడంలోనే ఎక్కడలేని నిజాయితీ దాగి ఉంది. అన్నింటికంటే ముఖ్యం తాను ప్రకటించిన మేనిఫెస్టోను గీత, ఖురాన్, బైబిల్ లాగా పవిత్రంగా భావిం చి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చారని బహిరంగ సభలో గుండెల మీద చెయ్యి వేసి చెప్పడం నిజాయితీగా ఉంది. ఇక్కడ ఒక పోలిక చెబితే సముచితంగా ఉంటుంది. సోదర తెలుగు రాష్ట్రంలో ఇటీవల అధికారం కోల్పోయిన రాజకీయ పార్టీ తన ఎన్నికల ప్రచారంలో తమ పార్టీ మేనిఫెస్టోలోని హామీలను 99శాతం అమలు చేశామని ఒక్కసారి కూడా చెప్పకపోవడం ప్రజలు గమనించే ఉంటారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ నిర్వహణలో విప్లవాత్మకమైన సంస్కరణలను




ప్రవేశపెట్టి ఇతర రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్‌గా ఎపిని ఆవిష్కరించడంలో విజయవంతం అయ్యాడు అనడంలో సందేహం లేదు. అది కూడా 60 నెలల కాలంలో 20 నెలల విలువైన కాలం కొవిడ్ 19 కబళించినప్పటికీ ఎపిని పురోగామి రాష్ట్రంగా నిలపడంలో జగన్ ప్రభుత్వం కృతకృత్యం అయింది. మరోపక్క అభివృద్ధి పరంగాను జగన్ ప్రభుత్వం మంచి మార్కులనే సంపాదించుకుంది. వైద్యరంగంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటు, భారీ మధ్యతరహా ఓడరేవుల నిర్మాణం, ఐటి పరిశ్రమలలో పురోగతి, పారిశ్రామిక రంగంలోనూ పేరు ఎన్నికగన్న పారిశ్రామికవేత్తలు ఎపిలోకి తమ పెట్టుబడులను మళ్లించడంలోనూ జగన్ ప్రభుత్వం విజయవంతం అయింది. అంతేకాకుండా పరిపాలనాపరంగా ఒక విప్లవాత్మకమైన సంస్కరణను కూడా జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టడానికి సిద్ధపడింది. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్న ఆశయంతోను, ఏ ప్రాంతం నిర్లక్ష్యానికి, నిరాదరణకు గురి కాకూడదన్న సంకల్పంతో మూడు రాజధానుల పేరుతో అధికార వికేంద్రీకరణకు పూనుకున్నారు. అత్యంత వెనుకబడిన ఉత్తరాంధ్రలో విశాఖపట్నం కేంద్రంగా కార్యనిర్వాహక రాజధాని, అమరావతిలో శాసన రాజధాని, సీమ ప్రజల దశాబ్దాల కలను సాకారం చేస్తూ కర్నూల్‌లో న్యాయ రాజధాని ఏర్పాటుకు సన్నాహాలు చేశారు. అంతే కాకుండా పరిపాలన ప్రజలకు చేరువ కావాలన్న ఆశయంతో ఎపి జిల్లాల పునర్విభజన చట్టం చేసి 13 జిల్లాల స్థానంలో 27 జిల్లాలను ఎటువంటి అవాంతరం లేకుండా విజయ వంతంగా ఏర్పాటు చేసి వైయస్ జగన్ పరిపాలనాదక్షుడుగా ప్రశంసించబడడం జరిగింది. అంతే కాకుండా ఐదు సంవత్సరాల పాలన కాలంలో డిబిటి విధానం ద్వారా దాదాపు రెండున్నర లక్షల కోట్లను అర్హులైన ప్రజల బ్యాంకు ఖాతా లకు నేరుగా అందించడం జరిగింది. దాదాపు రెండు లక్షల 35వేలశాశ్వత ఉద్యోగాలను నియమించడం,ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టడం, మనబడి నాడు,నేడుద్వారా ప్రభుత్వపాఠశాల రూపురేఖలు మారిపోవడం, ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ కొరకు ప్రభుత్వపాఠశాలలో ఆయాలను నియమించడం,మహిళల భద్రత కొరకు దిశచట్టం రూపొందించడం ఇలా జగన్ ప్రభుత్వ పరిపాలన సంస్కరణలను చెప్పుకుంటూ వెళితే కొండవీటి చేంతాడు కూడా చిన్నది అయిపోతుంది. భారతదేశంలోని ఒక రాష్ట్ర ప్రభుత్వం ఐదు సంవత్సరాల తనపాలన కాలాన్ని సద్వినియోగం చేసుకొని ఇటువంటి వినూత్నమైన పరిపాలన సంస్కరణలను ఎలా అమలుచేయగలిగింది అనేది భవిష్యత్తు పిహెచ్‌డి విద్యార్థులకు ఒక పరిశోధన అంశం అవుతుందేమో. సరే ఎపి అంతర్గత వ్యవహారాల నుంచి కొంచెం బయటకు వచ్చి ఆ రాష్ట్ర గవర్నర్లతోనూ, కేంద్ర ప్రభుత్వంతోనూ ఐదుసంవత్సరాల పాలనా కాలంలో జగన్ ప్రభుత్వ వైఖరిని క్లుప్తంగా చర్చిస్తే ఎపిసరిహద్దు రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్ర ప్రభుత్వాలకు నాటిగవర్నర్ల మధ్య జరుగుతున్న నిత్యఘర్షణలను గమనించినట్లయితే జగన్ ప్రభుత్వంఎంతో పరిణితితో ఆంధ్రప్రదేశ్ గవర్నర్లతో పరస్పర ఆరోగ్యకరమైన సత్సంబంధాలను నెలకొల్పుకుందనే భావించవచ్చు. జగన్ ప్రభుత్వం తొలి గవర్నర్ పిఎస్ నరసింహన్ మొదలుకొని విశ్వభూషన్ హరిచందన్, ప్రస్తుత గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వరకు రాజ్‌భవన్ సహకారాన్ని జగన్ ప్రభుత్వం నిస్సందేహంగా పొందగలిగింది. అటు కేంద్ర ప్రభుత్వ సహకారం లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు వనరుల లభ్యతను, విభజన హామీలు అమలును సాధించలేమన్న రాజకీయ పరిణితి ప్రదర్శించి కేంద్రంలోని సూర్యచంద్రు లతో స్నేహపూర్వక సంబంధాలను నెలకొల్పగలగడం జగన్ ప్రభుత్వం సాధించిన అతిపెద్ద విజయం. ఇలా సాధించిన విజయాల పరంపరతో ప్రజల అండదండలు పుష్కలంగా లభిస్తాయి అన్న ఆత్మవిశ్వాసంతో జగన్ ప్రభుత్వం ఎన్నికలకు అవుతోంది సిద్ధం. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# 'సందేశ్‌కాళీ' నిందితుడు షాజహాన్ షేక్ అరెస్టు



**పాట్నా, ఫిబ్రవరి 29:** సందేశ్ కాళీ.. పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర 24 పరగణాల జిల్లాలోని సందర్శన్ అడవుల్లో ఉందీ ప్రాంతం. అంతకు ముందు పెద్దగా ఎవరికీ పరిచయం లేని ఈ పేరు. గత కొన్ని రోజులుగా వార్తల్లో మార్మోగు తోంది. అధికార తృణమూల్ కాంగ్రెస్ నేత షాజహాన్ షేక్, అతడి అనుచరులు తమపై అకృత్యాలకు పాల్పడుతున్నారంటూ ఇక్కడి మహిళలు రోడ్డెక్కారు. దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన ఈకేసులో ఎట్టకేలకు ఈ నేతను పోలీసులు అరెస్టు చేశారు.

45 ఏళ్ల షాజహాన్ సందేశ్‌కాళీలో బలమైన నేత. ప్రస్తుతం ఈ ప్రాంత టిఎంసి విభాగ అధ్యక్షుడిగా ఉన్న ఆయన.. స్థానకంగా ఎంపీ, ఎమ్మెల్యే కంటే బాగా పాపులర్. 1999లో కూలీగా, కూరగాయల విక్రేతగా చిన్నచిన్న పనులు చేసుకుంటుడేవారు. ఆయన మామ మొస్లేమ్ షేక్ సిపిఎం నుంచి పంచాయత్ ప్రధాన్‌గా పని చేశారు. ఆయన అండతో 2003లో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన షాజహాన్.. ఉత్తర 24 పరగణాల జిల్లాలో కీలక నేతగా ఎదిగారు. 2009 తర్వాత నుంచి రాష్ట్రంలో సిపిఎం వరుసగా ఓటమి పాలవుతున్నా ఈ ప్రాంతంలో మాత్రం షాజహాన్, ఆయన మామ పలుకుబడి మాత్రం తగ్గలేదు. ప్రభుత్వ పదవుల్లో కొనసాగుతూనే అనేక దందాలు, వ్యాపారాలు చేసేవారు. తన సిండికెట్లలో స్థానిక యువతకు ఉద్యోగాలిచ్చి వారిని తన గుప్పిట్లో పెట్టుకున్నారు. పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలప్పుడు స్థానికులకు ఆర్థికంగా సాయం చేసి పాపులారిటీ దక్కించుకున్నారు. 2013లో టిఎంసి పార్టీలో చేరిన షాజహాన్.. మాజీ మంత్రి జ్యోతిప్రియో మాలిక్‌కు దగ్గరయ్యారు. పార్టీలో మంత్రులు, ఎమ్మెల్యేల కంటే ఈయనే బలమైన నేత అని కార్యకర్తలు చెబుతుంటారు.

రేషన్ కుంభకోణంలో మాలిక్ అరెస్టైన విషయం తెలిసిందే. ఇదే కేసులో ఇటీవల ఇడి అధికారులు షాజహాన్ ఇంటికి తనిఖీలకు వెళ్లగా వారిపై తన అనుచరులతో దాడి చేయించాడు. ఆ తర్వాత నుంచి కన్పించకుండా పోయారు. సందేశ్‌ఖాళీ దశబ్దాలపాటు బలమైన నేతగా ఎదిగిన షాజహాన్ అక్కడి ప్రజలు శాసించడం మొదలు పెట్టారు. స్థానికుల నుంచి భూములను లాక్కోవడం, ఇవ్వని పక్షంలో మహిళలపై లైంగిక దాడులకు పాల్పడటం వంటి ఆరోపణలు వచ్చాయి. రాజకీయంగా అతడి పలుకుబడి చూసి ఆయనపై ఫిర్యాదు చేసేందుకు ఎవరూ ముందుకు రాలేదు. అయితే, ఇటీవల ఇడి దాడుల అనంతరం కొంతమంది మహిళలు షాజహాన్‌ను అరెస్టు చేయాలంటూ ఆందోళనలు చేపట్టారు. దీంతో ఈ దారుణాలు వెలుగులోకి వచ్చాయి.

ఇది కాస్తా దుమారం రేపడంతో కలకత్తా హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఈ క్రమంలో ఆయను పోలీసుల ఆయనను అరెస్టు చేశారు. రైతుల నుంచి బలవంతంగా భూమలు స్వాధీనం చేసుకొని చేపల చెరువులు ఏర్పాటు చేయడం, మహిళలపై లైంగిక దాడులకు పాల్పడినట్లు ఆయనపై పలు అభియోగాలున్నాయి. దీంతో పాటు మరిన్ని కేసుల్లోనూ నిందితుడిగా ఉన్నారు. ఇన్ని ఆరోపణలు వచ్చినా తృణమూల్ నాకత్వం పెద్దగా స్పందించలేదు. చివరకు హైకోర్టు గవర్నర్ ఆదేశాలతో అరెస్టు చేశారు.



## 'నేను మరీ యవ్వనంగా కనిపిస్తున్నానట!'

### వైద్య పరీక్షల తర్వాత బైడెన్ చమత్కారం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 29:** వయసురీత్యా వచ్చే ఆరోగ్య సమస్యలు అమెరికా అధ్యక్షుడు బైడెన్‌కు ఆటంకంగా మారాయి. అధ్యక్ష ఎన్నికల వేళ, తన ప్రత్యర్థి రిపబ్లికన్ పార్టీకి ప్రచారాస్త్రాలుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన యేడాదికొకసారి నిర్వహించే వైద్యపరీక్షలు చేయించుకున్నారు. తాను మరీ యవ్వనంగా కనిపిస్తున్నానని వైద్యులు ఆశ్చర్యపోయారంటూ ఈ సందర్భంగా చమత్కరించారు. వైద్యులు కూడా ఆయన ఫిట్‌గా ఉన్నట్లు వెల్లడించారు. 'ప్రెసిడెంట్ బైడెన్ ఆరోగ్యంగా, చురుగ్గా ఉన్నారు. అధ్యక్ష బాధ్యతలు విజయవంతంగా నిర్వహించడానికి కావాల్సిన దృఢత్వాన్ని కలిగి ఉన్నారు. కొత్తగా ఎలాంటి సమస్యలు బయట పడలేదు' అని పేర్కొన్నారు. పరీక్షల అనంతరం వైట్‌హౌస్‌కు చేరుకున్న బైడెన్ మీడియాతో మాట్లాడారు. 'గత యేడాది మాదిరిగానే ఎలాంటి తేడాలేదు. నేను మరీ యవ్వనంగా కనిపిస్తున్నానని వారు అనుకుంటున్నారు' అని సరదాగా వ్యాఖ్యలు చేశారు. వయసురీత్యా వచ్చే ఇబ్బందుల వల్ల అమెరికా అధ్యక్షుడు బైడెన్ జ్ఞాపకశక్తిలో అనేక లోపాలను గుర్తించినట్లు ఓ కీలక నివేదిక ఇటీవల వెలుగులోకి వచ్చిన విషయం విదితమే. 81 యేళ్ల వయసున్న బైడెన్‌కు జ్ఞాపకశక్తి చాలా 'మసక'గా ఉందని పేర్కొంది. జీవితంలోని కీలక సంఘటనలను కూడా ఆయన గుర్తుకు తెచ్చుకోలేకపోయారని తెలిపింది. కుమారుడు బ్యూ బైడెన్ ఎప్పుడు చనిపోయారనే విషయమూ జ్ఞప్తికి లేదని పేర్కొంది. ఉపాధ్యక్షుడిగా పనిచేసిన కాలం కూడా గుర్తులేదని తెలిపింది. ఈ నివేదికను బైడెన్ తీవ్రంగా ఖండించారు. దీనికి ముందు కూడా ఆయన జ్ఞాపకశక్తిని లైవ్‌లో చూసి అమెరికన్లు అవాక్కయిన సందర్భాలున్నాయి. ఇవన్నీ అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తోన్న వేళ, డెమోక్రాటిక్ పార్టీకి ఇబ్బందిగా మారాయి.

## సివిల్, క్రిమినల్ కేసుల్లో స్టే ఆర్డర్ ఆటోమేటిక్‌గా రద్దు కాదు: సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29:** సివిల్, క్రిమినల్ కేసుల్లో దిగువ కోర్టు హైకోర్టు ఇచ్చిన స్టే ఆర్డర్ ఉత్తర్వులు ఆరు నెలల తర్వాత ఆటో మేటిక్‌గా రద్దు కావని సుప్రీం కోర్టు తెలిపింది. ప్రధాన న్యాయమూర్తి, డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ మేరకు స్పష్టం చేసింది. దిగువ కోర్టు స్టే ఆర్డర్‌లను ప్రత్యేకంగా పొడిగించకపోతే అవి రద్దు అవుతాయన్న 2018 నాటి సుప్రీం కోర్టు తీర్పుతో తాము ఏకీభవించడం లేదని రాజ్యాంగ ధర్మాసనం తెలిపింది.కాగా, కేసుల పరిష్కారానికి కాలక్రమాన్ని నిర్ణయించడం రాజ్యాంగ ధర్మాసనం సుప్రీం కోర్టు, హైకోర్టులు మానుకోవాలని రాజ్యంగ ధర్మాసనం సూచించింది. కేవలం అసాధారణ పరిస్థితులలో మాత్రమే అలా చేయవచ్చని పేర్కొంది. ఈ మేరకు వేర్వేరుగా రెండు ఏకకాల తీర్పులను గురువారం ప్రకటించింది. సివిల్, క్రిమినల్ కేసుల్లో స్టే ఆర్డర్ ఆటోమేటిక్‌గా రద్దు కాదని న్యాయమూర్తి ఏఎస్ఓకా తెలిపారు. అలాగే మార్గదర్శకాలకు సంబంధించి విడిగా, ఏకకాలిక తీర్పును న్యాయమూర్తి పంకజ్ మిథాల్ వెల్లడించారు.

# కెనడాలో పాక్ ఎయిర్ హోస్టెస్ మిస్సింగ్!



**టొరంటో, ఫిబ్రవరి 29:** పాక్‌లో పరిస్థితులు అధ్వాన్నంగా తయారయ్యాయి. ఆర్థిక సంక్షోభం, రాజకీయ అనిశ్చితి ఇలా అనేక కష్టాల్లో ఇరుక్కుంది. పాక్‌లోని అన్ని ప్రభుత్వ సంస్థలు ఆర్థిక కష్టాల్లో ఉన్నాయి. అందులో పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ అప్పుల ఊబిలో కూరుకుపోయింది. పాక్ విమానాల్లో ఎయిర్‌హోస్టెస్‌లుగా, విమాన సిబ్బందిగా కెనడాకు వెళ్లిన వారు, మళ్లీ స్వదేశానికి తిరిగి వచ్చేందుకు ఇష్టపడడం లేదు. కెనడాకు వెళ్లి మాయమవుతున్నారు. కెనడాలోనే సెటిల్ అయ్యేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. రీసెంట్‌గా ఇస్లామాబాద్ నుంచి కెనడాలోని టొరంటో వెళ్లిన ఫ్లైట్‌లో క్రూగా ఉన్న మరియం రజా కెనడాలో మిస్ అయ్యారు. కరాచీకి తిరిగి వచ్చే ఫ్లైట్‌లో డ్యూటీకి రిపోర్టు చేయలేదు. అయితే మరియం కోసం వెతికిన అధికారులకు ఆమె మైండ్ బ్లాకింగ్ ఆన్సర్ ఇచ్చింది. పిఐఎ యూనిఫాంతో పాటు థ్యాంక్యూ పిఐఎ అనే నోట్‌ని ఆమె హోటల్ రూంలో వదిలిపెట్టింది. దీంతో అధికారులు షాక్ అయ్యారు. మరోవైపు సగటున ఐదుగురు పాక్ ఫ్లైట్ సిబ్బంది కెనడాకు వెళ్లి అక్కడే ఉండేం దుకు సిద్ధమవుతున్నారు. జనవరిలో పిఐఎ ఫ్లైట్ అటెండెంట్ ఫైజా ముఖ్తార్ కూడా అదృశ్యమయ్యారు. పిఐఎ క్రూ సిబ్బంది 2018 నుంచి కెనడాలో ఆశ్రయం కోరుతున్నారు. 2023లో ఏడుగురు పిఐఎ సిబ్బంది కెనడాలో మిస్ అయ్యారు. 2023 డిసెంబర్‌లో లాహోర్ నుంచి టొరంటో వెళ్లిన విమానంలో క్రూగా అయాజ్ ఖురేషీ, ఖలీద్ అఫ్రిది, ఫిదా హుస్సేన్ షాలు ఉన్నారు. వాళ్లు తిరిగి పాక్ రాలేదు. దీంతో క్రూడా లేకుండానే ఫ్లైట్ ఇస్లామాబాద్ రావాల్సి వచ్చింది. కెనడా ఉదారవాద విధానాలు పాక్‌పై ప్రభావాన్ని చూపిస్తున్నాయని అంటోంది పిఐఎ. తక్కువ జీతాల వల్లనే కెనడాకు వలస వెళుతున్నట్లు తెలుస్తోంది.

# ఇస్రో రాకెట్‌పై చైనా జెండా..

## డిఎంకె పరిధులు దాటేసిందంటూ మోడీ ఫైర్

**చెన్నై, ఫిబ్రవరి 29:** తమిళనాడులోని కులశేఖర పట్టణంలో ఇస్రో ఏర్పాటు చేసిన సెకండ్ లాంచ్ ప్యాడ్‌కు సంబంధించి దినపత్రికల్లో ఇచ్చిన ప్రకటక రాజకీయ చిచ్చు రేపింది. ఆ యాడ్‌లో ఓవైపు ప్రధాని మోడీ, మరోవైపు ముఖ్యమంత్రి స్టాలిన్ మధ్యలో ఇస్రో రాకెట్ ఉంది. అయితే ఆ రాకెట్‌పై చైనా జెండా ఉండడం వివాదానికి కారణమైంది. తమిళనాడు పశుసంరక్షణ శాఖ మంత్రి అనితా రాధాకృష్ణ వ్యక్తిగతంగా ఇచ్చిన ఓ ప్రకటనలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను డిఎంకె ప్రభుత్వం ఎలా పూర్తి చేస్తున్నదీ చెప్పుకొచ్చారు. ఇక మన రాకెట్‌పై చైనా జెండా ఉండడాన్ని గుర్తించిన బిజెపి, డిఎంకె ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకు పడింది. దీనిపై తూత్తుకుడి ఎంపీ కణిమొళి తన పార్టీని సమర్థించారు. అందులో పార్టీ తప్పు ఏమీలేదని, అది ఆర్ట్ వర్క్ డిజైనర్ పొరపాటని, కాబట్టి దానికంత ప్రాధాన్యం అక్కర్లేదని కొట్టిపడేశారు. ప్రధాని నరేంద్రమోడీ మాత్రం తీవ్రంగా స్పందించారు. డిఎంకె ప్రభుత్వం పని చేయకున్నా తప్పుడు క్రెడిట్‌ను మాత్రం తీసుకుంటుందని ఎద్దేవా చేశారు. తమ పథకాలపై వారి స్టిక్కర్లను అంటించుకున్నారని విమర్శించారు. ఇప్పుడు ఏకంగా పరిధులు దాటేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇస్రో లాంచ్ ప్యాడ్ క్రెడిట్ తీసుకునేందుకు ఏకంగా చైనా స్టిక్కర్ అంటించారని మండిపడ్డారు. అంతరిక్ష రంగంలో భారత ప్రగతిని అంగీకరిం చేందుకు వారికి మనసు ఒప్పదని, భారత అంతరిక్ష విజయాలను ప్రపంచానికి అందించాలని వారు కోరుకోరని పేర్కొన్నారు. వారు మన శాస్త్రవేత్తలు, అంతరిక్ష రంగాన్ని దారుణంగా అవమానించారని ప్రధాని ఆగ్రహం వ్యక్తంచేశారు. చేసిన తప్పులకు డిఎంకెను శిక్షించాల్సిందేనని పేర్కొన్నారు.

## ఉజ్జయినిలో శివరాత్రి మహోత్సవాలు ప్రారంభం



**భోపాల్, ఫిబ్రవరి 29:** మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలోని మహాకాళేశ్వరుని ఆలయంలో గురువారం నుంచి శివ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో భాగంగా శ్రీ మహాకాళేశ్వర స్వామిని అందంగా అలంకరించారు. శ్రీ కోటేశ్వర మహాదేవుని పూజలతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గురువారం ఉదయం ఎనిమిది గంటల నుంచి కోటేశ్వర మహాదేవునికి శివపంచాయతన పూజ, అభిషేకం జరిగింది. హారతి అనంతరం మహాకాళేశ్వరుని పూజ, అభిషేకం జరిగింది. 11 మంది బ్రాహ్మణులు, ఈ పూజలను నిర్వహిస్తున్నారు. వీరు ఈ శివరాత్రి మహోత్సవాలలో ఆలయంలో విశేష పూజలు నిర్వహించనున్నారు. శివరాత్రి మహోత్సవాల సందర్భంగా మహాకాళేశ్వర ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. భద్రత, పార్కింగ్, ప్రసాద వితరణ తదితర సదుపాయాల ఏర్పాటుకు సంబంధించి ప్రత్యేక ప్రణాళికను రూపొందించారు. మార్చి 8న జరిగే శివరాత్రి వేడుకల వరకూ ప్రతీరోజూ మహాశివుణ్ణి ప్రత్యేకంగా అలంకరించనున్నామని ఆలయ కమిటీ తెలిపింది. ఈ శివ నవరాత్రుల్లో ఇక్కడ పూజలు నిర్వహించే పండితులు ఉపవాసం పాటించనున్నారు.

# మూడేళ్ల పిల్లాడిని బాయ్‌ఫ్రెండ్‌కి అప్పచెప్పిన తల్లి

## వారం రోజులుగా బాబు మిస్సింగ్!



ఎలీజా కోసం పోలీసులు పెద్ద ఎత్తున గాలింపు చర్యలుచేపట్టారు. ఊరు ఊరంతా జల్లెడ పడుతున్నారు. వాలంటీర్ల సాయంతో అన్నిచోట్ల వెతుకుతున్నారు. బాబు ఆచూకీ చెప్పినా, కీలక సమాచారం అందించినా 15 వేల డాలర్ల బహుమానం ఇస్తామని ప్రకటించారు.ఎలీజా కోసం వెతుకుతున్న పోలీసులకు టు రివర్స్ టౌన్ వాసులు మద్దతుగా నిలుస్తున్నారు.

**వాషింగ్టన్, ఫిబ్రవరి 29:** నిండా మూడేళ్లు కూడా లేని పిల్లాడి పట్ల ఓ తల్లి కర్కశంగా ప్రవర్తించింది. క్రమశిక్షణ నేర్పేందుకని తన బాయ్‌ఫ్రెండ్ ఇంటికి పంపింది. ఆయనేమో పిల్లాడికి తిండి పెట్టకుండా, ఆడుకోనివ్వకుండా కట్టడి చేశాడు. తన బెడ్ పక్కన నిలుచుని ప్రేయర్ చదవమని ఆర్డర్ వేసి నిద్రలోకి జారుకున్నాడు. కాసేపటికి లేచి చేస్తే పిల్లాడు కనిపించలేదు. ఇంట్లో వీధిలో వెతికినా కనిపించలేదు. ఈ నెల 20న అమెరికాలోని విస్కాన్సిన్ రాష్ట్రం టు రివర్స్ టౌన్‌లో చోటుచేసుకుందీ ఘటన. కనిపించకుండా పోయి వారం రోజులు గడవడంతో పోలీసులు టౌన్ మొత్తం జల్లెడ పడుతున్నారు. వందలాది మంది వాలంటీర్లతో సహా అన్ని చోట్ల గాలిస్తున్నారు. టౌన్ వాసులుకూడా పోలీసులకు మద్దతుగా నిలుస్తున్నారు. పిల్లాడి కోసం వెతుకుతున్న పోలీసులకు, వాలంటీర్లకు ఆహారం, నీళ్ల అందిస్తూ తమవంతు సాయం చేస్తున్నారు. టు రివర్స్ టౌన్‌కు చెందిన మహిళ కత్రినా బౌర్ తన మూడేళ్ల కొడుకు ఎలిజా వ్యూతో కలిసి ఓ అపార్ట్‌మెంట్‌లో అద్దెకుంటోంది. ఇటీవల బాబు బాగా అల్లరిచేస్తున్నాడని, కాస్త దారిలో పెట్టాలని చెప్పి ఈ నెల 12న తన బాయ్‌ఫ్రెండ్ జెస్సీ వాంగ్ ఇంటికి పంపించింది. అక్కడ ఎలీజాకు సరిగా తిండిపెట్టకుండా ఆడుకోనివ్వకుండా వాంగ్ కట్టడిచేశాడు. ప్రేయర్ చదవాలని, తనకు తానుగా ఆహారం తీసుకోవాలని చెప్పేవాడు. ఏ చిన్న పొరపాటుచేసినా గంటల తరబడి నిలబెట్టేవాడు. ఈ నెల 20న ఎలిజాను తన బెడ్ పక్కన నిలబెట్టి ప్రేయర్ చదవని చెప్పి వాంగ్ నిద్రలోకి జారుకున్నాడు. మూడు గంటల తర్వాత చూస్తే ఎలీజా కనిపించలేదు. ఎలీజా తల్లికి, పోలీసులకు సమాచారం అందించాడు. అయితే బాబు తల్లి ఆమె బాయ్‌ఫ్రెండ్ నిర్లక్ష్యం కారణంగానే బాబు కనిపించకుండా పోయాడని పోలీసులు కేసు పెట్టారు. తల్లిని అరెస్ట్ చేశారు.

# రక్తనాళం దొరక్క నిలిచిపోయిన మరణశిక్ష

**వాషింగ్టన్, ఫిబ్రవరి 29:** రక్తనాళం దొరక్కపోవడంతో మరణశిక్ష నిలిచిపోయిన ఘటన అమెరికాలో చోటు చేసుకుంది. ప్రాణాంతక ఇంజెక్షన్ ఇచ్చేందుకు వైద్య బృందం అనేక సార్లు ప్రయత్నించారట. అయినప్పటికీ ఖైదీ రక్తనాళం కనుక్కోవడంలో విఫలమయ్యారు. దీంతో చేసేదేమీ లేక మరణశిక్షను నిలిపివేశారు. అమెరికాకు చెందిన థామస్ యూజీన్ క్రీచ్ (73) ఓ సీరియల్ కిల్లర్. మూడు రాష్ట్రాల్లో ఐదు హత్యలకు పాల్పడ్డాడు. అనేక కేసుల్లో అనుమానితుడిగా ఉన్నాడు. దాదాపు అర్ధశతాబ్దిగా జైలుశిక్ష అనుభవిస్తున్నాడు. 1981లో తోటి ఖైదీపై దాడి చేయడంతో అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఈకేసులోనే థామస్‌కు మరణశిక్ష పడింది. అమెరికాలో సుదీర్ఘకాలంగా మరణశిక్ష ఎదుర్కొంటున్న దోషుల్లో ఒకరైన థామస్‌కు ఇటీవల శిక్ష పూర్తి చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఇడాహోలోని మరణశిక్ష ఛాంబర్‌లోకి తీసుకెళ్లారు. ప్రాణాంతక ఇంజెక్షన్ ఇచ్చి అమలు చేయాల్సి ఉంది. ఇందుకోసం ముగ్గురు వైద్య సిబ్బంది అతడి చేతులు, కాళ్లు, భుజాలతోపాటు ఇతర ప్రాంతాల్లో రక్తనాళం కోసంవెతికారు. ఇలా గంట పాటు దాదాపు ఎనిమిది సార్లు వెతికినప్పటికీ సరైన రక్తనాళం లభించలేదు. దీంతో చేసేదేమీ లేక మరణశిక్ష అమలును విరమించుకున్నారు. థామస్ 'డెత్ వారెంట్' గడువు ముగిసిపోతుండడంతో ప్రత్యామ్నాయ మార్గాల కోసం ప్రయత్నిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇదే సమయంలో మానవీయ, రాజ్యాంగబద్ధమైన విధానంలో మరణశిక్షను అమలు చేయడంలో అధికారులువిఫలమయ్యారని పేర్కొంటూ దోషి తరపున్యాయవాది స్థానిక కోర్టును ఆశ్రయించాడు. విచారించిన న్యాయస్థానం, ఈ 'డెత్ వారెంట్' ముగిసేలోపు మరోసారి మరణశిక్ష అమలుకు ప్రయత్నించవద్దంటూ ఆదేశించింది. దీంతో శిక్ష అమలు చేయాలంటే అధికారులు మరోవారెంట్‌ను పొందాల్సి ఉంటుంది.

# దేశంలో పెరిగిన చిరుతపులల సంఖ్య

## జంతు ప్రేమికులకు గుడ్‌న్యూస్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29:** జంతు ప్రేమికులకు పర్యావరణ మంత్రిత్వ శాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. చిరుత పులులకు సంబంధించిన గణాంకాలను గురువారం విడుదల చేసింది. గతంలో పోల్చితే 1.08 శాతం చిరుత పులుల సంఖ్య పెరిగినట్లు గణాంకాల సారాంశం. 2018-2022 మధ్య కాలానికి సంబంధించిన ఈ సర్వే నివేదికను కేంద్ర పర్యావరణ మంత్రి భూపేందర్ యాదవ్ విడుదల చేశారు. నివేదికలోని వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్‌లో అత్యధికంగా 3,907 చిరుతపులులు ఉన్నాయి. 2018లో అక్కడ 3,421 మాత్రమే చిరుతలు ఉండేవి. మధ్యప్రదేశ్ తర్వాత అత్యధికంగా మహారాష్ట్రలో 1,985, కర్ణాటక (1,879), తమిళనాడు (1,070) చిరుతలు ఉన్నాయి.

మొత్తంగా భారత్‌లో 2022 నాటికి 13,874 చిరుతలు సంచరించినట్లు తేలింది. కేంద్ర అధికారుల బృందం నాలుగు ప్రధాన పులుల సంరక్షణల ప్రాంతాలను కవర్‌చేస్తూ దాదాపు 18 రాష్ట్రాల చిరుతల సంఖ్యను లెక్కించారు.అడవులు లేని ప్రాంతాలు, తీరప్రాంతాలు, ఎడారులు, ఎక్కువ ఎత్తులో ఉన్న హిమాలయాల వంటి ప్రాంతాలను ఈ సర్వేలో పరిగణనలోకి తీసుకోలేదు. 2018లో చిరుతల సంఖ్య 12,852గా ఉండగా, 5 యేళ్లలో 1,022 పెరిగింది. టైగర్ రిజర్వ్‌లు లేదా అత్యధిక చిరుతల సంఖ్య ఉన్న ప్రాంతాల జాబితాలో నాగార్జునసాగర్, పన్నా, సాత్పురాలు ఉన్నాయి. మధ్య భారత రాష్ట్రాలు, తూర్పు కనుమల్లో వాటి సంఖ్య 1.5 శాతం వృద్ధి చెందింది. శివాలిక్ కొండలు, గంగా మైదానాల్లో 3.4 శాతం తగ్గుదల నమోదైంది. ప్రకృతి విధ్వంసం, చిరుతలను వేటాడటం, వన్యప్రాణుల ఘర్షణ.. చిరుతల మృతి ప్రధానకారణాలని నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ (ఎన్‌టిసిఎ) చెప్పింది. కేంద్ర బృందం వాటి సంఖ్యను కనుక్కునేందుకు 6,41,449 కి.మీ.ల మేర పాదాల సర్వే నిర్వహించింది. 32,803 ప్రాంతాల్లో ట్రాప్ కెమెరాలు అమర్చారు. మొత్తంగా 4కోట్ల 70లక్షల 81వేల 881 ఫొటోలు తీశారు. 85,488 ఫొటోల్లో 13,874 చిరుతలను గుర్తించారు.

# వేళకు వరుడు రాలేదని.. బావతో ఉత్తుత్తి పెళ్లి

**లక్నో, ఫిబ్రవరి 29:** ఉత్తరప్రదేశ్‌లోని ఝూన్సీలో సామూహిక వివాహ వేడుకకు వరుడు వేళకు రాలేదంటూ వధువు తన బావను పెళ్లి చేసుకుంది. సిఎం సామూహిక వివాహ పథకం కింద కొత్త జంటలకు యుపి ప్రభుత్వం రూ.51 వేలు చొప్పున ఇస్తోంది. ఈ ప్రయోజనాలు పొందేందుకు అలా చేసినట్లు సమాచారం. ఝూన్సీలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వేదికగా జరిగిన సిఎం సామూహిక వివాహ కార్యక్రమంలో 132 జంటలకు పెళ్లిళ్ల జరిగాయి. ఇందులో పాల్గొనేందుకు సుదూర ప్రాంతాల నుంచి వధూవరులు వచ్చారు. ఝూన్సీ సమీప బామౌర్‌కు చెందిన ఖుషీ వివాహం మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పుర్‌కు చెందిన వృష్ భానుతో నిశ్చయమైంది. వీరిద్దరి పేరుతో 36 నెంబరు రిజిస్ట్రేషన్ నమోదైంది. పెళ్లిపీటలపై ఖుసీ పక్కన వరుడిగా మరో వ్యక్తి కనిపించాడు. ఆరా తీయగా పెళ్లికుమారుడు వేళకు రాలేదని, పెద్దల సలహాతో తాను కూర్చున్నట్లు నకిలీ వరుడు చెప్పాడు. అతడికి ఇదివరకే పెళ్లి అయిందని, ఖుషీకి వరుసకు బావ అవుతాడని తెలిసింది. ఈవ్యవహారంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్రకూడా ఉందనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై జిల్లా సాంఘికసంక్షేమ అధికారిణి లలితా యాదవ్ సమగ్ర విచారణకు ఆదేశించారు.

## మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### -14 మంది దుర్మరణం!

**భోపాల్, ఫిబ్రవరి 29:** మధ్యప్రదేశ్‌లోని దిండోరిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.ఈ దుర్ఘటనలో 14 మంది మృతి చెందారు. 21 మంది గాయపడినట్లు సమాచారం. షాపురా పోలీస్ స్టేషన్ -బిచియా పోలీస్ పోస్ట్ ఏరియా పరిధిలోని బద్జార్ ఘాట్‌లో ఒక పికప్ వాహనం అదుపు తప్పి బోల్తా పడడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో గాయపడినవారంతా షాపురా కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో చికిత్స పొందుతున్నారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సమాచారమందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం కోసం తరలించారు. బాధితులంతా డియోరి గ్రామానికి చెందిన వారని చెబుతున్నారు. ఈ ఘటనపై ఎంపీ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# పద్మభూషణ్ పతకం విక్రయానికి యత్నం!

## ఐదుగురు అరెస్టు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29:** దేశంలోనే మూడవ అత్యున్నత పౌర గౌరవ పురస్కార పతకం పద్మభూషణ్ చోరీకి గురైన ఉదంతం ఢిల్లీలో వెలుగు చూసింది. సాకేత్ ప్రాంతంలో నివసిస్తున్న మాజీ వైస్ ఛాన్సలర్ ఇంట్లో పద్మభూషణ్ పతకం చోరీకి గురైంది. ఇక్కడ ఆసక్తికరమైన విషయమేమిటంటే ఈ చోరీ విషయం మెడల్ అందుకున్న వ్యక్తికి కూడా తెలియలేదు. ఈ కేసులో ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. కల్కాజీ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్న మాజీ వైస్ ఛాన్సలర్ ఇంట్లో పద్మభూషణ్ పతకాన్ని అతని సహాయకుడు దొంగిలించాడు. ఈ పద్మభూషణ్ పతకాన్ని ఒక దుకాణంలో విక్రయించేందుకు ముగ్గురు వ్యక్తులు ప్రయత్నిస్తుండగా ఈ చోరీ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ మెడల్‌పై పద్మభూషణ్ అని రాసిఉన్నందున, ఈ పతకాన్ని కొనుగోలు చేసేందుకు స్వర్ణకారుడు దిలీప్ నిరాకరించాడు. దీంతో ఆ ముగ్గురూ మరో స్వర్ణకారుని సంప్రదించారు. ఆగ్నేయ జిల్లా పోలీసు డిప్యూటీ కమిషనర్ రాజేష్ దేవ్ ఈ ఉదంతం గురించి మాట్లాడుతూ హరిసింగ్, రింకీ వేద్ ప్రకాష్ అనే ముగ్గురు స్నేహితులు పద్మభూషణ్ పతకాన్ని విక్రయించేందుకు కల్కాజీ పోలీస్ స్టేషన్ పరిధిలో నగల దుకాణం నడుపుతున్న దిలీప్‌ను సంప్రదించారని తెలిపారు. అయితే దిలీప్ ఈ విషయాన్ని కల్కాజీ పోలీసులకు తెలియచేశారు. పోలీస్ బృందం అక్కడికి చేరుకునేలోపే నిందితులు అక్కడి నుంచి పారిపోయారు. కేసు తీవ్రతను గుర్తించిన పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తమై ఆ ముగ్గురు నిందితులను పట్టుకున్నారు. నిందితులంతా మదన్‌పూర్ ఖాదర్‌కు చెందినవారని దిలీప్ తెలిపారు. ఈ కేసులో ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారిని మదన్‌పూర్ ఖాదర్ నివాసి శ్రవణ్ కుమార్ (33), హరిసింగ్ (45), రింకీ దేవి (40), వేద్ ప్రకాష్ (39), ప్రశాంత్ బిస్వాస్ (49)గా గుర్తించారు. నిందితుడు శ్రవణ్ కుమార్ పద్మభూషణ్ అవార్డు గ్రహీత జిసి ఛటర్జీ ఇంట్లో మెడికల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు.

# ఆరుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు

**సిమ్లా, ఫిబ్రవరి 29:** హిమాచల్ ప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటుపడింది. రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ కుల్దీప్ సింగ్ పథానియా వారిని ఎమ్మెల్యే సభ్యత్వాల నుంచి తొలగించారు. కాంగ్రెస్‌తరపున గెలిచి పార్టీ ఫిరాయింపు లకు పాల్పడినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. బిజెపికి అనుకూలంగా క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన ఈఎమ్మెల్యేలు తిరుగుబాటు బావుటా ఎగురవేయడంతో స్పీకర్ ఈ చర్య తీసుకున్నారు. కర్ణాటక, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్‌లలో మొత్తం 15 రాజ్య సభ స్థానాలకు మం గళవారం రాజ్య సభ ఎన్నికల ఓటింగ్ జరి గిన విషయం విది తమే. హిమాచల్‌లో ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడడంతో ఆ పార్టీ అభ్యర్థికి బిజెపి అభ్యర్థికి సరిసమానంగా ఓట్లు వచ్చాయి.

VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY
'e' Procurement Tender Notice
VMRDA, Visakhapatnam is inviting tender on "e" Procurement Platform for 2 Nos of Works with a total ECV of **Rs.27.04 Lakhs** with Last date **13-03-2024.**
For further details logon to www.apeprocurement.gov.in
Sd/-Metropolitan Commissioner, VMRDA

01-3pg6exHMNWJQE.qxd OK:01-3pg6exHMNWJQE.qxd 1/1/02 8:02 AM Page 1



# పవర్ షేరింగ్‌లో రెండేళ్లు సిఎం పదవి కోరిఉంటే బాగుండేది

## - పవన్ కళ్యాణ్‌కు ముద్రగడ లేఖ



**కిర్లంపూడి గ్రండేపల్లి , ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పవర్ షేరింగ్ కోసం 80 అసెంబ్లీ సీట్లు, రెండు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా కోరి ఉంటే బాగుండేదని ఆ సాహసం చేయకపోవడం చాలా బాధాకరమని కాపు ఉద్యమనేత, మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం పవన్ కళ్యాణ్‌కు పంపిన లేఖలో పేర్కొన్నారు. కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడి ముద్రగడ స్వగృహంలో గురువారం పవన్ కళ్యాణ్‌కు పంపిన లేఖను పత్రిక విలేఖరులకు విడుదల చేశారు. ఈ లేఖలో 2019 ఎన్నికల ముందు కవాతు సందర్భంగా కిర్లంపూడి వస్తానని కబురు పంపించారు. అయోధ్య వెళ్లి వచ్చిన తర్వాత కిర్లంపూడి వస్తానని మరోకసారి కబురు పంపారు. ఎటువంటి కోరికలు లేకుండా మీతో కలుస్తానని చెప్పడం జరిగింది. అన్ని వర్గాలకు న్యాయం జరగడం కోసం పార్టీని ముందుకు తీసుకు వెళ్లడానికి నా వంతు కృషి చేయాలని ఎటువంటి ఫలితం ఆశించని సేవతో మీతో చేయించాలని అనుకున్నాను. మన ఇద్దరి కలయిక జరగాలని యావత్ జాతి చాలా బలంగా కోరుకుంది. వారి అందరి కోరిక మేరకు నా గతం, నా బాధలు, అవమానాలు , ఆశయాలు, కోరికలు అన్నీ మరిచి మీతో ప్రయాణం చేయడానికి సిద్ధపడ్డాను. రాష్ట్రంలో ఒక కొత్త రాజకీయ ఒరవడి తీసుకురావాలని చాలా బలంగా ప్రయత్నం చేద్దామని ఆశించాను. మీరు అదే ఆలోచనలో ఉన్నారని నమ్మాను కానీ దురదృష్టవశాత్తు నాకు మీరు అవకాశం ఇవ్వలేదని ముద్రగడ లేఖలో పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్నప్పుడు మొత్తం టిడిపి క్యాడర్ బయటకు రావడానికి భయపడి ఇంచుమించుగా ఇళ్లకే పరిమితం అయిపోయారని అటువంటి కష్టకాలంలో తమరు జైలుకు వెళ్లి వారికి భరోసా ఇవ్వడం అన్నది సామాన్యమైన విషయం కాదని చరిత్ర తిరగరాసినట్లు అయ్యిందన్నారు. వారి పరపతి విపరీతంగా పెరగానికి ఎవరు ఎన్ని చెప్పినా మీరే కారకులని బల్లగుద్ది చెప్పగలనని ప్రజలు ఇంచుమించుగా అందరూ మిమ్మలను ఉన్నత స్థానంలో చూడాలని తహతహ లాడారని, 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో డబ్బు కోరడం గాని, పదవుల కోసం పెద్ద నాయకుల గుమ్మాలు వద్ద పడి కాపులు కాయడం గాని చేయలేదని,

భగవంతుడిని ఆ పరిస్థితి రాకుండా చేయమని తరచూ కోరుకుంటున్నానని ముద్రగడ పేర్కొన్నారు. కానీ మీలాగా గ్రామర్ ఉన్న వాడిని కాకపోవడం ప్రజలలో పరపతి లేని వాడిని అవ్వడం వల్ల మీ దృష్టిలో నేను లాస్ట్ గ్రేడ్ వ్యక్తిగా తప్పు పట్టిన ఇనుము లాంటి వాడిగా గుర్తింపబడడం వల్ల మీరు వస్తానని చెప్పించి రాలేకపోయారు. మీ నిర్ణయాలు మీ చేతులలో ఉండవు. ఎన్నోచోట్ల పర్మిషన్లు తీసుకోవాలి. మీ పార్టీ పోటీ చేసే 24 మంది కోసం నా అవసరం రాదు, రాకూడదని భగవంతుని ప్రార్థిస్తున్నాను అంటూ ముద్రగడ పవన్ కళ్యాణ్‌కు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు.

# ఎన్నికల్లో బందోబస్తుకు 465కంపెనీల సిఏపిఎఫ్ బలగాలు అవసరం : సిఎస్

**విజయవాడ, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లకోసం 465 కంపెనీల సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ బలగాలు అవసరమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్‌రెడ్డి కేంద్రహోంశాఖ కార్యదర్శికి తెలిపారు. గురువారం డిల్లీ నుండి కేంద్ర హోం శాఖ కార్యదర్శి అజయ్‌కుమార్ భల్లా వివిధ రాష్ట్రాల సిఎస్‌లు, డిజిపిల, సిఈఓ, హోంశాఖ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా జవహర్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో శాంతి భద్రతల పర్యవేక్షణకు 465 కంపెనీల సిఏపిఎఫ్ బలగాలు, 58 కకంపెనీల స్పెషల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ బలగాలు అవసరం ఉందన్నారు. ఎస్ఏపికి సంబందించి 32 బలగాలు మాత్రమే ఉన్నయని మరో 26 కంపెనీల ఎస్ఏపి బలగాలను రాష్ట్రానికి పం పించాలని భల్లాకు విజ్ఞప్తి చేసారు. ఈసమావేశంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా, హోంశాఖ కార్యదర్శి హరీష్‌కుమార్‌గుప్తా, అదనపు డిజిపి అతుల్‌సింగ్, స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో డైరెక్టర్ యం. రవిప్రకాష్, డిఐజి సెంథిల్ కుమార్, హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి విజయ్‌కుమార్ పాల్గొన్నారు. డిజిపి కెవి. రాజేంద్రనాథ్‌రెడ్డి వర్చువల్‌గా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## తిరుపతిలోనూ భక్తులకు నిత్యాన్నదానం

### - గోవిందరాజస్వామి ఆలయం సమీపంలో ప్రారంభం



**తిరుమల,ఫిబ్రవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వస్తున్న భక్తులు తిరుపతిలో గోవిందరాజస్వామి ఆలయాన్ని దర్శించుకుంటున్నారని, ఈ భక్తులకు అన్నప్రసాదం అందించేలా చూస్తున్నామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. తిరుపతిలో గోవిందరాజస్వామి ఆలయం సమీపంలో ఉన్న పాతమ్యూజియంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని గురువారం ఉదయం టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు స్వయంగా వారిద్దరూ అన్నప్రసాదాలు వడ్డించి తమ భక్తిని చాటుకున్నారు. గోవిందరాజస్వామి ఆలయం వద్ద ప్రతిరోజూ ఉదయం 11గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు రెండువేల మంది భక్తులకు నిత్యాన్నదానం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని రానున్న రోజుల్లో మరింత విస్తరిస్తామని తెలిపారు. టిటిడి అందిస్తున్న అన్నప్రసాదాల రుచి,నాణ్యత గురించి భక్తులను అడిగి తెలుసుకున్నారు. అన్నప్రసాదాలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. తిరుమలలో ప్రతిరోజూ ఈ నిత్యాన్నదాన పథకం ద్వారా లక్షమంది భక్తులు భోజనం చేస్తున్నారన్నారు.

తిరుమలకు వచ్చిన ప్రతి భక్తుడూ అన్నదానంలో భోజనం చేసే విధంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. తిరుచానూరులోనూ నిత్యాన్నదానం కార్యక్రమం నడుస్తోందన్నారు. ఈకార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిఇ నాగేశ్వర రావు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, డిప్యూటీ ఇఒలు శాంతి, రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.



# హరిసర్వోత్తమరావు జీవితం నేటితరానికి ఆదర్శం

## - ఆచార్య కుసుమకుమారి

**తిరుపతి,ఫిబ్రవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** గాడిచర్ల హరిసర్వోత్తమరావు జీవితం నేటి తరానికి ఆదర్శమని అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపకులపతి ఆచార్య కుసుమకుమారి చెప్పారు .తిరుపతిలోని శ్వేతలో ఉన్న శ్రీవేంకటేశ్వర గ్రంధాలయం, పరిశోధనాకేంద్రం ఆధ్వర్యంలో గురువారం ఉదయం సర్వోత్తమరావు 64వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆచార్య కుసుమ కుమారి మాట్లాడుతూ గ్రంధాలయ ఉద్యమాన్ని, వయోజన విద్య గొప్పతనాన్ని గురించి తెలియజేసిన గొప్పవ్యక్తి సర్వోత్తమరావు అన్నారు. ఈ కార్యక్రమానికి శ్వేత సంచాలకులు భూమన్, రాజమండ్రికి చెందిన గౌతమీ గ్రంధాలయ కర్త సన్నిదానం నరసింహాశర్మ, ఎస్వీయూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు రామచంద్రారెడ్డి, ఎస్వీకేంద్ర గ్రంధాలయం కేంద్రం అధికారి డాక్టర్ పుల్లారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగు భాషను విద్యార్థులకు మరింతగా అలవర్చాలి

## మాండలికాలను గుర్తించి అభివృద్ధి చేయాలి

## నన్నయ్య యూనివర్సిటీ రిజిష్ట్రార్ సుధాకర్

**ప్రభాతవార్త : పోడూరు(పెనుమంట్ర).** తెలుగు భాషను మార్కుల కోసం కాకుండా విద్యార్థులకు, పిల్లలకు మరింతగా అలవర్చాలని నన్నయ్య యూనివర్సిటి రిజిష్ట్రర్ గోడి సుధాకర్ అన్నారు. రెండవ అంతర్జాతీయ తెలుగు భాషా సదస్సు రెండవ రోజు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముగింపు సభకు ఆచార్య రంకిరెడ్డి రామ మోహన్ రావు స్వాగతం పలుకగా ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.వి అప్పారావు అధ్యక్షత వహించారు. రిజిస్ట్రారు మాట్లాడుతూ మనసుభాషను మించిన మాతృ భాష వుండదన్నారు. యుజిసి కూడా ప్రాంతాల వారిగా మాతృభాషను బట్టి వైద్య, ఇంజినీరింగ్ రంగాలలో సైతం బోధన అలవర్చేలా చర్యలు చేపట్టిందన్నారు. కొంతమంది విద్యార్థులు మార్కుల స్కోరింగ్‌కోసం సంస్కృతం ఎంచుకుంటున్నారని నూటికి నూరు శాతం మార్కులు వచ్చినా అవి ఉపయోగపడవన్నారు. ప్రతి ఒక్కరు విభిన్న భాషలు నేర్చుకొనేందుకు కృషిచేయాలన్నారు. వార్త దినపత్రిక అసోసియేట్ ఎడిటర్ ఎ.వి.వి.ప్రసాద్ మాట్లాడుతూ భాషకు పత్రికలు ప్రయోగశాలలు అన్నారు. భాష నిత్యనూతనం అని పత్రికలు కొత్తకొత్త పదాలను సృష్టిస్తూ భాషను పరిపుష్ఠం చేస్తున్నాయన్నారు. మారుతున్న కాలంలో భాషలో అనేక మార్పులు వస్తున్నాయని ఆ మార్పులను పత్రికలు ప్రతిబింబిస్తుంటాయన్నారు. సంపాదకులు కొత్త కొత్త పదాలను, పదబంధాలను సృష్టించారన్నారు. ఉదాహారణకు అనామతు పద్దు, వాయిదా తీర్మానం, ఎగువ సభ, దిగువ సభ, అవిశ్వాస తీర్మానం వంటి పదాలు ఇప్పుడు తరచుగా వాడుతున్నారని ఈ పదాలన్నీ పత్రికలు సృష్టించినవేనన్నారు. భాష సజీవమేనని దానికి ఎటువంటి ముప్పులేదన్నారు. అకాడమీలు ,యూనివర్సిటీలు, ప్రొఫెసర్లు చేయలేని పనిని పత్రికలు, జర్నలిస్టులు చేస్తూ భాషను సజీవంగా ఉంచుతున్నారన్నారు. విద్యార్థులు పత్రికలు తప్పనిసరిగా చదవాలని కోరారు. ప్రిన్సిపల్ అప్పారావు మాట్లాడుతూ మాతృభాష కళ్లు అయితే ఇతర భాషలు కళ్ళజోడువంటివి అన్నారు.వైవిధ్యాన్ని కాపాడుకోవాలంటే మాతృభాషను అధ్యయనం చేయాలని పరిమి రామనాధశర్మ అన్నారు. డాక్టర్ మూర్తి రేవెళ్ళ, కళాశాల కరస్పాండెంట్ కలిదిండి రామచంద్రరాజు, ఉద్దగిరి లవకుమార్, డేనియల్ నేజర్స్, కె.వి.సుబ్బారావు, వరప్రసాద్ తెలుగు సంపద సలహాదారు డాక్టర్ మూర్తి రేవెళ్ళ తదితరులు మాట్లాడారు.ఈ సందర్భంగా సత్కారాలు చేసారు.



గురువారం పెనుగొండలో జరిగిన అంతర్జాతీయ మాతృభాషా సదస్సులో ప్రసంగిస్తున్న వార్త సహసంపాదకులు ఎ.వి.వి.ప్రసాద్

# మేడే నుంచి కేంద్ర ప్రభుత్వ సిబ్బంది సమ్మె

## - మార్చి 19న సమ్మె నోటీసులు

## - స్తంభించనున్న రైల్వే రవాణా వ్యవస్థ

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త** ప్రస్తుతం కేంద్ర ప్రభుత ం అమలు చేస్తున్న నూతన పెన్షన్ పథకాన్ని తక్షణం రద్దు చేసి, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలనే ఏకైక డిమాండ్‌తో కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలో పనిచేస్తున్న కార్మిక సంఘాలు మే డే స్ఫూర్తితో మే ఒకటి నుంచి నిరవదిక సమ్మెకు దిగుతున్నామన్నారు. ఈ మేరకు కేంద్ర జాయింట్ ఫోరం ఫర్ రెస్టోరేషన్ ఆఫ్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (జెఎఫ్ఆర్ ఓపిఎస్) జాతీయ కన్వీనర్ శివగోపాల్ మిశ్రా, కో-కన్వీనర్ డాక్టర్. మర్రి రామయ్య, అఖిల భారత రైల్వే కార్మిక సమాఖ్య జాతీయ కోశాధికారి శంకర్ రావులు తెలిపారు. ఈ మేరకు బుధవారం (28-2-2024)న, న్యూ ఢిల్లీలో జరిగిన సమావేశంలో ఓపిఎస్ పునరుద్ధరణ కోసం జెఎఫ్ఆర్ఓపిఎస్, ప్రస్తుతం అమలులో ఉన్న కొత్త పింఛను విధానాన్ని రదుదచేయడంతోపాటు, పాత పెన్షన్ విధానాన్ని తక్షణం పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ నిరవదిక సమ్మె చేసేందుకు తీర్మానించారు. ఈ అంశంపై రెండు దశాబ్దాలుగా కేంద్ర ప్రభుత్వ సిబ్బంది అనేక పర్యాయాలు పోరాటాలు, ఉద్యమాలు, నిరసనలు చేస్తున్నా, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్యవైఖరికి నిరసనగా కార్మిక చట్టాల నిబంధనల మేరకు మ ఉందుగా, సమ్మె బ్యాలెట్ నిర్వహజంచి మెజార్టీ కార్మికుల అభిప్రాయం (నిర్ణయం) మేరకు విధిలేని పరిస్థితుల్లో సమ్మె చేయక తప్పడం లేదని వారు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ముందుగా యాజమాన్యాలకు మార్చి 19న సమ్మె నోటీసు ఇస్తున్నామని, అనంతరం మే 1 నుంచి సమ్మెచేయాలని నిర్ణయించా మన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని రైల్వే, పోస్టల్, డిఫెన్స్, వివిధ కేంద్ర సర్వీసులకు చెందిన ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది సమ్మెలో పాల్గొంటున్నారు.

# కపిలేశ్వరుని బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ



**తిరుమల,ఫిబ్రవరి 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్ ఆధ్వర్యంలో తిరుపతిలో ప్రసిద్ధ శైవాలయం కపిలేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలకు గురువారం సాయంత్రం అంకురార్పణ జరిగింది. ఆలయ అర్చకులు, అధికారులు శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం స్వామివారు మూషికవాహనంపై ఆలయ మాఢవీధుల్లో ఊరేగారు. నేటి నుండి స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలు కానున్నాయి. మార్చి 8వతేదీ శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం వేడుకలు అంగరంగ వైభవంగా జరగనుంది. కపిలేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల పాటు మార్చి 10వతేదీ వరకు ఉదయం,రాత్రి వాహనసేవలు ,భజన కార్యక్రమాలు జరుగుతాయి. వార్షిక బ్రహ్మోత్సవాల్లో మార్చి 1వతేదీ ఉదయం ధ్వజారోహణం, రాత్రి హంసవాహనం, 2వతేదీ ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభవాహనం, 3న ఉదయం భూతవాహనం, రాత్రి సింహ వాహనం, 4న ఉదయం మకర వాహనం, రాత్రి శేషవాహనం, 5న ఉదయం తిరుచ్చి ఉత్సవం,రాత్రి అధికార నందివాహనం, 6వతేదీ ఉదయం వ్యాఘ్రవాహనం, రాత్రి జగవాహనం, మార్చి 7వతేదీ ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి అశ్వవాహనం, 8న ఉదయం రథోత్సవం(భోగితేరు),రాత్రి నందివాహనం, 9వతేదీ ఉదయం పురుషామృగవాహనం, సాయంత్రం స్వామివారి కళ్యాణోత్సవం, రాత్రి తిరుచ్చివాహనం, 10వతేదీ ఉదయం త్రిశూల స్నానం, సాయంత్రం ధ్వజావరోహణం, రాత్రి రావణాసుర వాహనం తో ముగుస్తాయి. అంకురార్పణ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, సూపరింటెండంట్ భూపతి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# శ్రీభావనారుషిస్వామి ఆలయంలో లోకేష్ పూజలు



**అమరావతి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త** ప్రతినిధి: టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శినారా లోకేష్ గురువారం అమరావతి, మంగళగిరి ప్రాంతాల్లోని పలు ప్రముఖ ఆలయాలను సందర్శించారు. ఈసందర్భంగా స్వామివార్లకు పూజలు చేశారు.. మంగళగిరిలోని శ్రీశ్రీశ్రీ భద్రావతి సమేత శ్రీ భావనారుషిస్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొనానరు. ఆలయ నిర్వాహకులు లోకేష్‌కు స్వాగతం పలికారు.. ఈసందర్భంగా అర్చకులు లోకేష్‌కు తీర్థప్రసాదాలు అదించారు. అంతకుముందు తాడేపల్లి పట్టణంలోని ఎడ్ల ఆంజనేయస్వామిని దర్శించుకుని లోకేష్ పూజలు చేశారు.

# భారత్‌టెక్స్‌లో ఆంధ్రప్రదేశ్ ఫెవిలియన్‌కు విదేశీయుల ఆదరణ

**విజయవాడ, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :** న్యూడిల్లీలో నాలుగు రోజులపాటు జరిగిన భారత్‌టెక్స్-24లో ఆంధ్రప్రదేశ్ ఫెవిలియన్‌కు విదేశీకొనుగోలుదారుల నుండి ఆదరణ లభించింది. మన రాష్ట్రఫెవిలియన్‌లో ఏర్పాటు చేసిన వస్త్రప్రదర్శనను పరిశీలించిన విదేశీయులు మన సాంప్రదాయ వస్త్రాలను విశేషంగా కొనుగోలు చేసారు. ఆప్కో, చేనేత, లేపాక్షి హస్తకళలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. లేపాక్షి నుండి ల్యాంప్‌షేడ్స్ సందర్శకుల ఆసక్తికి కేంద్రబిందువుగా మారింది. ఈప్రదర్శనలో నర్సాపూర్‌లేస్‌తో కూడిన కొత్తరకం చేనేత చీరను విడుదల చేయగా, దీనికి విపరీతమైన డిమాండ్ లభించింది. ఊహించినదానికన్నా విక్రయాలు అధికంగా జరగటంతో అధికారులు ఆనందం వ్యక్తం చేసారు. ఈప్రదర్శన ఫలితంగా ఆంధ్రప్రదేశ్ టెక్స్‌టైల్ పవర్‌హౌస్‌గా మరింత స్థిరపడిందనటంలో సందేహంలేదు.



జగన్ సమక్షంలో వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇంతియాజ్

# పవన్ కల్యాణ్‌కు చేతనైతే సిఎం జగన్‌పై చేసిన ఆరోపణలు నిరూపించాలి : మాజీ మంత్రి పేర్ని నాని



**విజయవాడ,ఫిబ్రవరి29,ప్రభాతవార్తప్రతినిధి:**జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు చేతనైతే సీఎం జగన్‌పై చేసిన ఆరోపణల నిరూపించాలని మాజీ మంత్రి,వైకాంగ్రెస్‌పార్టీ స్పోక్స్‌మ్యాన్ పేర్ని వెంకట్రామయ్య(నాని) సవాల్ విసిరారు.సీఎం జగన్ గురించి టన్నుల సమాచారం ఏళ్ళ తరబడి నుంచి తన దగ్గర ఉందంటున్న పవన్ ఎందుకు బయట పెట్టలేకపోతున్నారు.అసలు ఏం జరిగిందని అలా బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని నాని ప్రశ్నించారు.గురువారం వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పేర్ని నాని మీడియాతో మాట్లాడుతూ తాడేపల్లిగూడెం జెండా సభలో పవన్ చేసిన ప్రసంగంపై విరుచుకుని పడ్డారు.పవన్ తనను వామనుడితో పోల్చుకుంటున్నారని,సీఎం జగన్ అదఃపాతాళానికి తొక్కుకు తాననంటున్నారని,చివరి భస్మారుడి మాదిరిగా తన నెత్తిన తానే చేయపెట్టుకుని పత్తాలేకుండా పోతారన్నారు.ఇతి హాసాల్లోని రెండు ప్రధాన పాత్రలతో పవన్‌ను నాని పోల్చారు.వివేకాను హత్య చేసిన ముద్దాయి టీడీపీ జెండాను మోస్తున్నాడు,, హు కిల్డ్ ఎన్టీఆర్ దానికి చంద్రబాబు సమాధానం చెప్పాలన్నారు.చంద్రబ ఆబు పల్లకీ మోయడమే పవన్ పని,కుక్కతోక పట్టుకుని గోదావరి ఈదడం ఎంత కష్టమో,పవన్‌ను నమ్ముకుని రాజకీయం చేయడం కుడా అంతేనన్నారు.ప్రశ్నిస్తానన్న పవన్ కల్యాణ్ చంద్రబాబును ఎప్పుడు ప్రశ్నించారు.మీరు ఎన్ని సీట్లు అయినా తీసుకోండి,కానీ,దానిపై సమాధానం చెప్పుకోవాల్సింది నీ అభిమానులకు, కార్యకర్తలకు అన్నారు.వాళ్ళని ప్రశ్నించవద్దు,సలహాలు,సూచనలు ఇవ్వొద్దు బయటకు పొమ్మంటున్నారు.అది మీ పార్టీ వ్యవహారం,మీరు తక్కువ సీట్లు తీసుకుంటే వైకాంగ్రెస్ పార్టీకి ఎందుకు సమాధానం చెప్పాలనుకుంటున్నారు.ప్రజల క్షేమం,రాష్ట్ర క్షేమం అంటే పవన్‌కుగాని,ఆయన దత్తతండ్రికిగాని పట్టదు.పవన్ సినిమా డైలాగులు బట్టీ కొట్టారు.ఆయనకు తన సామాజాకి వర్గానికి మేలు చేసే,.ఆత్మగౌరవం పెంచే ఒక్క మాట కుడా చెప్పలేదన్నారు.. ముఖ్యమంత్రి జగన్ దగ్గర బేరాలు ఉండవన్నారు.పవన్ చేతనైంది చేసుకోవచ్చు.నువ్వు 24 కాకపోతే, నాలుగో, రెండో ఎన్ని సీట్లు తీసుకుంటే మాకెందుకు బాధ,దీని వలన వైకాంగ్రెస్‌కు ఎటువంటి ఇబ్బంది తేదన్నారు.

# జగన్ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన విశ్రాంత ఐఎఎస్ అధికారి ఎఎండి ఇంతియాజ్

**విజయవాడ,ఫిబ్రవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్సా ఆర్ కాంగ్రెస్ పార్టీలో విశ్రాంత ఐఏఎస్ అధికారి ఏఎండి ఇంతియాజ్ గురువారం చేరారు.నిన్ననే ఆయన తన ప్రభుత్వ పదవికి స్వచ్ఛంద విరమణ చేసినట్లు,అందుకు ప్రభుత్వ అనుమతి లభించినట్లు ప్రకటించారు.ఈ రోజు సీఎం క్యాంపు కార్యాలయొంలో ముఖ్యమంత్రి .గన్ ఆయనకు కండువా కప్పి తమ పార్టీలోకి రావాలని సాదరంగా ఆహ్వానించారు.వైకాంగ్రెస్ నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైకాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, కర్నూలు మేయర్ బివై రామయ్య.,మాజీ ఎమ్మెల్యే ఎస్వి మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు,ఇంతియాజ్ పార్టీలో చేరిన కొద్దిసేపటికి ఆయన కర్నూలు నుంచి పోటీ చేస్తున్నట్లు వైకాంగ్రెస్ పార్టీ అధిష్టానం అధికారికంగా ప్రకటించింది సీనియర్ ఐఏఎస్ అధికారైన ఇంతియాజ్ ఇటీవలే స్వచ్ఛంద పదవి విరమణ చేసారు.గతంలో ఆయన సెర్ప్ సీఈవోగా,మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు.సీఎం జగన్మోహనరెడ్డి ఆశయాలతో కర్నూలు నుంచి అసెంబ్లీకి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని మీడియాతో మాట్లాడుతూ ఇంతియాజ్ తెలిపారు.వ్యక్తిగత సమస్యలు ఏమున్నా అందరిఇ కలుపుకుని వెళ్తానన్నారు.అసమానతలు లేని సమాజం నిర్మించాలని అడుగులు వేస్తున్న సీఎం జగన్, వైకాంగ్రెస్‌పార్టీ అమలు చేస్తున్న నవరత్నాలు ప్రజలకు మేలు చేసాయన్నారు.కర్నూలు జిల్లాలో తమ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తోందన్నారు.మాజీ ఎమ్మెల్యే ఎస్వి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఇంతియాజ్ కలిసి పనిచేస్తానన్నారు.ఆయనను గెలిపిస్తామన్నారు.

# టిడిపిలోనే ఉంటా - టిడిపి మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్

**విజయవాడ,ఫిబ్రవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసారు.విజయవాడ లోక్‌సభ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి కేశినేని శివనాథ్(చిన్ని) జలీల్‌ఖాన్‌ను వెంట పెట్టుకుని లోకేష్ వద్దకు తీసుకుని వెళ్ళారు.లోకేష్ ఎదుట ఆయన తన మనోభావాలను వెల్లడించారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుస్తుందని లోకేష్ జలీల్‌ఖాన్‌కు తెలిపారు.ఆయనకు ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్ని విధాలుగా ఖలీల్‌కు ప్రాధాన్యతను ఇస్తామని తెలిపారు.కేశినేని చిన్నితో పాటు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అభ్యర్థులందరికి గెలుపుకు కృషి చేయాలని కోరారు.జలీల్‌ఖాన్ పార్టీకి చేసిన కృషిని మరచిపోలేమని, ఆయన సేవలకు మంచి గుర్తింపు ఇస్తోందన్నారు. అనంతరం మీడియాతో జలీల్‌ఖాన్ మాటా డుతూ రాష్ట్ర వ్యాప్తంగా ముస్లింల మద్దతు కూడగడతానని పార్టీ విజయానికి కృషి చేస్తానని తెలిపారు.తన రాజకీయ భవిష్యత్తుకు లోకేష్ హామీ ఇచ్చినట్లు ఆయన చెప్పారు.విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ- జనసేన కూటమి అభ్యర్థిగా ఎవ్వరిని నిలబెట్టినా సంపూర్ణ మద్దతును ఇస్తానన్నారు. రాష్ట్రమంతటా తిరిగి కూటమి విజయానికి కృషి చేస్తానన్నారు.

# జై భీమ్ భారత్ పార్టీ పులివెందుల అభ్యర్థిగా వివేకా హత్య కేసులో అప్రూవర్ దస్తగిరి



జై బీమ్‌భారత్ పార్టీలో చేరిన దస్తగిరి

**విజయవాడ. ఫిబ్రవరి29 ,ప్రభాతవార్త ప్రతినిధి:** వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరిని పులివెందుల జై భీమ్ భారత్ పార్టీ అభ్యర్ధిగా ప్రకటించింది. దస్తగిరి గురువారం హైకోర్టు న్యాయవాది జై భీమ్ భారత్ పార్టీ వ్యవస్థాపకుడు జడ శ్రావణ్‌కుమార్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు.ఆయనను పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తమ పార్టీగా ప్రకటిస్తున్నామని జడ శ్రావణ్ తెలిపారు.సీఎం జగన్ బాబాయి హత్యకేసులో దస్తగిరి నిందితుడుగా ఉన్నారు.అయితే ఆయన అప్రూవర్‌గా మారారు.తనను అన్ని విధాలుగా నష్టపెట్టిన సీఎం జగన్‌పై వచ్చే ఎన్నికల్లో పులివెందుల నుంచి పోటీ చేస్తానని దస్తగిరి ప్రకటించారు. అయితే ఏ రాజకీయ పార్టీ నుంచి రంగంలో దిగుతారనే ఊహాగానాల నడుమ సంచలన కేసుల న్యాయవాది జడ శ్రవణ్ వ్యవస్థాపకునిగా ఉన్న జై భీమ్ భారత్ పార్టీలో చేరారు.

# దేశం గర్వపడేలా శివయ్య పండగను జరపాలి:కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

## అధికారులు సమన్వయంతో పని చేయాలి

## ప్లాస్టిక్ రహిత బ్రహ్మోత్సవాలుగా గుర్తింపురావాలి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 29 ప్రభాతవార్త** పంచభూతలింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. దక్షిణ భారత దేశంలోని ఆంధ్రరాష్ట్రంలో ఉన్న వాయులింగేశ్వరుని బ్రహ్మోత్సవాల పండగను భారత దేశం గర్వపడేలా నిర్వహించి శభాష్ అని పించుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్.లక్ష్మీ శ అన్నారు.గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో మార్చి 3 నుంచి ప్రారంభం అయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సమీక్షనుజిల్లా అధికారులతో నిర్వహించారు.ఇప్పటి వరకు ఏఏ ఏర్పాట్లు చేపట్టారో దేవస్థానం అధికారులు, ఇతర శాఖల అధికారులు వివరించారు. సమావేశానికి ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షత వహించగా ఆలయ ఇఓ వియస్ నాగేశ్వరరావు పర్యవేక్షించారు.సమావేశానికి జిల్లా ఎస్‌పి ఎస్.పి.మల్లిక ఖర్గ్ హాజరయ్యారు. ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలు విజయవంతానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అందుకు తాము సహాకరిస్తామని వివరించారు. గత రేండేళ్ళుగా స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సారథ్యంలో ఆయన సూచన మేరకు ఏ ఏడాది కా ఏడాది రెట్టింపు ఉత్సాహంతో నిర్వహిస్తున్నామన్నారు.

**సామాన్యభక్తులకు ప్రాధాన్యత కల్పించాలి:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో నిర్వహించే శివయ్య బ్రహ్మోత్సవాలలో దూర ప్రాంతాల నుంచి వచ్చే లక్షలాది మంది భక్తులకు సకల సదుపాయాలతో పాటు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకునే అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.శివరాత్రిలో శివరాత్రి పర్వదినంతో పాటు రథోత్సవం,కళ్యాణోత్సవం,గిరిప్రదక్షిణలో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారని తెలిసిందన్నారు.ఈ రోజుల్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా స్థానికంగా ఉంటే ఉద్యోగులు సమన్వయంతో పని చేయాలన్నారు. అందరు కలసి పని చేస్తేనే ఏ ఉత్సవాలైనా విజయవంతం అవుతాయని వివరించారు.ఈ ఏడాది బ్రహ్మోత్సవాలు తమకు కొత్త అని ఇక్కడ బాల్యవివాహాలు బారీ ఎత్తున జరుగుతాయనే అంశం ఉందన్నారు.



# విద్యా, వైద్య, సంక్షేమంలో విశాఖ డైరీ నిరంతర కృషి : ఛైర్మన్ ఆనంద్‌కుమార్




8లో

# రుషికొండ భవనాల వినియోగం పై త్వరలో నిర్ణయం



హరిత రిసార్ట్‌ల స్థానే వీటిని నిర్మించాం -ఈ నిర్మాణాలు విశాఖకే తలమానికం -రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి

8లో

# ఏపిటిడిసి బ్లాక్‌లు ప్రారంభం



లాంఛనంగా ప్రారంభించిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా

8లో

# మహిళలు హారతులు పడుతున్నారు..

చినగదిలి 12వ వార్డులో 52వ రోజు కొనసాగుతున్న ఎంవివి పాదయాత్ర



8లో

# పౌర రక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలి



కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు వైజాగ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ వినతి

8లో

# సర్క్యూట్ టూరిజం బస్సులను ప్రారంభించిన పర్యాటక శాఖ మంత్రి రోజా



8లో

# నెరవేరనున్న శతాబ్ది నాటి కల

డిప్యూటీ సిఎం కృషితో తాచేరు నదిపై వంతెన నిర్మాణానికి ముందడుగు -రూ.13.75 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు చేసిన డిప్యూటీ సీఎం



8లో

# వయోవృద్ధులకు ఎంపీ జీవీఎల్ బాసట



8లో

# జగన్ ప్రభుత్వంలో నాలుగేళ్లలో రాష్ట్రానికి లక్ష కోట్లకు పైగా వాస్తవ పెట్టుబడులు



చంద్రబాబు కంటే జగన్ హయాంలో మూడు రెట్లు పెరిగిన వాస్తవ పెట్టుబడులు -కేంద్ర వాణిజ్య శాఖ గణాంకాల్లో బట్టబయలైన బాబు గ్రాఫిక్స్ గారడీ : ఎంపీ విజయసాయిరెడ్డి

8లో

# బాధిత కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుంది



మునగపాక మండలంలో భువనేశ్వరి సుడిగాలి పర్యటన

8లో

# కాపులకు అభయ హస్తం

జగనన్న పాలన ప్రస్థానం అంటున్న కో-ఆర్డినేటర్



8లో

# రైల్వే ఫ్లైఓవర్ ప్రారంభం



8లో

# ఎట్టకేలకు అనకాపల్లి, అచ్యుతాపురం రోడ్‌కు మోక్షం



8లో

# కేజీహెచ్‌లో స్ట్రోక్ యూనిట్ ప్రారంభం



8లో

# సత్యానారాయణ సేవలు ఆదర్శనీయం



8లో

## అవినీతి బిల్డింగ్‌కి వత్తాసు పలుకుతున్న జీవీఎంసీ అధికారులు

8లో

## నిబంధనలకు విరుద్ధంగా శాశ్వత కాంక్రీట్ నిర్మాణాలు

హైకోర్టుని ఆశ్రయించిన పిటిషనర్ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్

8లో

## పర్యవేక్షణ నిల్...!

వసూలు బాట పడుతున్న ఖాకీలు - పోలీస్ కమిషనర్ డా.రవిశంకర్ అయ్యన్నార్ దృష్టి సారించాల్సిందే...?

10లో

## విద్యా, వైద్య, సంక్షేమంలో విశాఖ డైరీ నిరంతర కృషి చైర్మన్ ఆనంద్ కుమార్

యలమంచిలి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

యలమంచిలి విశాఖ డైరీ ద్వారా ప్రజా ప్రయోజనాల కోసం నిరంతర సేవలు అందించడం జరుగుతుందని విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక గురజాడ అప్పారావు డిగ్రీ కళాశాలలో విశాఖ డైరీ 6 కోట్లు నిధులతో తులసి భవన్ పేరుతో నిర్మించిన క్లాస్ రూమ్‌లను స్థానిక శాసన సభ్యులు యువి రమణ మూర్తి రాజు, డైరీ చైర్మన్ ఆనంద్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమా కుమారిలు ప్రారంభించారు. ఈ క్లాసు రూములను ఎంఎస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ (పరిశోధనా ల్యాబ్) కోసం వినియోగిస్తారని, విద్యార్థులకు సౌకర్యం కోసం ఏసీలు కూడా ఏర్పాటు విశాఖ డైరీ చైర్మన్ ఆనంద్ కుమార్ విద్యార్థుల సౌకర్యాలు కల్పనలో ముందు ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్రయ్య దొర, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్తా, కమిషనర్ కొండలరావు, కో–ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు మల్ల కొండ బాబు, వైసీపీ నాయకులు పిల్ల రామకృష్ణ, ఆడారి శ్రీధర్, అడారి వెంకట్, కొండబాబు, రిటైడ్ అధ్యాపకులు ఆడారి జగన్నాధం, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఏపిటిడిసి బ్లాక్‌లు ప్రారంభం

విశాఖపట్నం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

ఋషికొండలోని హరిత రీసార్ట్ స్థానంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఏపిటిడిసి పునఃనిర్మించిన ఏడు బ్లాక్‌లను శారదా పీఠం పీఠాధిపతి స్వరూప నందేంద్ర స్వామితో కలిసి లాంఛనంగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన రాష్ట్ర పరిశ్రమలు, ఐ.టి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, రాజ్యసభ సభ్యులు వై.వి. సుబ్బారెడ్డి, ఏపీటిడిసి చైర్మన్ డా.ఎ. వరప్రసాద రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లేపల్లి సుభద్ర, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, కె.రవిబాబు, శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి డా.రజత్ భార్గవ, మేనేజింగ్ డైరెక్టర్ కె.కన్నబాబు, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, పర్యాటక శాఖ ఆర్.డి.శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ లొడగల అప్పారావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్క్యూట్ టూరిజం బస్సులను ప్రారంభించిన పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా

విశాఖపట్నం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఆధ్యాత్మిక పర్యాటకాన్ని మెరుగుపరచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అందుబాటులో ఉన్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఎప్పటికప్పుడు వివిధ చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా పేర్కొన్నారు. నోవాటెల్ ఎదురుగా నున్న బీచ్ రోడ్డులో పర్యాటక శాఖ ఏర్పాటుచేసిన 12 సర్క్యూట్ టూరిజం బస్సులను పర్యాటక శాఖ మంత్రి గురువారం ఉదయం రిబ్బన్ కట్ చేసి, జెండా ఊపి ప్రారంభించారు. విజయవాడలో మరో 6 బస్సులను దేవాదాయ శాఖ మంత్రి ప్రారంభించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ యాత్రికులకు వారి ప్యాకేజీ టూర్లు, సర్క్యూట్లు, హొటళ్లు, దర్శన సదుపాయం ద్వారా యాత్రికులకు అత్యంత సంతృప్తికరంగా సౌకర్యాలను అందిస్తోందని అన్నారు. ఈ ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ, రాష్ట్రంలోని చాలా ముఖ్యమైన, చారిత్రాత్మక దేవాలయాలను అనుసంధానం చేయడం ద్వారా, వారి పవిత్ర, విశ్వాస, ఆధ్యాత్మిక పర్యాటక సేవలను, నాణ్యమైన పర్యాటక సేవలను మెరుగుపరచాలని యోచిస్తోందని తెలిపారు. నాణ్యమైన పద్ధతుల ద్వారా మెరుగైన సేవలను అందించడానికి, మెసర్స్ పిల్ గ్రిమ్ పాత్ వేస్ టూరిజం ప్రైవేటు లిమిటెడ్ సంస్థతో 2023 నవంబర్ 5 ఏళ్ల కాలానికి టెండర్ల ప్రక్రియ ద్వారా ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ, సహ–బ్రాండింగ్ ఏజెన్సీతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని చెప్పారు. దేవాదాయశాఖ, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థలు సాంకేతికంగా కూడా సమన్వయం పరచుకొని భక్తులకు కావలసిన శీఘ్ర దర్శనం, విశేష పూజ టిక్కెట్లు, అభిషేకం, వ్రతాలు మొదలగు అన్ని రకముల టిక్కెట్లను భక్తులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. తద్వారా ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ, తన పర్యాటక ప్యాకేజీలను మెరుగు పరచుకోవడంతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాలలో యాత్రికులకు మెరుగైన నాణ్యతా సేవలను అందిస్తోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ, మెసర్స్ పిల్ గ్రిమ్ పాత్ వేస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సమన్వయంతో రాష్ట్రంలో పవిత్ర, విశ్వాస, ఆధ్యాత్మిక పర్యాటక అభివృద్ధికి తిరుమల, శ్రీశైలం, మహానంది, అహోబిలం, యాగంటి, శ్రీకాళహస్తి, అన్నవరం, సింహాచలం, అరసవల్లి, శ్రీకూర్మం, అమరావతి, భీమవరం, దాక్షారామం, సామర్లకోట, పిఠాపురం మొదలైన ప్రసిద్ధ ఆలయాలను అనుసంధానం చేస్తూ 18 నిత్యకృత్యమైన ప్యాకేజీ పర్యటన నిర్వహణ (ప్యాకేజీ పర్యటనలు అనుబంధంలో చేర్చబడ్డాయి), సాధారణ పర్యటన ప్యాకేజీలతో పాటు, కో–బ్రాండింగ్ ఏజెన్సీ, యాత్రికులు కోరుకున్న విధంగా అనుకూలీకరించిన ప్యాకేజీలను అందజేస్తోంది. వారికి నచ్చిన ముఖ్యమైన దేవాలయాలను, తిరుమలలో బ్యాక్ ఎండ్ సర్వీస్‌లను అనుసంధానం చేస్తోంది. అనుకూలీకరించిన ప్యాకేజీలలో అరకు, బొర్రా గుహలు మొదలైనవాటిని అనుసంధానం చేసే పర్యావరణ పర్యాటకం కూడా ఉన్నాయని సహ–బ్రాండింగ్ ఏజెన్సీ, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధిసంస్థ, బస్సులు, హొటల్స్, బోటింగ్ మొదలైనవి అందుబాటులో ఉన్న ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆస్తులకు బుకింగ్‌లో అధిక ప్రాధాన్యతను కల్పించనుందని హై ఎండ్ ప్లాట్ ఫారమ్, పవిత్ర, విశ్వాస, ఆధ్యాత్మిక, యాత్రికుల పర్యాటక, ఇతర సేవలు అందించుట కొరకు రూపొందించబడి అభివృద్ధి చేయబడిందని కో–బ్రాండింగ్ ఏజెన్సీతో కలిసి ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ, రాష్ట్రస్థాయి పవిత్ర విశ్వాస, ఆధ్యాత్మిక పర్యాటకాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి పెంచాలని యోచిస్తోందని ఆమె తెలిపారు.

## రుషికొండ భవనాల వినియోగంపై త్వరలో నిర్ణయం

విశాఖపట్నం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

రుషికొండపై నిర్మించిన భవనాలను ఏ విధంగా వినియోగించాలన్న అంశంపై త్వరలోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకుంటారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. రుషికొండపై నిర్మించిన భవనాలను విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానంద సరస్వతి గురువారం లాంఛనంగా ప్రారంభించారు. మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ రుషికొండపై 9.88 ఎకరాలలో టూరిజం ప్రాజెక్టు నిర్మించామని, గతంలో ఈ ప్రాంతంలో ఉన్న హరిత రిసార్ట్స్‌స్థానే ఈ నిర్మాణాలు జరిగాయని తెలిపారు. అత్యంత సుందరమైన విశాఖ నగరానికి తగ్గట్టుగా ఈ భవన నిర్మాణాలు సాగాయని అమర్నాథ్ చెప్పారు. అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలతో ఈ నిర్మా ణాలు జరిగాయని ఆయన చెప్పారు. పర్యాటకంగా విశాఖను తీర్చిదిద్దడంలో భాగంగా ఈ భవనాలు రూపుదిద్దుకున్నాయని మంత్రి అమర్నాథ్ వివరించారు. ఈ భవన నిర్మాణాలకు అనేక అడ్డంకులు కల్పిం చేందుకు ప్రతిపక్ష పార్టీలన్నీ అనేక కుట్రలు పన్నాయని, వాటన్నింటినీ దాటుకుంటూ ప్రాజెక్టను పూర్తి స్థాయి అనుమతులతో పూర్తి చేశామని ఆయన చెప్పారు. విశాఖపట్నం రాజధానిగా చేయాలని సంకల్పిం చిన సీఎం జగన్మోహన్ రెడ్డి ఈ విషయమై ఇప్పటికే ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేశారని, ఈ భవనాలను పూర్తిగా పర్యాటకం కోసం వినియోగించాలా? లేదా ముఖ్యమంత్రి కార్యాలయంలో ఉపయోగించాలా? అన్న అంశంపై త్వరలోనే స్పష్టత వస్తుందని మంత్రి అమర్నాథ్ తెలిపారు.

## ఎట్టకేలకు అనకాపల్లి, అచ్యుతాపురం రోడ్‌కు మోక్షం

మునగపాక, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

ఎట్టకేలకు అనకాపల్లి, అచ్యుతాపురం రోడ్‌కు మోక్షం లభించింది. గురువారం ఎమ్మెల్యే కన్నబాబు రోడ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 టన్నుల కెపాసిటీ గల ఈరోడ్‌పై సుమారు 60 టన్నుల లోడ్‌తో భారీ వాహనాలు రాకపోకలు సాగించడం వలన రోడ్ ధ్వంసమైందని అన్నారు. ఈ రోడ్‌లో ఏర్పడిన భారీ గుంతల కారణంగా అనేకమంది ప్రమాదాల బారిన పడ్డారని అన్నారు. ఎమ్మెల్యే నైన తనను ఎంతో మంది తిట్టుకున్నారని, వారి బాధను తాను అర్థం చేసుకోగలిగానని అన్నారు. అనకాపల్లి నుంచి మునగపాక వరకూ రోడ్ బాగా దెబ్బతిందని, శరవేగంగా రోడ్ పనులు చేపట్టి పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార వర్మ, ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిళ్లా రమాకుమారి, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల వైసీపీ అధ్యక్షుడు ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు, పార్టీ నాయకులు కూనపల్లి రామ్మోహన్, బొద్దపు శ్రీరామమూర్తి, మొల్లేటి దేవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి బిల్డింగ్‌కి వత్తాసు పలుకుతున్న జీవీఎంసీ అధికారులు

అనకాపల్లి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

జీవీఎంసీ ఆదాయానికి గండి కొడుతూ తమ జేబులు నింపుకుంటున్న అనకాపల్లి జీవీఎంసీ అధికారులు. ప్రధాన రహదారి ఆనుకుని అక్రమ బిల్డింగ్ కట్టిన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారు. లక్షల రూపాయలు చేతులు మారినట్లుగా బహిరంగనే విమర్శలు వినిపిస్తున్నాయి. సామాన్యుడు చిన్న ఇల్లు నిర్మించుకుంటే సచివాలయం సిబ్బంది గాడ్ నుంచి ఉన్నత అధికారుల వరకు నానా హంగామా చేస్తారు. దర్జాగా కమర్షియల్ కాంప్లెక్స్ కట్టుకుంటే చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనక అర్ధం కావడం పరిస్థితి ఎదురైంది. మామూలు తీసుకోవడం వల్ల చర్యలు తీసుకోలేకపోతున్నారని ప్రజా సంఘాలు ప్రజలు వాపోతున్నారు, అనకాపల్లిలో ఎంత దర్జాగా అవినీతి అంతస్తులపై జీవీఎంసీ మెయిన్ కమిషనర్ చర్యలు చేపట్టాలని, లేనియెడల మరిన్ని అవినీతి అంతస్తులు పుట్టుకొచ్చేందుకు జీవీఎంసీ అధికారులు సహకారాలు అందిస్తారని పలువురు వాపోతున్నారు. జీవీఎంసీ అనుమతులు లేని వాటికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వకూడదని కమిషనర్ ఆదేశాలు కూడా పట్టించుకోకుండా విద్యుత్ అధికారులు కనెక్షన్ ఇచ్చారు. ఇప్పటికైనా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనంపై చర్యలు చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు కోరుచున్నాయి.

## సత్యనారాయణ సేవలు ఆదర్శనీయం

అనకాపల్లి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

సత్యనారాయణ సేవలు అందరికీ ఆదర్శనీయమని జాయింట్ జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి అభినందించారు. గురువారం కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్లో పర్యవేక్షకులుగా పనిచేస్తూ ఈరోజు పదవీ విరమణ చేస్తున్న బెల్లం సత్యనారాయణ అభినందన సభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సబ్బవరం వంటి క్లిష్టమైన మండలంలో పనిచేసి అందరి మన్ననలు అందుకున్నారని చెప్పారు. జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేసే సత్యనారాయణ రెవెన్యూ శాఖలో మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. రెవెన్యూ శాఖలో అందరి మన్ననలను పొందుతూ పని చేయడం ఎంతో గొప్ప విషయంగా అభివర్ణించారు. కలెక్టరేట్ సూపరింటెండెంట్ ఏ. శ్రీనివాసరావు మాట్లాడుతూ తన మిత్రుడైన సత్యనారాయణ1986 నవంబర్ నెలలో సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికై నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయంలో టైపిస్టుగా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించారని తరువాత సీనియర్ అసిస్టెంట్ తరువాత పదోన్నతులపై 2014లో తహశీల్దారుగా పదోన్నతి పొంది గొలుగొండలో పని చేశారు. తదనంతరం సబ్బవరంలో పనిచేస్తూ ఇటీవలే కలెక్టర్ కార్యాలయానికి బదిలీపై వచ్చారని చెప్పారు. పదవీ విరమణ పొందిన సత్యనారాయణను జాయింట్ కలెక్టర్ డిఆర్ఓ ఇతర అధికారులు సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో కేఆర్‌సిసిఎస్‌డిసి సుబ్బలక్ష్మి నర్సీపట్నం ఏఓ వి.ప్రకాష్ రావు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా శాశ్వత కాంక్రీట్ నిర్మాణాలు..

విశాఖపట్నం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

విశాఖ భీమునిపట్నం టౌన్ సర్వే నెం.1516, 1517, 1519, 1523 బీచ్ వద్ద సీఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధంగా శాశ్వత కాంక్రీట్ నిర్మాణాలు జరుగుతున్నాయని హైకోర్టుని పిటిషనర్ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆశ్రయించారు. నేడు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి బెంచ్ వద్ద విచారణ జరిగింది. విశాఖ భీమలి సీర్‌జెడ్ పరిధిలో కాంక్రీట్ నిర్మాణాలపై ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై వెంటనే చర్యలు చేపట్టాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. నిర్మాణ స్థలంలో వినియోగిస్తున్న యంత్రాలు వెంటనే సీజ్ చేయాలని ఆదేసించింది. తీసుకున్న చర్యలపై రిపోర్ట్ ఫైల్ చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నట్టు ఫోటోగ్రాఫ్స్ కోర్టుకు పిటిషనర్ అందజేశారు. హైకోర్టులో ప్రజా ప్రయోజన వాజ్యం జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ దాఖలు చేశారు.

## కేజీహెచ్‌లో స్ట్రోక్ యూనిట్ ప్రారంభం

విశాఖపట్నం, ఫిబ్రవరి 29,ప్రభాతవార్త

విశాఖలోని కేజీహెచ్ న్యూరాలజీ విభాగంలో స్ట్రోక్ యూనిట్‌ను గురువారం కేజీహెచ్ సూపరింటెండెంట్ డా.అశోక్ కుమార్, ఎఎంసి ప్రిన్సిపాల్ డా.బుచ్చిరాజు చేతులమీదుగా ప్రారంభించారు. ఈ యూనిట్‌ను రోగులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు. న్యూరాలజీ విభాగాధిపతి డా.ఎస్.గోపీ జ్యోతి ప్రజ్వలన చేశారు. సీనియర్ న్యూరాలజిస్ట్, న్యూరాలజీ రిటైర్డ్ విభాగాధిపతి, డా.కె.వెంకటేశ్వర్లు, న్యూరాలజిస్ట్ డా.వై.ప్రభాకర్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రాక్టీసింగ్ న్యూరాలజిస్ట్ డా.భాగ్యరేఖ, డా.ప్రదీప్, డా.రోహిత్, ఆర్ఎంవో డా.లక్ష్మీతులసీ, ఏడీ శ్రీనివాస్, డా.సతీష్, డా.సుష్మా, డా.మనోజ్‌తోపాటు మెడిసిన్, న్యూరాలజీ, సైకియాట్రీ విభాగాల పీజీలు పాల్గొన్నారు.

## పౌర రక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలి

విశాఖపట్నం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

విశాఖలోని పౌర రక్షణకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని వైజాగ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కోరింది. ఈ మేరకు విశాఖ విచ్చేసిన కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు వినతిని సమర్పించింది. దేశ జీడీపీలో 9వ స్థానంలో ఉన్న విశాఖ మరింత అభివృద్ధి చెందాలంటే కేంద్ర సహకారం అవసరం అని వీడీసీ, విశాఖలో ఎన్నో కార్యాలయ సంస్థలున్నాయని, అయితే సమీప జిల్లాలు కూడా ఇంకా అభివృద్ధి చెందాల్సి ఉందని, ఏపీ విభజన తర్వాత ప్రైవేట్ పెట్టుబడులు రావడం లేదని, అందుకు ప్రత్యామ్నాయంగా కేంద్రమే ఆదుకోవాలని ఆ సంస్థ ప్రతినిధులు రాజ్‌నాథ్ సింగ్‌ను కోరారు. విశాఖ పరిధిలో మరిన్ని సౌకర్యాలు కల్పించాలని గ్రీన్ ఎనర్జీ పార్కు డేటా సెంటర్, పైలట్, ఏయిర్ క్రాఫ్ట్ సెంటర్ ట్రైనింగ్, యూనిట్స్, వాటర్ ఏరో డ్రమ్, రాంబిల్లిలోని ఎయిర్ బేస్, భోగాపురంలోని డిఫెన్స్ ఎయిర్ పోర్ట్, అగ్రి డిఫెన్స్, గుడ్ హౌసింగ్ కాలనీస్ తదితరాల వాటిని సమకూర్చాల్సి ఉందని, అందుకు కేంద్రం తరపున సహకరించాలని రాజ్‌నాథ్ సింగ్‌ను వైజాగ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ కోరింది.

## రైల్వే ఫ్లైఓవర్ ప్రారంభం

విశాఖపట్నం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ), విశాఖ డైరీ చైర్మన్ అడారి ఆనంద్‌కుమార్, యలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిలా రామకుమారి జెండా ఊపి యలమంచిలి ప్రజల చిరకాల స్వప్నమైన రైల్వే ఫ్లైఓవర్ మీదుగా ట్రాఫిక్‌ను ఈరోజు నుండి అనుమతించడమైనదని ఈ సందర్భంగా పార్టీ కేడర్ పెద్దఎత్తున బ్రిడ్జ్‌పై నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి పట్టణ, రూరల్ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహిళలు హారతులు పడుతున్నారు..

విశాఖపట్నం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పాదయాత్రకు మహిళలు అపూర్వ స్వాగతం పలికి హారతులు పడుతున్నారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో ఇప్పటివరకు 52 రోజుల నుండి చేస్తున్న పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమయకర్త ఎంవివి సత్యనారాయణ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతూ దారిపొడుగునా మహిళలు హారతులు పడుతున్నారు. ఈ మేరకు గురువారం ఉదయం చిన్న గదిలి, ప్రాంతాలలో ఎంవివి సత్యనారాయణ వార్డు కార్పొరేటర్ అక్రమాని రోహిణి రామన్‌తో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ప్రతి ఒక్కరికి అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలన్నదే అభ్యున్నత లక్ష్యమని, ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గడపగడపకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని రానున్న ఎన్నికల్లో మరల ఏపీ సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని స్థానికులను ఎంవివి సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు పార్టీ శ్రేణులు, అభిమానులు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

## నెరవేరనున్న శతాబ్ది నాటి కల

### డిప్యూటీ సిఎం కృషితో తాచేరు నదిపై వంతెన నిర్మాణానికి ముందడుగు

### -రూ.13.75 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు చేసిన డిప్యూటీ సీఎం

విశాఖపట్నం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

మాడుగుల ప్రజల యాతనలు తెలిసిన నాయకుడు కాబట్టే డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు అవకాశం కల్పించుకుని మరి ప్రజల అవసరాలు తీరుస్తున్నారని ప్రజానీకం నీరాజనాలు పలికారు. తాచేరు నదిపై వంతెన శతాబ్ధికాలం నాటి నుండి కలగానే మిగిలిన తాచేరునదిపై వంతెన ఎట్టకేలకు నిర్మాణానికీ నోచుకొనుంది. రూ.3.40 కోట్ల పీఎంజిఎస్‌వై నిధులతో మాడుగుల నుండి సాగరం కాలనీ దారిలో వెళ్లే 1.5 కి.మీ పొడవున వంతెన నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు శంఖుస్థాపన చేశారు. నిర్మించనున్న ఈ వంతెన ద్వారా 20 గ్రామల ప్రజలకు రాకపోకలకు ఆటంకం లేకుండా ఉండనుందని, ప్రజల అవసరాలు తెలుసుకుని ఎన్నడూ లేనివిధంగా పల్లె ప్రగతి పథంలో నడిపేందుకు కంకణం కట్టుకున్న మంత్రి సేవల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ నదిపై వంతెన నిర్మాణ పనులను మంత్రి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారికి సూచన చేశారు. ఈ నిర్మాణంలో పనిచేసే కార్మికులకు మేమున్నామని, అండగా నిలిచి, గ్రామస్తులందరూ తోడుగా నడవాలని పిలుపునిచ్చారు.

### అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు

వి.మాడుగుల గ్రామంలో రూ.9.92 కోట్ల నిధులతో ప్రతి ఇంటికి కుళాయిలను, తాటిపర్తి గ్రామంలో రూ.23.94 లక్షల వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించి, ఆవరణ మొక్కలను నాటారు. సాగరం గ్రామంలో రూ.20 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీవెంకట రాజారాం, మండల పార్టీ అధ్యక్షులు రామ ధర్మాజ, మండల స్థాయి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులకు ఎంపి జీవీఎల్ బాసట

విశాఖపట్నం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ఆధ్వర్యంలో రాష్ట్రీయ వయోశ్రీ యోజన మూడవ రోజు కార్యక్రమం గురువారం గాజువాక నియోజవర్గం గంగవరంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ ప్రధాని మోడీ మదిలోంచి వచ్చిన వయోశ్రీ పథకం 60సం.లు పైబడిన వయోవృద్ధులకు ఆసరా అని అన్నారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు కళ్ళజోళ్ళు, చెవి వినికిడి యంత్రాలు, వీల్ చైర్స్, నడుము బెల్టులు, మోకాలు బెల్టులు, ఊతకర్రలు, రో లెటర్స్ ఇంకా ఆరోగ్య అవసరమైన ఉపకరణములు అందజేస్తారని అన్నారు. లబ్ధిదారులు నమోదు సమయంలో రేషన్ కార్డు, ఆధార్ కార్డు నకల్లను అందచేయాలని అన్నారు. విశాఖలోని ఇటువంటి కార్యక్రమం చాలా యేళ్ల తర్వాత జీవీఎల్ ఆధ్వర్యంలో నిర్వహించటం చాలా ఆనందదాయకమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గాజువాక నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ సమన్వయకర్త కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ ఎంపి జీవీఎల్ చొరవతో అనేక ప్రజా ఉపయోగకరమైన సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అర్హులకు అందుతున్నాయని అన్నారు. ప్రతి కార్యకర్త అర్హులను గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందేలాగా కృషి చేయాలని కోరారు. ఎంపి జీవీఎల్‌కి గాజువాక ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కో–ఆర్డినేటర్ రూపాకుల రవికుమార్, గరికిన పైడిరాజు వెంకటేష్ పేర్ల అప్పారావు మాధవి జిలకర్ర రమణ అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొని పేర్లను నమోదు చేసుకున్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం

### 24వార్డులో మూడు నూతన సామాజిక భవనాలు ప్రారంభోత్సవం చేసిన కె.కె రాజు

విశాఖపట్నం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 24వార్డులో కార్పొ రేటర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో రూ.45లక్షల 4వేలు వ్యయంతో నిర్మించిన మూడు సామాజిక భవనాలు ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి, రిబ్బను కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. నక్కవానిపాలెంలో రూ.15లక్షల 80వేల వ్యయంతో నూతనంగా నిర్మించిన సామాజిక భవనం ప్రారంభోత్సవం చేశారు. అనంతరం క్రాంతినగర్లో రూ.9లక్షల 80వేల వ్యయంతో నూతనంగా నిర్మించిన సామాజిక భవనం ప్రారంభోత్సవం, అలాగే పాత రేసపువానిపాలెం నందు రూ.19లక్షల 80వేల వ్యయంతో నూతనంగా నిర్మించిన సచివాలయం భవనం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో జెసీఎస్ మండల కన్వీనర్ మురళీక్రిష్ణ రెడ్డి, 24వార్డు నాయకులు, గ్రామ పెద్దలు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కాపులకు అభయ హస్తం

విశాఖపట్నం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చొరవతో భీమిలి నియోజకవర్గం పరిధిలో గల ఎండాడలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా కాపు సామాజిక భవనం నిర్మాణంకై శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా చేశారు. అవంతి పిలుపుతో భీమిలి శ్రేణులు కార్యక్రమానికి విచ్చేసిన ప్రజా ప్రతినిధులకి ఘనమైన సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక సాంప్రదాయ నృత్యాలు, గీతాలతో అలరించాయి. అనంతరం అర ఎకరంలో అంచనా విలువ 50 కోట్లతో నిర్మించబోయే కాపు సామాజిక భవనం కి వైవి సుబ్బారెడ్డి అవంతి వేద పండితులు మంత్రోచ్ఛారణ మధ్య భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఎన్నో ఏళ్ళ నుంచి కాపులు చాలాకాలం కల అయిన కాపు సామాజిక భవనం నిర్మాణం పట్టువదలని విక్రమార్కుడులా ముఖ్యమంత్రిని అడిగి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సామాజిక భవనం నిర్మాణం జరగడం చాలా సంతోషంగా ఉందని విశాఖ జిల్లా కాపు నేతలు అవంతికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ అడిగిన వెంటనే స్పందించి కాపు సామాజిక భవనం నిర్మాణంకై అర ఎకరం స్థలం కేటాయించిన ముఖ్యమంత్రి జగన్‌కి ధన్యవాదాలు తెలిపారు. మన జీవితం శాశ్వతం కాదు మనం ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం ఏదైనా మన పాలనతో అభివృద్ధి చేస్తే ఆ అభివృద్ధి శాశ్వతం అని, గతంలో నేను ఇప్పటి ప్రతిపక్షం పార్టీలో ఉన్నప్పుడు సం.కి ఒక నియోజకవర్గం అభివృద్ధికి కేవలం 4 కోట్లు నిధులు మంజూరు చేస్తే వైసిపి ప్రభుత్వం జగనన్న పాలనలో ఈ నాలుగున్నర ఏళ్ళలో ఒక వార్డులోనే సంక్షేమం అభివృద్ధి క్రింద 150 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని, మాటలతో కోటలు కట్టడం జగనన్న రాదు చేతలతో చేసి చూపించడమే ఆయనకు తెలిసిన పాలన ఆయన తోడ్పాటు తో భీమిలిని గతంలో కంటే ఇప్పుడు నేను ఎమ్మెల్యేగా చాలా అభివృద్ధి పథంలో నడపడం జరిగిందని, రాబోవు ఎన్నికల్లో భీమిలి ప్రజలు దీవెనలతో ముచ్చటగా మూడోసారి గెలిసి భీమిలిని మరింత అభివృద్ధిలో నడుపుతానని అడిగిన వెంటనే కాపు సామాజిక భవనం నిర్మాణంకి అర ఎకరం స్థలం కేటాయించిన ముఖ్యమంత్రి జగనన్నకు ధన్యవాదాలు తెలుపుతూ మాట్లాడారు. కార్యక్రమంను ఉద్దేశించి వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆలోచన ఎప్పుడూ ప్రజాహితమే అని, ఆయన పాలనలో ఎలాంటి వివక్ష గాని, ఏక పక్షం గాని, ఉండదని అన్ని వర్గాల వారి ఆర్థిక అభ్యున్నతి ఆయన పాలన లక్ష్యం అని, నా ఎస్సి నా ఎస్టి నా బిసి నా మైనారిటీ అంటూ వారికి అన్నింటా పెద్దపీట వేశారని, బిసి అంటే బ్యాక్ వర్డ్ కాస్ట్ కాదు బ్యాక్ బోన్ క్యాస్ట్ అనే నినాదంతో విశాఖ జిల్లా పరంగా చూసుకుంటే యాదవ్ లకు ఒక సామాజిక భవనం నిర్మాణంకై ఈరోజు కాపులకు ఓ సామాజిక భవనం నిర్మాణంకై శ్రీకారం చుట్టారని, అలాగే కాపులకు పదవుల్లో పెద్దపీట వేయడం కాక కాపునేస్తం పథకం కూడా ప్రవేశ పెట్టి కాపుల్లో పేద మధ్యతరగతి వారికి చేయూత అందించారని, బుడుగు బలహీనుల వర్గాల వారి కోసం పాటు పడిన కాపు మహానాయకుడు అయిన వంగవీటి రంగా లాంటి నాయకుడు మనలో ఒకరై ఉండటం మనమంతా గర్వించదగ్గ విషయం అని, ఆయన తరువాత కాపులు కోసం నిలబడిన ముద్రగడ్డ పద్మనాభం లాంటి నాయకుడని ఆయన కుటుంబంని వేధించి ఎన్నో అవమానాలు గురి చేసిన ఘనుడు చంద్రబాబు నాయుడైతే కాపులకు కాపు కాసే కాపునేనవుతా అని నిలబడిన గొప్ప నాయకుడు జగనన్న అని, ఈరోజు కాపు సామాజిక భవనం నిర్మాణం చేపట్టడం అది నా చేతులు మీదుగా ప్రారంభోత్సవం చేయడం చాలా సంతోషంగా ఉందని మనమంతా ఒకటే కుటుంబం లా కలిసి మెలిసి రాబోయే ఎన్నికల్లో జగనన్న ను ముఖ్యమంత్రిని చేయడం కోసం పాటు పడాలని పిలుపునిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ జీవిఎంసి మేయర్ గొలగాని హరి కుమారి, విశాఖ పార్లమెంటు సభ్యులు ఎంవివి సత్యనారాయణ, నార్త్ సమన్వయ కర్త కేకే రాజు, బొత్స ఝాన్సీ, ఉమ్మడి విశాఖ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ముత్తంశెట్టి శివ నందీష్ బాబు, కాపు నేతలు పాల్గొన్నారు.

## కాపు సామాజిక భవనం భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కె.కె రాజు

విశాఖపట్నం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త



ఎండాడలో జరిగిన కాపు సామాజిక భవనం భూమి పూజా కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు, ఉత్తరాంధ్ర రీజనల్ కో–ఆర్డినేటర్ వై.వి సుబ్బారెడ్డి, రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్, నగర మేయర్ హరివెంకట కుమారి, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు, విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ, విశాఖ పార్లమెంట్ ఇన్‌చార్జ్ బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాపు పెద్దలు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలసి విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుంది

### మునగపాక మండలంలో భువనేశ్వరి సుడిగాలి పర్యటన

అనకాపల్లి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

చంద్రబాబును అరెస్టు చేశారన్న వార్తను విని తట్టుకోలేక మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను గురువారం నారా భువనేశ్వరి పరామర్శించారు. మండలంలోని అరబుపాలెం, వాడ్రాపల్లి, గొల్లలపాలెం గ్రామాలలో ఆమె సుడిగాలి పర్యటన జరిపారు. బాధిత కుటుంబాలను ఓదార్చారు. ఎల్లవేళలా పార్టీ మీకు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. మీకు ఏ సమస్యలు ఉన్నా స్థానిక నాయకుల దృష్టికి తీసుకువస్తే వారు అండగా ఉంటారని అన్నారు. అరబుపాలెంలో బొడ్డేడ నాయుడు, వాడ్రాపల్లిలో ఉల్లూరి మంగయమ్మ, ఉల్లూరి అప్పలనరసమ్మ, గొల్లలపాలెంలో అప్పలనరసమ్మ కుటుంబాలను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు మూడు లక్షల రూపాయల చొప్పున చెక్ ను అందచేసారు. అనంతరం గొల్లలపాలెంలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. వైసీపీ ప్రభుత్వ అరాచకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని, ఇపుడు కష్టపడి పనిచేసినవారికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు కేసులకు భయపడకుండా ధైర్యంగా ప్రభుత్వానికి ఎదురొడ్డి నిలిచారని, అదే స్ఫూర్తితో పార్టీ శ్రేణులు ముందుకు కదలాలని అన్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బుద్ద నాగజగదీష్, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, నియోజకవర్గం ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రి సాయికృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు దాడి రత్నాకర్, భీమరశెట్టి శ్రీనివాసరావు, దాడి ముసలి నాయుడు, మళ్ల వరహా నర్సింగరావు శరగడం యోగి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### కష్టం మరిచి... కాసేపు పిల్లలతో సేదతీరిన భువనేశ్వరి

చంద్రబాబు అరెస్టు వార్తతో మృతి చెందిన బాధిత కుటుంబాలను గురువారం నారా భువనేశ్వరి సుడిగాలి పర్యటన చేసి ఆయా కుటుంబాలను పరామర్శించారు. అరబుపాలెం, వాడ్రాపల్లి, గొల్లలపాలెం గ్రామాలు పర్యటించి, సమావేశాల్లో పాల్గొన్నారు. అలసిన ఆమెను భాష్యం స్కూల్ బస్సులో ఉన్న పిల్లలు ఆమెను టాటా చెప్పారు. వారిని చూసి ముచ్చటపడిన భువనేశ్వరి స్కూల్ బస్ ఎక్కి వారితో పది నిమిషాలు గడిపారు. ఏం చదువుకున్నారు... నేను ఎవరో తెలుసా అని ప్రశ్నించారు. చంద్రబాబు అంకుల్ వైఫ్ మీరు అని పిల్లలు బదులివ్వడంతో వారిని ఎత్తుకుని ముద్దాడారు. వారందరికీ చాక్ లెట్స్ ఇచ్చి బస్ దిగారు.

## జగన్ ప్రభుత్వంలో నాలుగేళ్లలో రాష్ట్రానికి లక్ష కోట్లకు పైగా వాస్తవ పెట్టుబడులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

జగన్మోహన్ రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2019 నుంచి 2023 వరకు 1 లక్ష 3వేల కోట్ల వాస్తవ పెట్టుబడులు వచ్చినట్లు రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా గురువారం పలు అంశాలు వెల్లడించారు. గత చంద్రబాబు హయాంలో 2014 నుంచి 2018 వరకు రాష్ట్రానికి కేవలం రూ.32800 కోట్లు మాత్రమే వచ్చాయని అన్నారు. అయితే చంద్రబాబు రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టేందుకు పెట్టుబడుల విషయంలో గ్రాఫిక్స్ మాయాజాలం చేశారని అన్నారు. కేంద్ర వాణిజ్య శాఖ వెల్లడించిన గణాంకాలతో చంద్రబాబు బురిడీ మాటలు బట్టబయలయ్యాయని అన్నారు. రెండేళ్ల కరోనా కష్టకాలాన్ని సైతం అధిగమించి జగన్ సర్కార్ భారీ పెట్టుబడులు ఆకర్షించిందని అన్నారు. జగన్ ప్రభుత్వం 2022లో రూ.45217 కోట్లు పెట్టుబడులు తెచ్చి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు.

### ఆరోగ్య బీమాపై జీఎస్టీ తగ్గించాలి...

144 కోట్లకు పైగా ఉన్న భారతదేశ జనాభాలో కేవలం 40 శాతం మంది మాత్రమే ఆరోగ్య బీమా కలిగి ఉన్నారని, ఆరోగ్య బీమా పై విధించిన జీఎస్టీ 5 శాతానికి తగ్గిస్తే,. బీమా పొందే వారి సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం ఉందని విజయసాయిరెడ్డి అన్నారు.అయితే ఆరోగ్య బీమాపై 18శాతం జీఎస్టీ విధించడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు.

### ఈ దశాబ్దం చివరికి పేదరికం లేని భారత్ లక్ష్యం కావాలి...

దేశంలో పేదరికం గణనీయంగా తగ్గుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని విజయసాయిరెడ్డి అన్నారు. ఈ దశాబ్దం చివరికల్లా పేదరికం లేని భారత్ లక్ష్యం కావాలని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కట్టుగా పనిచేయాలని అన్నారు. ముఖ్యంగా దేశంలో ప్రతి కుటుంబం సొంత ఇల్లు కలిగి ఉండాలన్నారు. అలాగే ప్రజలు ఆదాయం పెంచే చర్యలు చేపట్టడం ద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ఈ దిశగా సత్ఫలితాలు సాధిస్తున్నాయని విజయసాయిరెడ్డి అన్నారు.

## ఇంటర్ హాల్ టిక్కెట్లు ఇవ్వడానికి వేధిస్తే కఠినచర్యలకు ఉత్తర్వులు

జగదాంబ, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త



ఇంటర్ చదువుతున్న విద్యార్థుల ఫీజులు, బకాయిలు,హాజరు సరిపడలేదన్న సాకుతో రాష్ట్రంలోని ఏ ఒక్క ఇంటర్మీడియేట్ విద్యార్థికైనా హాల్ టిక్కెట్ నిరాకరించినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌దృష్టికొచ్చినా సంబంధిత కార్పొరేట్, ప్రైవేట్‌కళాశాల గుర్తింపురద్దుతో పాటు ఆయా యాజమాన్యాలపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదుచేసేలా అన్ని జిల్లాల ఇంటర్మీడియేట్ అధికారులకు సిఫార్సులు చేసేందుకు కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో సిద్దంగా ఉన్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాల హక్కుల పరిరక్షణకమిషన్ (ఎస్సీపిసిఆర్) సభ్యులు గొండుసీతారాం అన్నారు.బుధవారం ఆయన మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా ఈ ఏడాది ఇటర్మీడియేట్ బోర్డ్ ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా నేరుగా హాల్ టిక్కెట్లు జారీ ప్రక్రియ ప్రారంభించిందని దీనిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గుర్తెరిగి ఈ వెబ్సైట్ ద్వారా హాల్ టిక్కెట్‌లు పొందే వెసులుబాటు కల్పించిందన్నారు. కళాశాలల యాజమాన్యాలు వేధింపులకు గురిచేస్తున్నట్టు ఫిర్యాదులుంటే ఎపిఎస్సీపిసిఆర్ 2018 అట్‌దిరేటాఫ్ జిమెయిల్.కామ్ మెయిల్‌కు పంపిస్తే చర్యలకు ఉపక్రమిస్తామని డా.గొండుసీతారామ్ తెలిపారు.

## 2న ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి పర్యటన

**రావణాపల్లి,మంప సచివాలయభవనాలు,మంప ఆర్‌బికె ప్రారంభం**

కొయ్యూరు, ఫిబ్రవరి29, ప్రభాతవార్త



మార్చి2న శనివారం పాడేరుఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి మండలంలో పర్యటించ నున్నట్లు ఎంపిడిఓ. లాలంనీతయ్య గురువారం ఒకప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం రావణాపల్లి నూతన గ్రామసచివాలయ భవనాన్ని ప్రారంభించనున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆటుపై మండలంలోని మంపలోని నూతన గ్రామసచివాలయ భవనంతోపాటు, రైతుభరో సాకేంద్ర భవనాన్ని ప్రారంభించనున్నట్లు ఎంపిడిఓ లాలంనీతయ్య వివరించారు. ఈ అధికార కార్యక్రమాలకు మండలంలోని అన్నిశాఖల అధికారులు, సిబ్బంది, అలాగే మండలప్రజాప్రతినిధులు హాజరవుతున్నట్లు ఎంపిడిఓ ఈ ప్రకటనలో తెలిపారు.

## రేవళ్ల 'శాంతిదుర్గమ్మ' 15వ జాతరమహోత్సవాలు

**మార్చి6నుండి 8వరకు నిర్వహించేందుకు భారీఏర్పాట్లు**

కొయ్యూరు, ఫిబ్రవరి29, ప్రభాతవార్త



మార్చి6నుండి 8వరకు మండలంలోని రేవళ్లలోని శ్రీశ్రీశ్రీ శాంతిదుర్గమ్మ ఆలయ 15వ జాతరమహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ,ఉత్సవకమిటీ సభ్యులు, గ్రామపెద్దలు భారీఏర్పాట్లు చేస్తున్నారు. ఈమేరకు మండలంలోనేకాక చుట్టుప్రక్కల ప్రాంతాల్లో కరపత్రాల ద్వారా ముమ్మరప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఈ మూడురోజులపాటు ఆలయంవద్ద ప్రత్యేకపూజలు నిర్వహించడంతోపాటు 7న సాయంత్రం ఎం.మాకవరం లక్ష్మీగణపతి భజనబృందం వారిచే భజనకార్యక్రమం, అలాగే ఆదేరోజు రాత్రి 8గంటలనుండి విశాఖపట్నంవారిచే శ్రీమల్లేశ్వర ఆర్కెస్ట్రా ప్రదర్శించనున్నట్లు తెలిపారు. 8న ఉదయంనుండి ప్రత్యేకపూజలు నిర్వహించి, మధ్యాహ్నం 12గంటలనుండి నర్సీపట్నం అన్నదాత లావణ్యఫైనాన్స్ వారిచే భారీఅన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఉత్సవకమిటీ సభ్యులు వివరించారు. ఈ జాతరమహోత్సవాలకు భక్తులు పెద్దఎత్తున వచ్చిపాల్గొని విజయవంతం చేయాలని ఆలయపూజారి మూలపర్తిసూరిబాబు, గురువు బందారు పెదసోములు, గ్రామపెద్దలు కొండపల్లివీరయ్యదు, సర్పంచ్ జలుమూరి వెంకటలక్ష్మి, మాజీసర్పంచ్ వమ్మవల్లికొండమ్మ, ఉపసర్పంచ్ జన్నినాగేంద్ర, గ్రామదేవతపూజారి అద్దేపల్లినూకరాజు, పెద్దలు బూరుగులవకులు, సాగిరెడ్డివెంకటేశ్వర్లు, మరువాడరాంబాబు, మరువాడకుశలు, లువ్వావెంకటేశ్వర్లు, కవిలిసూరిబాబు, వమ్మవల్లిగణేష్, మొండూరిసత్యనారాయణ, జి.రవికుమార్ తదితరులు కోరుతున్నారు.

## అంగన్వాడికేంద్రానికి సామాగ్రి అందజేత

కొయ్యూరు, ఫిబ్రవరి29, ప్రభాతవార్త



మండలంలోని ఎం.మాకవరం అంగన్వాడీ కేంద్రానికి అందించే నిమిత్తం ప్రభుత్వం సరఫరాచేసిన సామాగ్రిని గురువారం గ్రామపెద్దల చేతులమీదుగా కేంద్రానికి అందించారు. పిల్లలకు కుర్చీలు, టేబుల్స్, ఫ్యాన్, మినరల్‌వాటర్ సామాగ్రి, మరియు పిల్లల ఆటసామాగ్రిని సర్పంచ్ కోడాచింతల్లి, వార్డుసభ్యులు కాళ్లదిలీప్, గ్రామపెద్దలు జీలుగు అచ్చిరాజు, పొడుగుసూరిబాబు తదితరులు అంగన్వాడికార్యకర్త ఎం.పాపాయమ్మ సమక్షంలో ప్రారం భించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామపెద్దలు మాట్లాడుతూ-అంగనవాడి కేంద్రాల ద్వారా ప్రభు త్వం అందిస్తున్న వివిధ సేవలను గ్రామంలోని అర్హులైనవారంతా సద్వినియోపర్చుకోవాలని కోరారు.

## ఆదర్శగ్రామపంచాయితీగా తీర్చిదిద్దుతా..!

**డ్రైనేజీపూడికతీత పనులు ప్రారంభించిన రాజేంద్రపాలెంసర్పంచ్ సింహాచలం**

కొయ్యూరు, ఫిబ్రవరి29, ప్రభాతవార్త



మండలకేంద్రమైన రాజేంద్రపాలెం గ్రామ పంచాయితీని ఆదర్శపంచాయితీగా తీర్చిదిద్ద డానికి తనవంతు కృషిచేస్తున్నట్లు సర్పంచ్ పీటాసింహాచలం అన్నారు. కేంద్రప్రభుత్వ నిధులతో గురువారం పంచాయితీలోని పలువీధుల్లో డ్రైనేజీల పూడికతీత పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ-నిధులలేమితో పంచాయితీలో కొన్ని అభివృద్ధికార్యక్రమాల అమలు, పారిశుధ్యపనుల అమలులో కొంతజాప్యం జరిగినప్పటికీ ఉన్ననిధులను సద్వినియోపర్చుకుని పంచాయితీపరిధిలోని అన్నిగ్రామాల్లో అవసరమైన అభివృద్ధిపనులు చేయడంలోనూ, పారిశుధ్యపరిరక్షణ పనులు చేపట్టడంలోనూ వెనకాడేదిలేదన్నారు.ఈకార్యక్రమంలో గ్రామస్థులు కాకరచిన్నారావు, సవిర్లసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం

**కూనవరం కళాశాలలో పరీక్షలకు హాజరుకానున్న 524 మంది విద్యార్థులు**



కూనవరం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

నేటి నుండి ( మార్చి 1 నుండి 19 వరకు ) ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్‌లో ఐదు కళాశాలలకు చెందిన 524 మందది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఈ పరీక్షా కేంద్రం నందు ఎటపాక కెజిబివి జూనియర్ కళాశాల, నెల్లిపాక గవర్నమెంట్ జూనియర్ కళాశాల, కోతలగుట్ట ఎపిటిడబ్ల్యూఆర్‌సి, కెజిబివి కోతులగుట్ట కళాశాల, కూనవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు. మొదటి సంవత్సరం ఇంటర్ విద్యార్థులు 252 మంది, ద్వితీయ సంవత్సరం ఇంటర్ విద్యార్థులు 181 మంది, సప్లమెంటరీ విద్యార్థులు 91 మంది ఈ సెంటర్‌లో పరీక్షలు వ్రాయనున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు అధికారులు వివరించారు.

## మహాశివరాత్రికి సిద్ధమౌతున్న శ్రీవారాహి మధుకేశ్వరస్వామి



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం గడుఓకుర్తి పంచాయతీ గొబ్బిలమడుగు గ్రామ కొండప్రాంతంలో వెలసిన శ్రీవారాహి మధుకేశ్వరస్వామి ఆలయాన్ని అలంకారంతో మహాశివరాత్రి పూజలకు గ్రామస్థులు సిద్ధం చేస్తున్నారని సర్పంచ్ సవిరాల చంద్రుడు తెలిపారు. పురాతన ఆలయమైన వారాహి మధుకేశ్వరస్వామి ఆలయాన్ని రెండేళ్ళ క్రితం రాజమహేంద్రవరం వనవాసీ ధర్మరక్షా సమితి వారి ఆద్వర్యంలో వాసా పౌండేషన్ (యు.ఎస్.ఏ)కు చెందిన డా.ప్రకాష్ వాసా, మితాలీ సహాకారంతో ఆలయాన్ని నిర్మించారు. ఆలయంలో గల మధుకేశ్వరస్వామికి గిరిజన పూజారి చలుమర్తి స్వామి నిత్యపూజలను చేస్తున్నారు. ఆలయం ప్రక్కనే అన్ని కాలాల్లో ప్రవహించే వాగు ఉంది.చుట్టూ కొండప్రాంతం, ప్రశాంత వాతావరణంలో కొలువుదీరిన శ్రీవారాహి మధుకేశ్వర



స్వామిని సుదూర ప్రాంతాలు నుండి భక్తులు తరలివచ్చి పూజలను చేస్తారు. జెడ్డంగి గ్రామ 516 ఈ జాతీయ రహదారి నుండి కేవలం ఐదు కిలోమీటర్లు దూరంలో ఈఆలయం ఉంది. ఆలయం వద్దకువెళ్ళడానికి బిటి రహదారి సౌకర్యం కూడా కలదు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు, ఉపసర్పంచ్ పొత్తూరి రమాదేవి, మాజీసర్పంచ్ చలుమ ర్తి నాగేశ్వరరావు, వార్డుమెంబరు పొత్తూరి బేబీకుమారి, బూసరి రాంబాబు, చలుమర్తి రమేష్‌బాబు, పొత్తూరి నాగరాజు, బూసరి పెంటమ్మ, నాని, నాగేంద్ర, పొత్తూరి బుజ్జిబాబు, గోరా బాలరాజు, గొబ్బిలమడుగు గ్రామస్థులు పాల్గొన్నారు.

## భారతీయ కళలతోనే సాంస్కృతిక వైభవం:

జగదాంబ, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

భారతీయ కళలతోనే సాంస్కృతిర వైభవం ఉట్టిపడుతుందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్ పేర్కొన్నారు. గురువారం ద్వారకానగర్ పద్మశాలి భవన్‌లో శ్రీనటరాజ నృత్యనికేతన్ వ్యవస్థాపకులు , నాట్య గురువు నటరాజపరమేశ్వరన్ ఆధ్వర్యంలో విద్యార్థులతచే ఘనంగా గజ్జపూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ కళలతో సాంప్రదాయ, సాంస్కృతిక కళగా విరాజిల్లుతున్న నృత్యాన్ని ఎవరైతే గురుముఖంగా భక్తిశ్రద్దలతో నేర్చుకుంటారో వారు అత్యున్నతమైన కళాకారులుగా రాణిస్తారని పేర్కొన్నారు. విద్యార్థులచేత గజ్జపూజ నిర్వహింపచేసిన నాట్యగురువు నటరాజ పరమేశ్వరుణ్ని అభినం దించారు.అతిధులుగా వెంకటేష్, ప్రత్యేక ఆహ్వానితులుగా కె.సన్యాసిరావు, టి.వెంకటేశ్వరరావు, కె.వెంక టేశ్వ ర్లు విశిష్టఅతిదులుగా డాక్టర్ బిఎస్ కళ్యాణి, వి.కృష్ణమోహన్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాప్రాంత ఉద్యోగాలు మాకు ఇవ్వండి

**4న ఛలో పాడేరు కలెక్టరేట్‌కు తరలిరండి : గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు రామారావు పిలుపు**



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా అన్ని ఉద్యోగాలు భర్తీలో ఆదివాసీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు, రాజవొమ్మంగి మండలంలోదొడ్డి పంచాయతీ సర్పంచ్ లోతా రామారావు ఆరోపించారు. మాప్రాంత ఉద్యోగాలు మాకు ఇవ్వాలంటూ వచ్చే నెల 4తేదీన ఛలో పాడేరు కలెక్టరేట్ అందరూ తరలిరావాలని రామారావు పిలుపు నిచ్చారు. జీవో నెంబరు 3 ద్వారా నూరుశాతం ఉద్యోగాలు 19 శాఖల్లో 32 రకాల పోస్టులు గత 30సం. నుండి స్థానిక ఆదివాసీ నిరుద్యోగులతో భర్తీ చేసేవారన్నారు. ఆదివాసీ ప్రత్యేక డియస్సీని ప్రకటించాలని రామారావు డిమాండ్ చేస్తున్నారు. జిఒ నెంబరు 3ని పునరుద్దరణ చేసి చట్టబద్దత కల్పించాలని రామారావు తెలిపారు.

## మారేడుబాక అంగన్‌వాడీ కేంద్రానికి నూతన వర్కరుని నియమించాలని సమావేశం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం మారేడుబాక గ్రామ అంగన్‌వాడీ వర్కరు ఆరోగ్య పరిస్థితి బాగోలేక విధులకు హాజరు కావడం లేని కారణంగానూతన అంగన్‌వాడీ వర్కరుని నియమించాలని సర్పంచ్, గ్రామస్తులు, తల్లులు ఐసిడియస్ అధికారులను కోరుతూ సిడిపిఓ దేవమణికి అర్జీని ఇచ్చారు.గురువారం మారేడుబాకలో సర్పంచ్ తొంటా ఆదిరాజు అధ్యక్షతన గ్రామస్తులు, తల్లులు సిడిపిఓ సమావేశాన్ని నిర్వహించారు. మారేడుబాక గ్రామానికి చెందిన చిట్టోజు బుల్లమ్మ ఇప్పటివరకూ అంగన్‌వాడీ వర్కరుగా పనిచేసారని, ఆమె ఆరోగ్య పరిస్థితి రీత్యా నూతన వర్కరుని నియమించిపోషకాహారం అందేలా చూడాలని ఆర్జీలో కోరినట్లు సర్పంచ్ ఆదిరాజు అన్నారు. ఉన్నతస్థాయి అధికారులకు సమస్యను తెలుపుతామని తాత్కాలికంగా ప్రస్తుత వర్కరు బుల్లమ్మకు సహాయంగా మంగంపాడు గ్రామ మినీ అంగన్‌వాడీ వర్కరు టి.సూర్యకాంతంకు సిడిపిఓ సూచించారు. ఈఅంగన్‌వాడీ కేంద్రంలోగర్భవతులు, బాలింతలు తొమ్మిది మంది, 6నెలలు నుండి 3సం.లోపు చిన్నారులు 18 మంది, 3సం.నుండి 6సం.లోపు వారు 10 మందికి పోషకాహారాన్ని పొందుతున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తొంటా ఆదిరాజు. సిడిపిఓ యల్.దేవమణి, సూపర్‌వైజర్ నాగజ్యోతిలక్ష్మి, పంచా యతీ కార్యదర్శి విష్ణుమూర్తి, మంపా నరసింహ, తల్లులు, గ్రామస్తులు, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## టెండరు దశకు చేరిన జెడ్డంగిలో జిసిసి పెట్రోల్ బంకు పనులు : జిసిసి డియం పార్వతీశం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి 516 ఈ జాతీయ రహదారి ప్రక్కన నిర్మించనున్న జిసిసి పెట్రోల్ బంకు నిర్మాణానికి టెండరు దశకు చేరిందని రంపచోడవరం జిసిసి డియం పార్వతీశం అన్నారు. జాతీయ రహదారి శాఖ అధికారుల అనుమతులు, ఐఓసి వారితో అగ్రిమెంట్ జరిగిందన్నారు.ఐఓసి వారు టెండరు ప్రకటన ఒక్కటే మిగిలిందన్నారు. రూ.2.50 కోట్లు వ్యయంతో పెట్రోల్ బంక్ నిర్మిం చవచ్చునని అంచనాగా డియం పార్వతీశం వెల్లడించారు. జెడ్డంగిలో జిసిసి సూపర్‌బజారుని కూడా నిర్మించనున్నట్లు తెలిపారు. మేనేజర్ విజయలక్ష్మి,అక్కౌండెంట్ గౌరమ్మ, జూని యర్ అసిస్టెంట్ దళే మాతయ్యమ్మ, గోడౌన్ సూపరిండెంట్ రౌతు శ్రీనివాసరావు, వీరభద్రరావు పాల్గొన్నారు.

## ఎం.నగరంలో మంచినీటి చోరి అరికట్టి -తాగునీరు అందించండి

మాకవరపాలెం ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



మండలంలోని మల్లవరం నగరంలో తాగునీరు వృదా చేస్తున్నవారిపై చర్యతీసుకొని ప్రజలకు దాహార్తిని తీర్చాలని జనసేన అధ్వర్యంలో అధికారులకు ఫిర్యాధు చేసారు .ఈమేరకు బుదవారం మండల పరిషత్ కార్యాల యంలో ఇన్‌చార్జి ఎంపిడిఓ సీతామహాలక్ష్మికి వారుయ ఫిర్యాధు చేసారు. ఎం.నగరం గ్రామంలో 10రోజుల నుంచి మంచినీటి కుళాయిలు రాకపోవడంతో నానాఅవస్థలు పడుతున న్నట్లు గ్రామస్తులు అవేదన వ్యక్తపరిచారు. గ్రామంలో కొంతమంది వ్యక్తులు కొళాయిలకు మోటార్లు అమర్చి మంచినీటికి ట్యాంక్‌ల్లో నిల్వఉంచుతున్నట్లు తెలిపారు. కావాలనూ కొందరు మంచినీటి కుళాయి పైపులను కట్‌చేసి నీరు దిగువ నివాసాలకు రాకుండా చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే వేసవి వస్తున న్న తరుణంలో ప్రజలు తాగునీరు కోసం మరిన్ని కష్టాలు పడవలసి వస్తుందని గ్రామస్తులు ఫిర్యాధు చేసారు.కార్యక్రమంలో గ్రామీణ మంచినీటి సరఫరా విభాగంగా ఇంజనీర్ శివకుమార్ ఎం.నగరం గ్రామస్తులు జనసేన నాయకులు అద్దేపల్లి గణేష్ మారిశెట్టి రాజా రమణ నమ్మికొండలరావు సూరికళ్యాణం తదితరులు పాల్గోన్నారు.

## వీరపురాజుపేటలో అభయాంజనేయ అలయానికి భూమిపూజ

మాకవరపాలెం ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



ముసిడిపాలెం శివారు బుచ్చన్నపాలెం సమీప వీరపురాజుపేట(గొల్లలపాలెం)లో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయస్వామి అలయ నిర్మాణం ప్రారంభించారు. ఈమేరకు బుదవారం వీరపురాజుపేటలో అంజనే య గుడి నిర్మాణానికి సంబం దించి భూమి పూజచేసారు. గ్రామస్తులు ఔత్సా హుకుల సహకారంతో అభయాంజనేయ అలయ నిర్మాణం చేసేందుకు గ్రామస్తులు నిర్ణయించినట్లు నిర్వహుకులు తెలిపారు.బుదవారం జరిగిన భూమిపూజ కార్యక్రమంలో మండల తెలుగుమహిళా నాయకురాలు రుత్తల రమణమ్మ పాపయ్యపాలెం టిడిపి నాయకులు తాతబాబు వబ్బల రెడ్డి శివలింగం వీరపురాజుపేట గ్రామానికి చెందిన ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

## తాళ్ళపాలెంలో ప్యామిలీ డాక్టరు కార్యక్రమం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం లాగరాయి పిహెచ్‌సి పరిధిలో గల తాళ్ళపాలెంలో గురువారం ప్యామిలీ డాక్టరు కార్యక్రమంజరిగింది. 35 మందికి యం. యల్.హెచ్.పి వైద్యపరీక్షలను చేసి మం దులను ఇచ్చారు.ఈకార్యక్రమంలో సిహెచ్‌ఓ దైవకృ పాచార్యులు, యం.యల్.హెచ్.పి.బాగ్యలక్ష్మి, 104 డిఇఓ శ్రీని వాస్, ఎఎన్ఎమ్ కె.వెంకటలక్ష్మి, హెల్త్‌అసిస్టెంట్ రామిరెడ్డి, ఆశవర్కర్లు దేవి, బేబీలలిత, ఆదిలక్ష్మి, శాంతకుమారి, అంగన్‌వాడీ వర్కరు వరలక్ష్మి, 104 పైలెట్ శివకనకరాజు పాల్గొన్నారు. శుక్రవారం రాజవొ మ్మంగి పిహెచ్‌సి పరిధిలో గల అప్పలరాజుపేట గ్రామంలో ప్యామిలీ డాక్టరు కార్యక్రమం జరుగనుంది.

## ఉపాధి హామీ పథకం-వ్యవసాయానికి అనుసంధానం చేయాలి



మాకవరపాలెం ఫిబ్రవరి 29 ప్రభాతవార్త

గ్రామీణాభివృద్ధితో రైతులకు మేలు చేసే ఉపాదిహామీ పథకం వ్యవసాయంలో పూర్తిస్థా యిలో అనుసందానం అయితే పంటల్లో రైతులకు మంచి చేయూత కలుగుతుందని ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ అభిప్రాయ పడ్డారు. ఈమేరకు బుదవారం మండల పరిషత్ కార్యాలయం సముదాయంలో ఎన్ఆర్ఇజిఎస్ సామాజిక తనిఖీ ప్రజావేదిక జరిగింది. ఎంపిపి అధ్యక్షతన జరిగిన సభలో అయన ఉపాధి పథకం వలన గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతున్న విషయంమై అయన మాట్లాడారు. దీనిలో భాగంగా వ్యవసాయానికి ఈపథకం అనుపంధానం చేసినట్లయితే రైతులు ఎంతో మేలు జరిగిన పంటలకు లాభదాయకంగా మారుతాయయన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామాలు వారిగా సామాజిక తనిఖీలో భాగంగా సామాజిక బృందం సభ్యులు ఉపాది పనుల్లో జరిగిన తీరు దానివలన నిధులు మంజూరు చేసిన విధానం లోపాలుపై సభలో నివేదిక చదివి వినిపించారు. గ్రామాల్లో జరిగిన పలు అభివృద్ది పనుల్లో చిన్నపాటి లోపాలు మినహా ఉపాది పథకంలో జరిగిన పనులు సంతృప్తి కరం గానే ఉన్నట్లు అధికారులు భావించారు.మండలంలోని అన్ని గ్రామాల్లో ఎస్ఆర్‌పి రామారావు అధ్వర్య ంలో సామాజిక తనిఖీ బృందం సభ్యులు 2023-24 సంవత్సరంలో జరిగిన వివిద పలునులపై క్షుణంగా పరిశీలించి నివేదిక తయారు చేసినట్లు అయన తెలిపారు.16వ సామాజిక తనిఖీ భాగంగా ఈరోజు జరిగిన సభకు అడిషినల్ పిడి రోజారాణి పిడిఎం (ఫింఛను) వెంకటరమణ ఇఒపిఆర్‌డి సీతామ హాలక్ష్మి ఎపిఓ వరలక్ష్మి ఇంజనీరింగ్ అధికారి బాలాజీ ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది పాల్గోన్నారు.

## డా.మణిభూషణ్‌కు నేపాల్ గాంధీ నోబెల్‌పీస్-2024 అవార్డు



జగదాంబ, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

నగరానికి చెందిన ప్రముఖ దర్శకుడు జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ మణిభూషణ్‌కు నేపాల్ గాంధీ నోబెల్‌పీస్-2024 అవార్డు దక్కింది. దీంతో ఆయన కీర్తికిరీటంలో మరో కలికితురాయి చేరింది. మణిభూషణ్ నిస్వార్థ, నిరాడంబర సేవలనుగుర్తిస్తూ ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ గాంధీపీస్ ఫౌండేషన్ నేపాల ; సంస్థ ఫౌండర్ డాక్టర్ శ్రీలాల్‌రాణా స్థానిక యూనివర్సిటీలో ఉన్న ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్మెంట్‌వారి సమావేశ మందిరంలో ముఖ్యఅతిధి బీరేంద్రసింగ్, రీజినల్ డైరెక్టర్, సోర్ ఫౌండేషన్ ఫౌండర్ సతీష్ సమక్షంలో ఉత్తమ సేవలందించిన సౌత్ ఇండియా రీజియన్ ప్రముఖులకు గాంధీనోబెల్‌పీస్ అవార్డు-2024ను ఇచ్చి ఘనంగా సత్కరించారు.

## విమానాశ్రమంలో ఎస్ కాల్మ్ లాంచ్ ప్రారంభం

ఆరిలోవ, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రంలో మరో అత్యాధునిక,అద్భుతమైన లాంచ్ని ఎస్ కాల్మ్ ప్రారంభించారని ఈ విమానాశ్రమంలో డొమెస్టిక్ డిపార్చర్స్, లెవెల్ ఈ దగ్గర వుంటుందని సంస్థ సీఈవో వికాస్ శర్మ తెలిపారు.సందర్శకులు, ప్రయాణీకుల కోసం,అందరూ ఊహించిన దానికంటే సౌకర్యవంతంగా టాప్-టైర్ సౌకర్యాలతో రౌండ్ ది క్లాక్ సేవలను అందించేందుకు సిద్ధంగా వుందన్నారు.ప్రతీఒక్క ప్రయాణికుని విభిన్న అవసరాలను ఈ లాంజ్ను తీరుస్తుందన్నారు. ప్రయాణి కులను వారి ప్రయాణంలో వారు రోజువారీ కార్యాలయ వ్యవహారాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేసుకోవచ్చునని, ఇందుకోసం ఇక్కడ ప్రైవేట్ మీటింగ్ రూమ్స్ అందుబాటులో వుంటాయన్నారు.

## 'లైంగిక వేధింపులు ఆపండి' పోస్టర్ ఆవిష్కరణ

జగదాంబ, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త




బాల వికాస ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాలికలపై లైంగిక వేధింపులు ఆపండనే నినాదంతో రూపొందించిన పోస్టర్‌ను రాంనగర్ ప్రాంగణంలో గల మానవ హక్కుల కార్యాలయ ఆవరణలో గురువారం ఉదయం మంత్రిశా య్మప్రసాద్, బాలవికాస స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రకాశరావు మాట్లాడుతూ 2009 నుండి ప్రతి ఏడాది మార్చి 4న అంతర్జాతీయ లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా పోరాడే రోజుగా పాటిస్తున్నారు. మహిళలు, బాలికలు అత్యధికంగా ఎదుర్కొంటున్న వేధింపుల గురించి అందరి దృష్టిని ఆకట్టుకోవడంకోసం మార్చి 4వ తేదీని పాటిస్తున్నామన్నారు. ఈ అంశాని న్ని ప్రధానమంత్రి దృష్టికి తీసుకువచ్చి ప్రల్లో అవగాహన కలిగించే నేపథ్యంలో ఈ పోస్టర్‌ను ఆవిష్కరించినట్లు తెలిపారు.మార్చి4న నగరంలోని వివిధ ప్రాంతాల్లో అవగాహన కల్పించే సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ బాబ్జి, నారిమణీ..నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శాంసంగ్ గెలాక్సీ ఎ15 5జి కొత్త మెమరీ వేరియంట్

జగదాంబ, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

భారతదేశంపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, ఈరోజు కొత్త స్టోరేజ్ వేరియంట్, 6జిబిప్లస్ 128జిబి శాంసగ్‌గెలాక్సీ ఎ15 5జిని ఆకర్షణీయమైన దర రూ.16499కి విడుదల చేస్తున్నట్టు ప్రకటించింది. కొత్త స్టోరేజ్ వేరియంట్ జోడింపు శాంసంగ్ గెలాక్సీ ఎ15 5జిని కొనుగోలు చేయాలని చూస్తున్న వినియోగదారులకు మరిన్ని ఎంపిక అవకాశాలను అందిస్తుందని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. ఈ స్మార్ట్‌ఫోన్ ప్రస్తుతం 8జిబి ప్లస్ 256 జిబి, 8జిబి ప్లస్ 128 జిబి స్టోరేజ్ వేరియంట్‌లలో అందుబాటులో ఉందన్నారు. ఇది బ్లూ బ్లాక్, బ్లూ లైట్ బ్లూ అనే మూడు ఆహ్లాదకరమైన రంగులలో వస్తుంది. కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ ప్రకారం 2023లో భారతదేశంలో అత్య దిక విక్రయాలు జరుపుకున్న 5జి స్మార్ట్‌ఫోన్ శాంసంగ్ గెలాక్సీ ఎ14 5జి యొక్క వారసుడు, శాంసంగ్ గెలాక్సీ ఎ15 5జీ.సరసమైన ధరకు పరివర్తనాత్మక ఆవిష్కరణలను అందించడంలో శాంసంగ్ యొక్క పరాక్రమాన్ని ఇది ఉదహరిస్తుందన్నారు.ఇది భారతదేశంలోని మిలియన్లమంది వినియోగదారుల యొక్క మొదటి ఎంపికగా నిలిచిందన్నారు.గెలాక్సీ యొక్క సిగ్నేచర్ డిజైన్ ఫిలాసఫీని ప్రదర్శిస్తుందన్నారు.


**బ్యాంక్ ఆఫ్ బరోడా** (बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda)
మహారాణిపేట బ్రాంచ్
డోర్ నెం.13-26-2, అపరూప ఆర్కేడ్, మహారాణిపేట, విశాఖపట్నం-530020
ఫోన్ : 0891-2706218, ఇ-మెయిల్ : vjvish@bankofbaroda.com

**ఋణగ్రహీత కొరకు నోటీసు**
(SARFAESI ACT, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్(2) క్రింద)

ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ పూజిత పవర్‌లూమ్ ఇండస్ట్రీ, ప్రొప్రయిటర్ : శ్రీమతి తురుబిల్లి దేవుడమ్మ, భర్త. తురుబిల్లి నరసింగ రావు, సర్వే నెం.95-3-4, కంటకపల్లి గ్రామం, కొత్తవలస మండలం, విజయనగరం-535183. 2) శ్రీమతి తురుబిల్లి దేవుడమ్మ, భర్త. తురుబిల్లి నరసింగరావు, సర్వే నెం.95-3-4, కంటకపల్లి గ్రామం, కొత్తవలస మండలం, విజయనగరం-535183. హామీదారులు : 1) శ్రీ తురుబిల్లి నరసింగ రావు, తండ్రి. టి. రాము నాయుడు, డి.నెం.1-88, కంటకపల్లి, కొత్తవలస, విశాఖపట్నం-535240. 2) ప్రాతినిధ్యం వహిస్తున్నవారు చట్టరీత్యా వారసులు శ్రీ తురుబిల్లి వెంకట రమణ (లేటు) : 1) శ్రీమతి తురుబిల్లి రమణమ్మ, భర్త. (లేటు) తురుబిల్లి వెంకట రమణ, ఇంటి నెం.1-212-4/3, హస్మి నగర్, అలివేలుమంగమ్మ గుడి దగ్గర, పెందుర్తి, విశాఖపట్నం-530051. 2) శ్రీ తురుబిల్లి ఉదయ భాను, తండ్రి. (లేటు) తురుబిల్లి వెంకట రమణ, ఇంటి నెం.1-212-4/3, హస్మి నగర్, అలివేలుమంగమ్మ గుడి దగ్గర, పెందుర్తి, విశాఖపట్నం-530051.

విషయము : మా బ్యాంక్ ఆఫ్ బరోడా, మా మహారాణిపేట బ్రాంచ్ విశాఖపట్నం నుండి మంజూరు చేయబడిన 1) ఖాతా నెం.75550500000006, 2) ఖాతా నెం.75550600000997, 3) ఖాతా నెం.75550600002261.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-3 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిష్టర్ పోస్ట్ ద్వారా తేది.17.02.2024 న మీకు తిరుగు రశీదులతో కూడిన డిమాండ్ నోటీసు మీచే పొందుపరచబడిన చిరునామాకు జారీచేయడమైనది. మీరు చిరునామాలో లేనందున తపాల శాఖ వారిచే బ్రాంచికు తిరుగు వచ్చినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది. మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ తేది.29.01.2024 నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్.పి.ఎ) పరిగణించబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు బకాయి మొత్తము రూ.66,98,352.08 పై ప్లస్ జమకూడని వడ్డీ రూ.99,506.73 పై ప్లస్ వర్తించని వడ్డీ రూ.1,02,625.70 పై ప్లస్ తేది.11.02.2024 నుండి వర్తించని వడ్డీతో పాటు చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలతో మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకుపైన పేరా 1లో పేర్కొన్న విధంగా బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకము, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) ద్వారా బదిలీ చేయుట నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు**

ప్రాథమిక ఆస్తి : విజయనగరం-535183, కొత్తవలస మండలం, కంటకపల్లి గ్రామం, సర్వే నెం.95-3-4 వద్ద గల స్టాక్ మరియు పుస్తక ఋణములు మరియు ప్లాంటు మరియు మిషనరీ తనఖా ఉంచబడినవి.

తనఖా ఆస్తి : ఆస్తి నెం.1 : విజయనగరం జిల్లా, కొత్తవలస మండలం, కంటకపాలెం గ్రామం వద్ద గల సర్వే నెం.95-3-ఎ ప్రకారం ఎకరా 0.40 సెంట్లు లేదా 1936 చ॥గ॥లు విస్తీర్ణంలోని భూమి మరియు ఇప్పటికే ఉన్న లేదా నిర్మించిన భవనం. హద్దులు : ఉత్తరం : టి. నరసింగ రావు యొక్క తడి భూమి, దక్షిణం : చక్కా ప్రసాద్ మరియు ఇతరుల యొక్క తడి భూమి, తూర్పు : రోడ్డు, పడమర : టి. నరసింగ రావు యొక్క తడి భూమి.

ఆస్తి నెం.2 : విజయనగరం జిల్లా, కొత్తవలస మండలం, కంటకపాలెం గ్రామం, సర్వే నెం. 95-7 వద్ద గల ఎకరా 0.51 సెంట్లు లేదా 2468.40 చ॥గ॥లు విస్తీర్ణంలోని భూమి మరియు ఇప్పటికే ఉన్న లేదా నిర్మించిన భవనం. హద్దులు : తూర్పు : టి. నరసింగ రావు యొక్క తడి భూమి, దక్షిణం : చక్కా ప్రసాద్ మరియు ఇతరుల యొక్క తడి భూమి, ఉత్తరం : రోడ్డు, పడమర : టి. వెంకట రమణ, మదీన సన్యాసి రావు యొక్క తడి భూమి.

తేది : 17.02.2024
ప్రదేశం : విశాఖపట్నం
సం/-చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా



**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
ఆనందపురం బ్రాంచ్, విశాఖపట్నం జిల్లా. ✆ 77806 74481

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారుదు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినసూ, తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది. 16.03.2024 శనివారం మ. 3.00 గం॥లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆనందపురం బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును.ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. ఖాతాదారునికి ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|
| 072516540002765 | పలికల గణేష్, తండ్రి: పి అప్పారావు, జగ్గరాజుపాలెం, పందలపాక, ఆనందపురం | 12.50 గ్రాములు |

షరతులు: (1) వేలంలో పాల్గొనువారు 16.03.2024 తేదీన మధ్యాహ్నం 1.00 గంటలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.10,000/- ధరావత్తు సొమ్మును "ఆనందపురం బ్రాంచ్" పేరున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డి.డి. తీయవలెను. (2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి వెంటనే ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. (3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని, బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది: 01.03.2024
సం/- బ్రాంచ్ మేనేజర్





## రాంపురం తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

01న శుక్రవారం ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు, 11కెవి గోర రపల్లి ఫీడర్, పిఎంపి, రాంపురం, సబ్ స్టేషన్, నిర్వహణ మరా మత్తులు, చెట్ల నరికివేత పనిని చేపట్టాలని కావున రాంపురం, సాదుమఠం, హర్షవర్ధన్ కాలనీ, గంగమ్మ పేట, గోరపల్లి, గవరపాలెం, వెల్లర్ కాలేజ్, కోట్ని వాపిపాలెం, గవరపాలెం సంతపాలెం, గొల్లలపాలెం, మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ జోన్-3, విశాఖ పట్నం తెలిపారు.

## మండలంలో వైఎస్ఆర్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### మండల ప్రజా పరిషత్ గౌరవ అధ్యక్షురాలు అరిసెల సీతమ్మ



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజక వర్గం ముంచంగిపుట్టు మండలంలో బుధవారం పలు పంచాయితీలలో అరకు నియోజకవర్గం సమ న్వయకర్త మత్స్యలింగం ఆదేశాల మేరకు మండల ఎంపీపీ, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మండలంలో పలు గ్రామాలైన దోడిపుట్టు, సింధిపుట్టు, వనుగుమ్మ పంచాయితీ వనస గ్రామంలో సమావేశ కార్యక్రమాలను ఏర్పాటు చేసి పరిచయ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు గ్రామాల అభివృద్ధి గ్రామాల మౌలిక సదుపాయాల కల్పన జగన్మోహన్ రెడ్డి చేసిన మంచిని గురించి వివరిస్తూ మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని గిరిజన నిరుపేద కుటుంబాల బతుకులు పూర్తిగా మార్పే విధంగా జగన్మోహన్ రెడ్డి ముందడుగులు వేస్తున్నారని మనమందరం మళ్లీ వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించి మనమందరం ఉండాలని మాట్లాడటం జరిగింది. మండల ఎంపీపీ అరిసెల సీతమ్మ అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి, అరబీరు జగబంధు, మండల సోషల్ మీడియా కన్వీనర్, పాంగి పురుషోత్తం, స్థానిక సర్పంచ్ దోడిపుట్టు వసంత, స్థానిక ఎంపీటీసీ, వంతల సాహిత, వనుగుమ్మ సర్పంచ్ మిల్కి, మాకవరం సర్పంచ్ గంగాధర్, జోలపుట్టు సర్పంచ్ నీలకంఠం, సుజనకోట ఎంపీటీసీ, మజ్జి సుబ్బలక్ష్మి, జర్జుల పంచాయతీ వైసీపీ నాయకులు పాంగి పద్మారావు, బి.అప్పారావు, భగత్రం, పార్టీ నాయకులు జయదేవ్ శ్యామ్, శివ, పిత్ బాస్, గ్రామ సచివాలయ కన్వీనర్లు, జి.రాం ప్రసాద్, గృహ సారథులు, వార్డు మెంబర్లు, అభిమానులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ చేసిన పోలీసులకు సత్కారం



విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

నగర పోలీసు శాఖలో విధులు నిర్వర్తించి, ఉద్యోగ విరమణ చేసిన పోలీసులకు వారి కుటుంబ సభ్యులు, పోలీసు అధికారుల సమక్షంలో సీపీ రవిశంకర్ ఘనంగా సత్కరించారు. ఏ.సి.పి, ట్రాఫిక్ జాన్ మనోహర్, ఆఫీస్ సూపరింటెం డెంట్ ఎల్.సత్యారావు, హెచ్.సి-2255 జి.శ్రీని వాసరావు, హెచ్.సి-2371 వి.కనక ప్రసాద్‌లు గురువారం పదవీ విరమణ పొందారు. సి.పి రవిశంకర్ ట్రాఫిక్ ఏసిపి జాన్ మనోహర్ సేవలను కొనియాడారు. పదవీ విరమణ పొందిన మిగిలిన ముగ్గురు కుటుంబ సభ్యుల తో మాట్లాడి, పోలీస్ శాఖలో 40 ఏళ్ళ సుదీర్ఘ సర్వీస్ చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. నలుగురి కి శుభాకాంక్షలు తెలుపుతూ కుటుంబ సభ్యులు, పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో సత్కరించి వీడ్కోలు తెలిపారు.

## రౌడీ షీటర్స్‌పై పూర్తి నిఘా ఉంచండి

### అక్రమ మద్యం, నగదు రవాణాపై దృష్టి పెట్టి తనిఖీలు చేపట్టండి -క్రైమ్ రేటు నియంత్రణకై నిఘా పటిష్టం చేయాలి -రివ్యూ సమావేశంలో పోలీస్ కమిషనర్ రవిశంకర్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం, నగదు ఇతర అనుమానిత వస్తువుల రవాణాపై పూర్తిగా దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ రవి శంకర్ అయ్యన్నార్ అన్నారు. గురువారం పోలీస్ సమావేశ మందిరంలో పోలీసు ఉన్నతాధికారులు, లీగల్ అడ్వైజర్‌తో పాటుగా ఏడీసీపీలు నుండి ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులతో నెల రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ట్రాఫిక్, క్రైమ్, లా అండ్ ఆర్డర్, స్పెషల్ బ్రాంచ్‌లకు వేరువేరుగా నిర్వహించిన ఈ నెల రివ్యూ మీటింగ్‌లో ఆయా విభాగాల పనితీరును సీపీ పూర్తిగా సమీక్షించారు. సాధారణ ఎన్నికలు రానున్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న రౌడీ షీటర్స్‌పై పూర్తి నిఘా ఉంచాలని, నగరంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగరాదని తెలిపారు. ఈ నెల రివ్యూ మీటింగ్ నందు లోక్ ఆధాలత్ నందు గతంలో కంటే మరిన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నేరస్తులను పట్టుకోవడంలో, నేరాల నియంత్రణకు ఉపయోగపడే సీసీటీవీ కెమెరాలు ప్రతీ ఎస్.హెచ్.ఓ తమ స్టేషన్ పరిధిలో అన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నగరంలో అన్ని పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తు న్న తీరు, అధికారులు ఫిర్యాదుదారులతో ప్రవర్తిస్తున్న తీరుపై ఆరా తీసి, తగు ఆదేశాలు జారీ చేశారు. ఉమెన్ సేఫ్టీకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళలపైన వేధింపులు, మహిళ మిస్సింగ్ సంబంధిత కేసులలో జాప్యం లేకుండా తక్షణమే స్పందించి ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో వారితో వ్యవహరించా లన్నారు. పోక్సో కేసుల పైన ఆరా తీశారు. నగరంలో క్రైమ్ రేటు తగ్గు ముఖం పట్టేలా రాత్రి పూట నిఘా మరింత పటిష్టం చేయాలనీ తెలిపారు. రాత్రి విధులు నిర్వహించే ప్రతీ ఒక్కరూ ట్యాబ్ తీసుకొని, తమ లొకేషన్ తెలిసే విధంగా ఉండాలని తెలిపారు. ఎస్ఈబి టీంలుగా ఏర్పడి నగరంలో వున్న విద్యా సంస్థలు వద్ద నిఘా ఉండేలా, ప్రముఖ ప్రాంతాల్లో డ్రగ్స్ వలన కలిగే దుష్పరిణామాలపై బ్యానర్స్ ఏర్పాటు చేయాలి అని తెలిపారు. సైబర్ క్రైమ్ పై మరింత బలోపేతం చేసే చర్యలపై చర్చించారు. పలు కొత్త సాఫ్ట్ వేర్‌లను తీసుకొని వినియోగించాలనీ, సిబ్బందికి, అధికారులకు వాటిపై పూర్తి అవగాహనకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. నగరంలో పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసులు వివరాలు, కేసు పెండింగ్ ఉండడానికి గల కారణాలు తెలుసుకొని సదరు పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించివలసిందిగా ఆదేశించారు. క్రైమ్, ట్రాఫిక్ విభాగాల పనితీరు సమీక్షించారు. కోర్టు తీర్పు వెలువరించిన కేసుల వివరాలు తెలుసుకున్నారు. నగరంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ముద్దాయిలపై ఉన్న ఎన్బిడబ్ల్యూ రెంట్లను నిర్ణీత సమయంలో పూర్తిగా విచారణ చేసి వాటిని పరిష్కరించి, మూసి వేయాలని ఆదేశాలను జారీ చేశారు. వచ్చే నెల నిర్వహించబోవు రివ్యూ మీటింగ్ నందు ప్రతి పోలీస్ స్టేషన్ గత నెల కంటే మెరుగ్గా, క్రైమ్ తగ్గు ముఖం పట్టే విధంగా పోలీసింగ్ ఉండాలని తెలిపారు. డయల్ యువర్ సీపీ, స్పందనా, జగనన్నకు చెబుదాం, డయల్ 112లకు వచ్చే ఫిర్యాదులను సంబంధిత ఎస్.హెచ్.ఓ.లు, అధికారులు నిర్ణీత కాలంలో పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## గంగాదేవి పేటలో జలజీవన్ మిషన్ పనులు ప్రారంభం

### జలజీవన్ మిషన్ పనులను ప్రారంభిస్తున్న మాజీ డీసీసీబీ ఛైర్మన్ సుకుమార వర్మ



మునగపాక,ఫిబ్రవరి 29 ప్రభాతవార్త

మండలంలోని మూలపేట పంచాయితీ శివారు గంగాదేవిపేట గ్రామంలో గురువారం జలజీవన్ మిషన్ పనులు ప్రారంభించారు. ఈ పనులను మాజీ డీసీసీబీ ఛైర్మన్ సుకుమార్ వర్మ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సుకుమార వర్మ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఈ జలజీవన్ మిషన్ పనులు ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు. ప్రతి పల్లె గ్రామంలోని ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, మూలపేట సర్పంచ్ భీశెట్టి గంగప్ప నాయుడు, ఉప సర్పంచ్ మొల్లేటి దేవిచంద్ర,ఎంపీటీసీ సూరిశెట్టి రాము, యలమంచిలి మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ పిల్లి అప్పారావు, బొడ్డేడ మహేష్, ఆడారి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నిజం గెలవాలి కార్యక్రమం

పాడేరు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త



నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా పాడేరు విచ్చేసిన మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని మర్యాద పూర్వకంగా కలిసిన జనసేన పాడేరు అధికార ప్రతినిధి బొంకుల దివ్యలత, కే.పద్మ తదితరులు పాల్గొన్నారు.



భువనేశ్వరితో మాజీ మంత్రి మణికుమారి, ఉమ్మడి విశాఖ జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుళ్ల సుబ్బారావు, సర్పంచ్ ఉషారాణి, తదితరులు -పాడేరు, ప్రభాతవార్త

## పర్యవేక్షణ నిల్..!

### వసూల్ బాట పడుతున్న ఖాకీలు -పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో యథేచ్ఛగా నెలవారీ వసూళ్లు -బడ్డీ కొట్టులను కూడా వదలని వసూల్ రాజాలు -అక్రమార్కులు, అసాంఘిక శక్తులతో చెట్టాపట్టాల్ -స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు తెలియకుండా వ్యవహారాలు నడిపిస్తున్న బ్లూకోట్స్ -నిజాయితీ పోలీసుల పరువు తీస్తున్న కంత్రీ ఖాకీలు -స్పెషల్ బ్రాంచ్ నిఘా అంతంత మాత్రమే -పోలీస్ కమిషనర్ డా.రవిశంకర్ అయ్యన్నార్ దృష్టి సారించాల్సిందే

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పోలీసులపై ప్రజలకున్న నమ్మకం సన్నగిల్లుతుంది.. శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన రక్షక భటులే అసాంఘిక శక్తులతో చేతులు కలుపుతూ లా అండ్ ఆర్డర్ అదుపు తప్పడానికి కారకులవుతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కంత్రీ ఖాకిలు వసూల్ బాట పడుతున్నారు. ఈ మధ్య కాలంలో విశాఖ నగర పోలీస్ శాఖలో వసూల్ రాజాలు రెచ్చిపోతున్నారు. ఏకంగా గంజాయి, బెట్టింగ్ గాళ్ళతో చేతులు కలిపి జేబులు నింపుకుంటున్నారు. అక్రమంగా వ్యాపారాలు చేసేవారికి అండాగా ఉంటూ భారీగా మామూళ్లు తీసుకుంటున్నారు. విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో కొన్ని పోలీస్ స్టేషన్లలో వసూల్ రాజాలు చేసే హడావిడి అంతాఇంతా కాదు. రోడ్డుపక్కన తోపుడుబండ్లపై విక్రయాలు చేసుకునే చిరు వ్యాపారుల నుంచి హొటళ్లు, లాడ్జిలు, స్క్రాప్, సిమెంట్, హార్డ్‌వేర్ దుకాణాలు, బార్‌లతోపాటు ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు, ఇంకా గుట్కా ఆయిల్, ఇసుక, గ్రావెల్ మాఫియా నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్టు తెలుస్తుంది.

### జోరుగా క్రికెట్ బెట్టింగ్స్.. వసూళ్లు కూడా జోరుగానే...

విశాఖ నగరంలో క్రికెట్ బెట్టింగ్స్ జోరుగా జరుగుతున్నాయి. పోలీసులు ఎప్పటికప్పుడు క్రికెట్ బెట్టింగ్స్‌ను నివారించడానికి పలు ప్రయత్నాలు చేస్తున్నప్పటికి సాధ్యం కావడం లేదు. యువత పలు యాప్‌ల ద్వారా బెట్టింగ్స్ ఆడుతున్నారు. కొందరు ఆర్గనైజింగ్‌గా బెట్టింగ్స్ నిర్వహిస్తూ ఈజీ మనీని సంపాదిస్తున్నారు. చక్కగా పోలీసులను మేనేజ్ చేస్తూ మరీ దర్జాగా బెట్టింగ్ ఆడడం అందరికీ తెలిసిన సత్యమే. ముఖ్యంగా కొందరు నిజాతీ పోలీసులు తప్పా చాల మంది ఖాకీలు క్రికెట్ బెట్టింగ్స్‌కు కొమ్ము కాస్తునట్టు తెలుస్తుంది. పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో విచ్చలవిడిగా బెట్టింగ్స్ నిర్వహించుకోవ డానికి ఓ బ్లూ కోట్ ఖాకీ మంత్లీలు తీసుకుంటున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బెట్టింగ్స్ ఎక్కడ జరుగుతున్నాయో ముందుగా తెలుసుకొని వారిని బెదిరించి మరీ సదరు బ్లూకోట్ ఖాకీ వసూళ్లకు పాల్పడుతున్నట్టు తెలుస్తుంది. స్టేషన్ హౌస్ ఆఫిసర్ ఇతర ఎస్సైలకు తెలియకుండా సదరు కలెక్షన్ కింగ్ గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారాలు నడిపిస్తునట్టు సంబంధిత శాఖలోనే అనుకొంటున్నారు. గతంలోనే క్రికెట్ బెట్టింగ్ కేసులో ఇద్దరిని స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బయో అధికారులు పట్టుకొని పిఎంపాలెం పోలీసులకు అప్పగించారు. కానీ అప్పట్లో పనిచేసే ఓ ఎస్సై ఆ కేసులో నిందితులను వదిలేయడానికి భారీగానే డబ్బులు తీసుకోనట్టు తెలుస్తుంది. రెడ్ హ్యాండెడ్‌గా క్రికెట్ బెట్టింగ్ నిర్వహించిన వాళ్ళు పట్టుబడితేనే డబ్బులు తీసుకొని వదిలేశారు. ఇక మమ్మల్ని ఎవరేం చేస్తారని బహిరంగ క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లు ధీమా వ్యక్తం చేస్తునట్టు తెలుస్తుంది. ఇంతలా జూదరులు తెగబడడానికి కారణం డబ్బులకు ఆశపడి నేరస్తులకు అండగా నిలబడడమే అని ప్రజా సంఘాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి.

### స్పెషల్ బ్రాంచ్ నిఘా అంతంత మాత్రమే...

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్‌లో త్రినేత్రంగా చెప్పుకొనే స్పెషల్ బ్రాంచ్ నిఘా అంతంత మాత్రంగా ఉంది. ప్రతీ పోలీస్ స్టేషనకు ఒక ఎస్.బి కానిస్టేబుల్ లేదా హెడ్ కానిస్టేబుల్‌ని నియమిస్తారు. పోలీస్ స్టేషన్లో అలాగే దాని పరిలో ఏం జరుగుతుందో ఎప్పటికప్పుడు ఉన్నతధికారులకు తెలియజేయాల్సిన పని వాళ్ళది. ఎవరైనా అవినీతికి పాల్పడిన లేదా వసూళ్లకు పాల్పడుతున్న ఉన్నతాధికారులకు తెలియజే యాలి. కానీ స్పెషల్ బ్రాంచ్ నిఘా అంతంత మాత్రంగా ఉండడంతో కొందరు అవినీతి ఖాకీలు రెచ్చి పోతున్నారు. అవకాశం దొరకడమే తరువాయి అన్నట్టు విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేస్తున్నారు. కొంతమంది సంపాదనే పరమావధిగా భావించి విధి నిర్వహణను నిర్లక్ష్యం చేస్తున్నారు. మరికొందరు తమలాంటి నిజాయితీపరుడు పోలీస్‌శాఖలోనే లేరన్నట్టు బిల్డప్ ఇస్తూ అనధికారికంగా నడుస్తున్న మసాజ్ సెంటర్లు, పేకాట డెన్‌ల నిర్వాహకులతో కుమ్మక్కై మామూళ్లు తీసుకుంటున్నట్టు ఆరోపణలు లేకపోలేదు.

### పోలీస్ కమిషనర్ రవిశంకర్ దృష్టి సారించాల్సిందే..

విశాఖ నగరంలో రెండు, మూడు మినహా మిగిలిన పోలీస్ స్టేషన్లలో కొందరు ఖాకీలు విచ్చలవిడిగా వసూళ్లకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ప్రజలను కాపాడాల్సిన రక్షక భటులే వారిని భక్షించే విధంగా వసూళ్లకు పాల్పడుతున్నారు. చెడు త్రోవ పడుతున్న యువతను మంచి మార్గాన పెట్టాల్సింది పోనూ వసూళ్లకు పాల్పడి బెట్టింగ్ ఊబిలోనే ఉంచుతాయన్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడంతోనే కలెక్షన్ ఖాకీలు రెచ్చిపోతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా కలెక్షన్లకు పాల్పడుతున్న సిబ్బందిపై ఉన్నతాధికారులు నిఘా ఉంచాలి. ముఖ్యంగా పీఎంపాలెం పోలీస్ స్టేషన్ బ్లూకోట్ ఖాకీ కలెక్షన్ వ్యవహారంపై పోలీస్ కమిషనర్ దృష్టి సారించి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఎంపిహెచ్‌డబ్ల్యు ట్రైనింగ్ స్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంఅండ్ హెచ్ఓ డా.సీ.జమాల్ బాషా

పాడేరు, ఫిబ్రవరి29, ప్రభాతవార్త



జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.సీ.జమాల్ బాషా ప్రభుత్వ ఎంపిహెచ్‌డబ్ల్యు ట్రైనింగ్ స్కూల్‌లో గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇం దులో భాగంగా అన్ని అటెండెన్స్ మరియు రికార్డుల పరిశీలించారు విధులు ప్రతిఒక్కరూ తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు తదుపరి పిల్లలకి ఆరోగ్యం సంబంధించి సమస్యలు అడిగి తెలుసుకుని పలు పరిశీలనలు జరిపారు పిల్లలకు అందాల్సిన వైద్యంపై ఆరా తీశారు. అలాగే పిల్లలకు సంబందించిన మెస్ వంటగది పరిశీలించారు. పిల్లలకు సరియైన పోషక ఆహారాలు అందుతున్నాయో లేదో అని అడిగి తెలుసుకున్నారు.

## ఎంఎస్ఎంఇ సర్వేకు ప్రజలు సహకరించండి

### నేటి నుండి 20 వరకు సర్వే : జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవాణిధర్



పాడేరు,ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

జిల్లాలో మార్చ్ ఒకటవ తేదీ నుండి 20వ తేదీ వరకు చేపడుతున్న సూక్ష్మ, చిన్న, మధ్య తరహా ఎంటర్‌ప్రైజెస్ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవాణిధర్ తెలిపారు. ఈ సర్వే ద్వారా ఎంఎస్ ఎంఈల పని తీరును మెరుగు పరచడం, అభివృద్ధిని వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచ బ్యాంకు వారి ఆర్థిక సహకారంతో కేంద్ర ప్రభుత్వం ర్యాంప్ అనే స్కీమును ప్రకటించిందని, ఏపీ ఎంఎస్ఎంఈ వన్ అనే ఏకీకృత పోర్టల్‌ను కూడా ప్రారంబించడం జరిగిందని తెలిపారు. ర్యాంప్‌లో ఒక అంశమైన ఎంఎస్ఎంఈల ఫార్మలైజేషన్‌లో భాగంగా రాష్ట్రంలోని అన్ని ఎంఎస్ఎంఈలను సర్వే చేయడం కోసం ప్రభుత్వం పరిశ్రమల శాఖ ద్వారా వస్తువుల తయారీ, సేవ, వాణిజ్య రంగాలలోని అన్ని ఎంఎస్ఎంఈలను సర్వే చేసి వాటిని డిజిటల్ ప్లాట్ పామ్‌లోనికి తీసుకువచ్చి ఏపీ ఎంఎస్ఎంఈ వన్ పోర్టల్‌కు అనుసంధానించడం జరుగుతుందన్నారు. నమోదు కాని వ్యాపారాలను ఉద్యం లేదా ఉద్యమ అసిస్ట్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వే కోసం ఎంఎస్ఎంఈ సర్వే అండ్ సపోర్ట్ అనే మొబైల్ అప్‌ను రూపొందించడం జరిగిందన్నారు. ఈ సర్వే ద్వారా రాష్ట్రంలోని అన్ని ఎంఎస్ఎంఈల డేటా బేస్‌ను అభివృద్ధి చేయడం జరుగుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, మహిళలు, ఎస్టీ, ఎస్సీ పారిశ్రామికవేత్తల నైపుణ్యాలను అభివృద్ధి పరచటం మొదలైన సేవలను ఎంఎస్ఎంఈలకు కల్పించడం జరుగుతుందని, సర్వేలో గుర్తించిన నమోదు కాని ఎంఎస్ఎంఈలకు అవగాహన శిబిరాలను నిర్వహించి ఉద్యం లేదా ఉద్యం అసిస్ట్ ద్వారా నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. తద్వారా వివిధ రకాల ప్రభుత్వ ప్రోత్సాహకాలను పొందేందుకు అర్హత లభిస్తుందని, బ్యాంకు రుణ సదుపాయాలు సులభతరం అవుతాయని, ఎంఎస్ఎంఈల సమాధాన పోర్టల్‌తో అనుసంధానించడం ద్వారా చెల్లింపులలో ఆలస్యం నివారించవచ్చని తెలిపారు. ఎంఎస్ఎంఈ అసోసియేషన్లు, ఇతర పరిశ్రమల అసోసియేషన్లు, వర్తక, వాణిజ్య సంఘాలు సర్వే టీమ్‌కు సహకరించి సర్వేకు అవసరమైన వివరాలు అందించి సర్వేను విజయవంతం చేయవలసినదిగా శ్రీవాణిధర్ కోరారు.

## మాతృ బాహుభాష ఉపాధ్యాయులను 2024 మార్చి, ఏప్రిల్ రెన్యువల్ చేసి కొనసాగించాలి

### 2024-25 విద్యా సంవత్సరంలో యధావిధిగా కొనసాగించాలి -రిలే నిరాహార దీక్ష ప్రారంభంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్

పాడేరు, ఫిబ్రవరి29, ప్రభాతవార్త



మాతృభాష ఉపాధ్యాయులకు 2024 మార్చి ఏప్రిల్ నెలలకు రెన్యువల్ చేసి 2024-25 విద్యా సంవత్సరంలో యధావిధిగా కొన సాగించాలని మాతృ బహుభాష ఉపాధ్యా యుల సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు ఆది వాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ ప్రారంభించారు. సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు ఐటీడీఏ ఎదురుగా రిలే దీక్షా శిబిరంలో మాతృ బహుభాష ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు చిట్టిబాబు అధ్యక్షతన ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ మాతృభాష ఉపాధ్యాయులకు 2024 మార్చి ఏప్రిల్ నెలలకు రెన్యువల్ చేసి కొనసాగించాలని 2024-25 విద్య సంవ్సరంలో యధివిధిగా కొనసాగించాలని మాతృభాష ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ పరిష్కారం చేయా లన్నారు. గిరిజన ప్రజా ప్రతినిధులు ఎంపీ ఎమ్మెల్యేలు జోక్యం చేసుకోవాలన్నారు. అల్లూరి సీతారామ రాజు జిల్లాలో 676 మంది మాతృబహుభాష విద్య వాలంటీర్ల నేటివ్ స్పీకర్స్ ఉన్నారని మాతృభాషలో విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ విద్యాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతున్నారని వీరికి 2024 ఫిబ్రవరి 29న రెన్యువల్ ముగుస్తుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పాడేరు ఐటిడిఏ జోక్యం చేసుకొని 2024 మార్చి ఏప్రిల్ నెలలకు రెన్యువల్ చేసి యధావిధిగా కొనసాగించాలని ప్రతి ఏడాది విద్యాసంస్థలకు సరిపడా బడ్జెట్ కేటాయింపులు చేయాలని టైం స్కేల్ 32 వేలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రిలే నిరాహారదీక్షలు 2024 ఫిబ్రవరి 29 నుండి మార్చి 6వ తేదీవరకు కొనసాగుతుం దన్నారు. అప్పటికి ప్రభుత్వం, ఐటిడిఏ అధికారులు స్పందించక పోతే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించరు. రిలే నిరాహారదీక్షలు ప్రారంభంలో మాతృ బహుభాష ఉపాధ్యాయుల సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా నాయకులు కొండబాబు చిన్నమ్మి కృష్ణ నూకరాజు బాగా ఆనందరావు ఆనందరావు మత్స్యరాజు సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## కారులకు బ్లాక్ ఫిల్మ్ ఉండొద్దు

### వారం రోజుల్లో స్పెషల్ డ్రైవ్ -నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలే : ట్రాఫిక్ ఏడిసిపి శ్రీనివాసరావు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

వాహనాల నల్ల అద్దాల మాటున జరిగే చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు, మహిళల అక్రమ రవాణా, కిడ్నాప్ మొదలగు తీవ్ర నేరాలకు చెక్ పెట్టేందుకు భారత సుప్రీం కోర్టు 2012, ఏప్రిల్ 27న మహా త్తర తీర్పును వెలువరించింది. ఈ తీర్పు ప్రకారం మోటార్ వాహనాల యజమాను లు తమ కార్లు మొదలగు వాహనాలకు ముందు, వెనుక, ప్రక్క అద్దాలకు ఎటువంటి ఫిల్మ్‌లు అతికిం చడం, ఏ ఇతర పదార్థాలను అతికించరాదని స్పష్టం చేసింది. అలాగే వాహన అద్దాల తయారీ సమయంలోనే దృశ్య కాంతి ప్రసారం ముందు, వెనుక అద్దాలకు 70 శాతం, ప్రక్క అద్దాలకు 50 శాతం ఉండేలా చర్యలు తీసుకోవలెనని పేర్కొంది. అలా తయారు చేయబడిన వాహనాల అద్దాలకు ఎటువంటి ఇబ్బంది ఉండదని అంతేకాని ఎలాంటి ఫిల్మ్ లు, ఏ ఇతర పదార్థాలను అద్దాలపై అతికించరాదని సుప్రీం కోర్టు తీర్పులో వెల్లడించింది. ఈ మేరకు విశాఖ నగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కార్ల అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ ఏర్పాటు చేసుకున్న కార్ల యజమాన్యాలపై చర్యలకు ట్రాఫిక్ పోలీసులు ఉద్యుక్తులవుతున్నారు. చట్ట విరుద్ధంగా బ్లాక్ ఫిల్మ్ ఏర్పాటు చేసుకున్న వాహనదారులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని సూచిస్తున్నారు. సుప్రీం కోర్టు అఫ్ ఇండియా వారి ఉత్తర్వుల ప్రకారం కారు యజమానులు, డ్రైవర్లు కారు అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ అంటించరాదని ఇచ్చిన తీర్పును ప్రతి ఒక్కరూ గౌరవించాలని కోరుతున్నారు. గురువారం సాయంత్రం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ట్రాఫిక్ ఏడిసిపి శ్రీనివాసరావు వాహనాలకు ఫిల్మ్‌లు తీసివేయాలని లేదంటే చర్యలు తప్పవంటూ వాహనదారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు తీర్పునకు విరుద్ధంగా మసులుకొనే వారిపై చట్టరీత్యా చర్యలు చేపడతామని హెచ్చరించారు. వాహనాల అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ ఏర్పాటు చేయడం వల్ల కారు లోపల జరిగే అవాంఛనీయ ఘటనలు గుర్తించలేకపోవడం, నష్టాలు జరుగుతున్న నేపథ్యంలో వాహనాల అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ వాడరాదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పాటించకుండా, ఉల్లంఘించడం చట్టాన్ని వ్యతిరేకించడమే అవుతుందని గుర్తించి, వాహనాల అద్దాలకు ఉన్న బ్లాక్ ఫిల్మ్ తొలగించుకొని సహకరించాలని కోరారు. విశాఖనగర పోలీస్ కమిషనర్ డా.రవి శంకర్ ఆదేశాల మేరకు వారం రోజుల తర్వాత నగర ట్రాఫిక్ పోలీసులు సదరు నిబంధనలు పాటించని వాహనాదారులపై మోటార్ వాహనాల చట్టము, నిబంధనల మేరకు కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

## స్ట్రాంగ్ రూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్

పాడేరు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడానికి కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత ఆదేశించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట్, ఐటీడీఏ పీవో వి.అభిషేక్, అదనపు ఎస్పి కె.ధీరజ్‌లతో కలిసి గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు. పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం, అరకు అసెంబ్లీ నియోజకవర్గం, అరకు పార్లమెంట్ నియోజకవర్గాలకు విడివిడిగా ఏర్పాటు చేయవలసిన స్ట్రాంగ్ రూములను ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఇబ్బందులు లేకుండా డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పోలింగ్ సిబ్బంది రవాణా వాహనాలకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముందుగా ఈవీఎంల భద్రపరిచిన వేర్ హౌస్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్.డి సి.పి. అంబేద్కర్, పాడేరు తహశీల్దార్ అరుణ కుమారి, సిఐ నవీన్ కుమార్, డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ అధికారి లీలా ప్రసాద్, గిరిజన సంక్షేమ శాఖ డిఈ అనుదీప్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ ఎనిమియా రహిత గిరిజన సమాజమే లక్ష్యం : ఐటిడిఏ పిఓ వి.అభిషేక్



పాడేరు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

సికిల్ ఎనిమియా రహిత గిరిజన సమాజమే లక్ష్యంగా ఏజెన్సీలో సికిల్ సెల్ ఎనిమియా నివారణపై గిరిజనులను చైతన్యం చేయాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ స్పష్టం చేసారు. ప్రధాన మంత్రి జనజాతీ ఆదివాసీ న్యాయ మహా అభియాన్ లో భాగంగా గిరిజన సంక్షేమ శాఖ విజయవాడ నుండి పంపించిన ప్రచార రథాలను గురువారం ఐటిడిఏ కార్యాలయం వద్ద జెండా పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047 నాటికి సికిల్ ఎనిమియా నిర్మూలించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా నిర్దేశించాయని చెప్పారు. ముందుగా రెండు ప్రచార వాహనాలు పాడేరు చేరుకున్నాయని, మరో నాలుగు వాహనాలు త్వరలో పాడేరు వస్తాయన్నారు. పాడేరు డివిజన్ పరిధిలో 35 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గిరిజన గ్రామాలలో సికిల్ సెల్ ఎనిమియాపై ప్రచారం చేసి గిరిజన రైతులకు అవగాహ కల్పించాలని చెప్పారు. డివిజన్ పరిధిలో 1550 గ్రామాల్లో ప్రచారం చేయడానికి లక్ష్యంగా నిర్దేశించామని ప్రతీ రోజు మూడు నుండి ఐదు గ్రామాల్లో ప్రచార రథం పర్యటించాలని చెప్పారు. ప్రచార రథం వచ్చిన సమయంలో సంబంధిత వైద్యాధికారి, వైద్య సిబ్బంది, గ్రామ సర్పంచులు భాగస్వామ్యం కావాలన్నారు. సికిల్ సెల ఎనిమియా లక్షణాలను, నివారణ చర్యలను ప్రజలకు వివరించాలని అన్నారు. 2047 నాటికి సికిల్ ఎనిమియా నిర్మూలించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా నిర్దేశించాయని చెప్పారు. పాడేరు ఐటిడి ఏ పరిధిలో 1.10 లక్షల మందికి సికిల్ సెల్ ఎనిమియా పరీక్షలు నిర్వహించగా 1050 మందికి సికిల్ పోజిటివ్ వచ్చుందిని కన్ఫరమేటివ్ పరీక్షలు నిర్వహించి 650 మందిని గుర్తించి తగిన మందులు, సికిల్ సెల్ ఎనిమియా పింఛను మంజూరుకు సిఫారసు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి వి.ఎస్. ప్రభాకర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్బాషా, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.విశ్వామిత్ర, పలువురు వైద్య సిబ్బంది తరదితరులు పాల్గొన్నారు.

## నేడు పాడేరు ఐటిడిఎలో స్పందన

పాడేరు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

మార్చి ఒకటవ తేదీ శుక్రవారం పాడేరు ఐటిడిఎలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరుగు తుందని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత తెలిపారు. స్పందన కార్యక్రమానికి విజ్ఞప్తులు అందించదలచిన ప్రజలు గమనించి స్పందనకు హాజరై విజ్ఞప్తులు అందజేయ వచ్చని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జిల్లా అధికారులందరూ ఉదయం 10గం.కు తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయాలైన టీడీపీ నేత పరామర్శించిన మాజీ మంత్రి



పాడేరు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా జి.మాడుగుల మండలం కూనేటి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు శోభా రామారావు బుధవారం నిజం గెలువాలి కార్యక్రమనికి కూనేటి నుండి పాడేరు వస్తుండగా మెట్ట బంగాళా దగ్గర ద్విచక్ర వాహనం అదుతప్పి రోడ్డు పక్కన పడడం వలన గాయలతో బయట పడడం జరిగింది ఈ విషయం తెలుసు కున్న టీడీపీ నాయకురాలు, మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి పాడేరు ఆసు పత్రికి వెళ్లి శోభ రామారావును పరామర్శించి వైద్యాలతో మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మాజీ మంత్రి తో బాకూరు సర్పంచ్ వెంకట రమణ, దారేల పాండుస్వామి పరామర్శించారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలంటూ ఏపీటిఎఫ్ ధర్నా

పాడేరు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త



ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించడంలో విఫల మైన జెఏసి నాయకత్వం మూలంగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు తాలుకా కేంద్రంలో ఉపాధ్యాయులు గురు వారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా ఉద్దేశించి అల్లూరి జిల్లా అధ్య క్షులు రావుల జగన్ మోహనరావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం నూతన విద్యావిధానం పేరుతో 117 జీఓ తీసుకువచ్చి పేద, బడుగు బల హీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా చేస్తుందని ఇప్పటికే రాష్ట్రంలో సుమారు 11000వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయి అలానే అనేక యాపుల ద్వార బోధనేతర కార్యక్రమాల మూలంగా ఉపాధ్యాయులపై తీవ్రమైన ఒత్తిడి గురి చేస్తోందని అలానే ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు రావలసిన పిఎఫ్, ఏపిజిఎల్ఐ, ఈఐ, డిఎలు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు అంబిడి. శ్యాంసుందర్ మాట్లాడుతూ 12వ పి.ఆర్.సి. ప్రకటించే వరకు వెంటనే 30% ఐఆర్ ప్రకటిం చాలన్నారు. అలానే పాడేరు మండలం అధ్యక్షులు కిల్లు పోతురాజు మాట్లాడుతూ పాత పద్దతిలో అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ కొనసాగిం చాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శిశెట్టి శాంతకుమారి, బట్టి చిన్నారావు పాడేరు మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కిల్లు పోతురాజు వి.భైరవమూర్తి నాయుడు, హుకుంపేట మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాస్య సత్యారావు, గండ్డంగి కన్నరావు, జి.మాడుగుల మండలం ప్రధాన కార్యదర్శి ఎ.రామచంద్రుడు ఏపిటిఎఫ్ సీనియర్ నాయకులు బిమ్మల పుజారి, ఈశ్వరరావు, భీమరాజు, పి.బాబూరావు, టి.కల్యాణి, బి.సుశీల, బి.రత్నకుమారి, కొండమ్మ, రమ్య ప్రియ, ఆనంద్, ధనుర్జయి, తదితరులు కెవి శేఖర్, పాల్గొన్నారు.

## టి.డి.పి, జనసేన శ్రేణులు వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



వి.ఆర్.పురం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సైనికుల్లా పనిచేయాలని, జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి ఇరు పార్టీల శ్రేణులకు పిలుపు నిచ్చారు. గురువారం మండల కేంద్రం వి.ఆర్.పురంలో టిడిపి మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్ నివాస గృహంలో, ఆ పార్టీ మండల కార్యదర్శి బురక కన్నారావు అధ్యక్షతన టిడిపి, జనసేన పార్టీల ఎన్నికల సన్నాహక ఉమ్మడి సమావేశం జరిగింది. సమావేశంలో రంగారెడ్డి ఎన్నికల నేపథ్యంలో వ్యవహరించాల్సిన తీరు తెన్నెలపై దిశా నిర్దేశం చేశారు. ప్రతి కార్యకర్త, ఎన్నికల బూత్ ఏజెంటు పార్టీ విధించే నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. అలా పనిచేసి నియోజక వర్గ అసెంబ్లీ స్థానాన్ని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లకు కానుకగా ఇవ్వాలని ఆయన కోరారు. జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ మాట్లాడారు. ఉమ్మడి అభ్యర్థి గెలుపుకి జనసైనికులు, టిడిపి శ్రేణులు అవసరమైతే నిద్రాహారాలు మానుకొని సైనికుల్లా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి మహిళా అధ్యక్షురాలు ఆకోజు భాగ్యలక్ష్మి, కార్యదర్శి సోడే వెంకమ్మ, జనసేన ఉపాధ్యక్షురాలు ప్రమీల, టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్ కుమార్, ట్రెజరీ పెందుర్తి సుదర్శన్ రావు, ఐటిడిపి కన్వీనర్ ముత్యాల సిద్దు, యూనిట్ ఇన్చార్జిలు ముత్యాల చంద్రశేఖర్, బీరక సూర్య ప్రకాష్ రావు, కారం సిరమయ్య, కోట్ల రామ్మోహన్ రెడ్డి, బొర్రా అంజన్ రావు, బూత్ ఇన్చార్జులు, ఇరు పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్య కళాశాలలో ధ్యానంపై క్లాస్ నిర్వహణ

మాధవధార, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త




స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో తేదీ 29న అంతర్జాతీయ మహిళ దినోత్సవం-2024ను పురస్కరించుకొని వివిధ కార్యక్రమాలను వారంరోజుల పాటు నిర్వహిస్తున్న తరుణంలో ధ్యానంపై క్లాస్‌ను నిర్వహించారు. ఈ క్లాసును పిరమిడ్ ధ్యానంను గత 13సం.గా అనుసరిస్తున్న అశ్వనీ తీసుకున్నారు. ధ్యానం ఎలా చేయాలో మెళుకువలు నేర్పించి విద్యార్థులతో ఒక 30ని.లు ధ్యానం చేయించారు. ఇలా 21 రోజులు ప్రయత్నిస్తే ప్రశాంతంగా ధ్యానం చేయటం అలవాటు అవుతుందని అన్నారు. దీని వలన ముఖ్యంగా విద్యార్థులకు ఎంతో ప్రయోజనం ఉంటుందని వారు ఏది అనుకుంటే అది సాధించ గలరని అన్నారు. శ్వాస మీద ధ్యాస పెట్టడం ద్వారా మానవుడు ఎంతో ఉన్నతంగా తయారవుతాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంచాలకులు డా.ఎం.శశి భూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎంవి సాయి దేవమణి, పిరమిడ్ ధ్యాన అనుచరులు రామకృష్ణ, మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బ్లడ్ బ్యాంకు, సీతం కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

మాధవధార, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త



స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రభుత్వ బ్లడ్ బ్యాంకు, సీతం కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో సీతం, సత్య డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు 50 యూనిట్లను, మరో 50 యూనిట్లను ఇరు కళాశాలల విద్యార్థులు రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర బాలల హక్కుల కమిషనర్ కేసలి అప్పారావు మాట్లాడుతూ రక్తదానం చేయండి ప్రాణదాతలుకండని పిలుపునిచ్చారు. అలాగే విజయనగరం ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్ సి.ఐ డా.బి.వెంకటరావు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రమాద సమయాల్లో రక్తం కొరత రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశి భూషణరావు రక్తదానం చేసిన ఎన్.సి.సి క్యాడెట్స్, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, వైస్ ప్రిన్సిపాల్స్ డా.టి.డి.వి.ఎ.నాయుడు, సి.హెచ్.వెంకటలక్ష్మి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్.సతీష్‌కుమార్, ఎన్.సిసి అధికారులు లెఫ్టినెంట్ మజ్జి వరలక్ష్మి కెప్టెన్ ఎం.సత్యవేణి, లెఫ్టినెంట్ ఎస్.ప్రశాంత్, కేర్ టేకర్ ఉదయ్ కిరణ్, సి.ఎస్.ఓ కె.సత్యనారాయణ, డా.శైలజ, కౌన్సిలర్ అప్పలనాయుడు, ల్యాబ్ సిబ్బంది మురళి, శేఖర్, లాల్ బి సిస్టర్, శారద, ప్రవీణ, ఎన్.సి.సి క్యాడెట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు సనపల విఎంఆర్‌డిఏ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరణ



మాధవధార, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

మార్చి 1న ఉదయం 9 గం.కు సనపల చంద్రమౌళి మాధవధారలో మాధవ స్వామిని దర్శించుకుని తదుపరి ర్యాలీగా మాధవధార నుంచి బయలుదేరి విఎంఆర్‌డిఏ ఛైర్మన్ బాధ్యతలు స్వీకరిస్తారు. కావున మన కళింగులకు విశాఖ నగరంలో అత్యంత ఉన్నతమైన పదవి లభించడం మొట్టమొదటిసారి కావున కళింగులు అందరూ కూడా ఒక్క తాటిపై వచ్చి ఆయనకు స్వాగత సుమాంజలి తెలిపి వెన్నంటి వెళ్లి శుభాకాంక్షలు చెప్పవలసిన అవసరం ఉన్నందున విశాఖ నగరంలో కళింగులు రేపు 48 బస్ స్టాప్ కనకదుర్గ కళ్యాణమండపం దగ్గర రావలసిందిగా సనపల ఉమాపతి తెలిపారు.

## సమత కాలేజీలో ఘనంగా దిశ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ మీట్

మాధవధార, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త




ఇండస్ట్రీ 4.0 ప్రకారం సాంకేతికతను అందిపుచ్చుకోవాలని, రాబోయే రోజుల్లో భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందనున్నదని, అందులో అందరు భాగస్వామ్యం కావాలని ఎయు ఓఎస్‌డి ఆచార్య వి.కృష్ణమోహన్ పిలుపునిచ్చారు. ఎంవీపి కాలనీలోగల సమతా కళాశాల గురువారం ఘనంగా నిర్వహించిన దిశ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ మీట్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ఫ్లూయెంట్ గ్రిడ్ ఉపాధ్యక్షులు విన్ స్టన్ ఎస్‌కె ఆడమ్స్ ప్రసంగిస్తూ తరగతి గదుల్లో నేర్చుకున్న పాఠాలను పరిశోధనాత్మకంగా అలవర్చుకోవాలని, మార్పు చెందుతున్న పోటీ ప్రపంచంలో నిలదొక్కు కోవాలంటే ఎప్పటికప్పుడు విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. సమతా కళాశాల డీన్, కరస్పాండెంట్ ప్రొఫెసర్ ఎస్.విజయ రవీంద్ర మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా దిశ మార్గ నిర్దేశకత్వంతో వందలాది విద్యార్థులను ఉపాధి అవకాశాల వైపు మళ్ళించామన్నారు. ఈ మీట్‌లో విశాఖ, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల నుండి 60కళాశాలలు పాల్గొనడం ఆనందనీయమన్నారు. కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.శ్రీనివాసరావు మాట్లాడుతూ వివిధ పోటీల్లో పాల్గొన్న విజేతలకు రేపు జరగబోయే వార్షికోత్సవ సభలో బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఎస్ మాధవీలత, కో-కన్వీనర్ డా.డి.హైమవతి అలాగే కాలేజీ సిబ్బంది పాల్గొని తమ సహకారం అందించారు.

## విఎంఆర్‌డిఏ ఛైర్‌పర్సన్‌గా సనపల చంద్రమౌళి

మాధవధార, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (విఎంఆర్‌డిఏ) ఛైర్‌పర్సన్‌గా సనపల చంద్రమౌళిని నియమితులయ్యారు. ఈ మేరకు మెట్రోపాలిటన్ రీజియన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ చట్టం అనుసరించి ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. విద్యావంతుడు న్యాయశాస్త్రం మాస్టర్ డిగ్రీ బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్ డిగ్రీ పూర్తి చేసి వ్యాపారవేత్తగా కొన సాగుతూ రాజకీయాలపై మక్కువతో సనపల చంద్రమౌళి వైసిపి ఆవిర్భావం నుంచి విశేష సేవలు అందించారు. మాధవధార వైసిపి వార్డు అధ్యక్షునిగా, ఉత్తర నియోజకవర్గ కన్వీనర్‌గా, రాష్ట్ర కార్యదర్శిగా అందరితో కలిసిమెలిసి పనిచేశారు. పార్టీ పెద్ద నాయకులతో పాటు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ అందరితో సన్నిహితంగా పార్టీలో కొనసాగారు. ఆయన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం తాజాగా విఎంఆర్‌డిఏ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు అప్పగించింది. పార్టీ ఆదేశాల మేరకు చంద్రమౌళి త్వరలో బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు చంద్రమౌళి ఓ ప్రకటన విడుదల చేశారు. తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతను అప్పగించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, పార్టీ అనుబంధ విభాగాల రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, ప్రాంతీయ సమన్వయ కర్త, రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి, మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, ఎంపీ ఎంవివి సత్యనారాయణ ఇతర నాయకులకు చంద్రమౌళి కృతజ్ఞతలు తెలిపారు.

## యాజమాన్యం అనాలోచిత నిర్ణయాలు విరమించుకోవాలి

గాజువాక, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త



విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం ఏకపక్ష, అనాలోచిత నిర్ణయాలును విరమించు కోవాలని ఇంటక్ అధ్యక్షుడు నీరుకొండ రామచంద్ర రావు అన్నారు. ప్లాంట్లో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాజమాన్యం దుర్మార్గంగా వ్యవహరిస్తుందన్నారు. యాజమాన్యంపై ఒత్తిడి తెవాల్సిన గుర్తింపు యూనియన్ ఏమి పట్టనట్లు వ్యవహరిస్తుందని ఆరో పించారు. వేతన సవరణ విషయంలో కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. పూర్తిస్థాయిలో ఉత్పత్తి తీసేందుకు కూడా యాజమాన్యం తగిన వనరులు సమకూర్చలేదని ఆ రోపించారు. ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేఖ ఉద్యమాన్ని ఆపేందుకు యాజమాన్యం కుట్ర చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు కారు రమణ, బీఎన్.రాజు, కొవిరి అవతారం, ప్రభాకర్రెడ్డి, ప్రసాద్, నాయుడు, సుదర్శనం, పీవీ.నగేష్, గంగవరం గోపి పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల వద్దకే వైద్య సేవలు

### -గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



గాజువాక, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల వద్దకే వైద్య సేవలు అందిస్తున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. గురువారం కణితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిభిరాన్ని ప్రారంభించారు. వడ్లపూడి -1 సచివాలయం పరిధిలోని 250 మందికి, స్పెషలిస్ట్ డాక్టర్స్ పర్యవేక్షణలో వైద్య సేవలు అందజేశారు. ఈ సందర్భంగా తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షతో పేద ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్న ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్ జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో 87 వార్డు ఇంచార్జ్ కోమటి శ్రీనివాసరావు మెడికల్ సిబ్బంది డా.శివయ్య, జిల్లా కార్యదర్శి బిసి సెల్, సచివాలయం కన్వీనర్ దుగ్గపు దానప్పలు, వైద్య సిబ్బంది, మెడికల్ సిబ్బంది డాక్టర్ శివయ్య, స్వరూప, దొరబాబు, గోపి, స్పెషలిస్ట్ డాక్టర్స్, సచివాలయం సిబ్బంది, ద్వాక్రా సీ. ఓ సూర్యనారాయణ, ఆర్.పీలు, ఏ.ఎన్.ఎం లు, ఆశ వర్కర్స్, వాలంటీర్లు, గృహ సారధులు, వడ్లపూడి - 1 సచివాలయం పరిధిలోని ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కబ్జాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు

### విధులను సక్రమంగా నిర్వహించని ఆర్ఐ మహేష్, విఆర్ఓ స్వరూప్‌లపై ఆగ్రహం : ఆర్‌డిఓ హుస్సేన్



గాజువాక, ఫిబ్రవరి29, ప్రభాతవార్త

ప్రభుత్వ భూములను కబ్జాకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ హుసైన్ కబ్జాదారులను హెచ్చరించారు. గురువారం గంట్యాడ, గాజువాక మండల రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములను ఆర్‌డిఓ హుస్సేన్ పరిశీలించారు. గత కొంతకాలంగా సర్వే నెం 86,32,69, తదితర సర్వే నెం.లలో గల 86వ వార్డ్ కుర్మన్నపాలెం వుడా ఫేస్ 2, ఈస్ట్ బ్లాక్, దువ్వాడ, దిబ్బపాలెం, 65వ వార్డ్ భానోజీతోట తదితర ప్రాంతాలలో గల ప్రభుత్వ భూములను కొంతమంది కబ్జాకు పాల్పడ్డారు. కొన్ని వందల ఎకరాలు, కొన్ని వేల కోట్ల విలువైన ఈ భూములను కబ్జాకు గురవడంతో స్థానికులు మండల రెవెన్యూ అధికారులు శ్రీవల్లి, ఆర్ఐ మహేష్, విఆర్ఓ స్వరూప్, ఆనంద్‌లకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం కావడంతో భూ కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. దీంతో ఫిర్యాదులు అధిక సంఖ్యలో వెళ్లువేత్తడంతో ఆర్‌డిఓ హుసైన్ దృష్టి సారించారు. దీంతో పలు సర్వేలలో ఉన్న ప్రభుత్వ భూముల స్థితి గతులను క్షుణ్ణంగా పరిశీలించేందుకు సుడిగాలి పర్యటన చేశారు. అయితే ఈ పరిశీలనలో ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్లు గుర్తించడంతో ఎంఆర్ఓ శ్రీవల్లీ నిర్లక్ష్యం, ఆర్ఐ మహేష్, విఆర్ఓలు స్వరూప్, ఆనంద్, సర్వేయర్ ప్రసాద్ పని తీరును తప్పుపట్టారు. ఆగ్రహం వ్యక్తం చేస్తూ విధుల నుంచి తప్పిస్తామని హెచ్చరించారు. అధికారుల నిర్లక్ష్యం వలన భూ బకాసురులు ఎక్కువై పోయారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఒక్క గజం కూడా ప్రభుత్వ భూమి కబ్జాకు గురికాకుండా చూడాలని, ఇప్పటివరకు కబ్జా అయిన భూములను స్వాధీనం చేసుకోవాలని, వాటి వద్ద ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను వేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూమి కబ్జాకు పాల్పడడం చట్టప్రకారం నేరమని వారిపై ల్యాండ్ గ్రాబ్బింగ్ కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఆర్‌డిఓ వెంట ఆర్ఐ మహేష్, విఆర్ఓ స్వరూప్ సర్వేయర్ ప్రసాద్ తదితర రెవెన్యూ సిబ్బంది ఉన్నారు. కాగా ప్రభుత్వ భూమి కబ్జాలో గాజువాక మండల రెవెన్యూ విభాగంలోని ఆర్ఐ మహేష్, సర్వేయర్ ప్రసాద్, విఆర్ఓలు స్వరూప్, ఆనంద్‌ల హస్తం ఉందని, కబ్జారాయులకు ఖాళీగా వున్న ప్రభుత్వ భూములు తాలూకా వివరాలు లీకు చేస్తున్నారని అందువలనే కబ్జాదారులు రెచ్చిపోతున్నారని ప్రచారం జోరుగా సాగుతుంది. గెడ్డ, కొండ, వాగు, పోరంబోకు స్థలాల వివరాలను కబ్జారాయులకు చేరవేసి నాలుగు రాళ్ళ వెనకేసుంటున్నారని వాదన బలంగా వినబడుతుంది. అధికార పార్టీలోని కొంతమంది నాయకులతో చెట్టా పట్టాల్ వేసుకొని విందులు వినోదలలో భాగమై ప్రభుత్వ భూములను తాకట్టు పెట్టేస్తున్నారని గుసగుసలు వినబడుతున్నాయి. ఇందుకు నిదర్శనం కబ్జా రాయుళ్లపై ఒక్క ల్యాండ్ గ్రాబింగ్ కేసు కూడా నమోదు కాకపోవడం. భూ కబ్జాలపై ఎన్నడూ లేని ఆరోపణలు మండల రెవెన్యూ అధికారులపై రావడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మల్లికార్జున, రెవెన్యూ అధికారులు దృష్టి పెట్టి విలువైన ప్రభుత్వ భూములు కాపాడాలని, భావి తరాలకు ఈ సంపదను అందించాలని ప్రజలు,ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

## బీజేపిలో భారీగా చేరికలు

### కండావాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎంపి జీవీఎల్

గాజువాక, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త



గాజువాక పంతులు గారి మేడ బస్ స్టాప్ బీజేపి కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపి జీవీఎల్ నరసింహారావు సమక్షంలో గురువారం రెండు వందల మంది కార్యకర్తలు బీజేపిలో చేరారు. నాయకులు షిప్ యార్డు ఉద్యోగి కాండ్రేగుల గోపి రవిశంకర్ ఆధ్వర్యంలో వంద మంది, ప్రపంచ మానవ హక్కుల సంఘం కార్యదర్శి, ఆర్.టిఐ సెల్ జాతీయ సభ్యులు బి.దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో యాభై మంది,ప్రముఖ ట్రేడర్స్ వ్యాపారవేత్త రాజూసింగ్, మరో వ్యాపార వేత్త ఏకే సింగ్, అనిత కుమారి ఆధ్వర్యంలో పది మంది, పేర్ల అప్పారావు ఆధ్వర్యంలో పది మంది ఆది సత్తిబాబు ఆధ్వర్యంలో కొంత మంది చేరారు. ఎంపి జీవీఎల్ మాట్లాడుతూ గాజువాక బీజేపి కార్యాలయంకి ఎం.ఎల్.ఏ అయిన కళ ఉట్టిపడుతుందని రాబోయే ఎన్నికల్లో విశాఖ ఎంపి గాజువాక ఎంఎల్ఏ బీజేపి గెలవడం ఖాయమని అన్నారు. కేంద్ర పథకాలు ప్రతి ఒక్కరికీ అందే విధంగా కార్యాలయంలో పది మంది సభ్యులను పెట్టి, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ఉచిత వంట గ్యాస్ కనెక్షన్లు, ఐదు లక్షల ఉచిత ఆయుస్మాన్ భారత్ కార్డులు, పిఎం విశ్వకర్మ పథకం ద్వారా ఉచిత కుట్టు మిషన్లు వంటి పథకాల అందజేయడం పట్ల నరసింగరావుని అభినందించారు. ప్రధాని మోది సుపరిపాలనకు,ఎంపి జీవీఎల్ నరసింహారావు, కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు సేవలకు ఆకర్షితులమై పార్టీలో చేరామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బొండా యల్లాజీరావు, గరికిన పైడిరాజు, కిలాని ముసలయ్య, కానూరు అప్పలరాజు, నాగేశ్వరరావు, జిలకర్ర రమణ, పేర్ల అప్పారావు, రంజిత్, జ్యోతి, గీతాసింగ్, సోనీశర్మ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 67వ వార్డ్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గాజువాక, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త



జీవీఎంసీ 67వ వార్డులో రూ.కోటితో సీసీ రోడ్డు సిసి డ్రైన్లకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. గురువారం చేపట్టిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం వైకాపాతోనే అని అన్నారు. గాజువాక వైకాపా ఇన్‌చార్జి ఊరుకూటి రామచంద్ర రావు, మాజీ డిసిఎంఎస్ ఛైర్మన్ పల్ల చిన్న తల్లి, వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, పెంటారావు ఎస్ఎండీ గౌస్, అన్నపూర్ణ లక్ష్మి సూర్య, సాహిత్, జీవీఎంసీ జోనల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు గృహసారధులు పాల్గొన్నారు.

## హయత్‌నగర్‌లో సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్ ప్రారంభం

విశాఖపట్నం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త




తెలుగు రాష్ట్రాలలో అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్ తమ 30వ షోరూంను భాగ్యలత కమాన్ ప్రక్కన, హయత్‌నగర్‌లో ఫిబ్రవరి 29న ఉ.11:40గం.కు ఎల్.బి. నగర్ శాసనసభ్యులు, దేవిరెడ్డి సుధీర్ రెడ్డిచే ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ముఖ్య అతిథులుగా వార్డ్ నెం.13, హయత్‌నగర్ డివిజన్, జి.హెచ్.ఎం.సి. కార్పొరేటర్ కల్లెం నవజీన్ రెడ్డి, డైరెక్టర్- జార్జిగ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, (ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ ఆదిమూలపు విశాల్, మహిళా డివిజన్ (ప్రెసిడెంట్ కొసనం ధనలక్ష్మి పాల్గొన్నారు. మొదటి కొనుగోలును వజ్రం కన్‌స్ట్రక్షన్స్ ఛైర్మన్ కోల ఆంజనేయులు చేశారు. సి.ఎం.ఆర్. ఫౌండర్, ఛైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ తమ సంస్థను గత 40సం.గా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలు ఆదరిస్తున్నారని తెలుపుతూ మా 80వ షోరూమును హయత్‌నగర్‌లో ప్రారంభించటం చాలా సంతోషంగా ఉందన్నారు. సి.ఎం.ఆర్.లో షాపింగ్ అంటే ప్రపంచ స్థాయి అనుభూతి కలిగేలా ఉంటుందన్నారు. ప్రజలు తమకు కావాల్సిన అన్నిరకాల వేడుకలకు సి.ఎం.ఆర్. తగు విధంగా అన్ని మోడల్స్‌లో కుటుంబమంతటికీ నచ్చే విధంగా వస్త్రాలు అన్ని వర్గాల ప్రజలకు అతి తక్కువ ధరలకే అందించటం సి.ఎం. ఆర్. ప్రత్యేకత అన్నారు. తమ సొంత మగ్గాలపై నేయించిన వస్త్రాలను మార్కెట్‌లో మరెవ్వరూ ఇవ్వని ధరలకు సి.ఎం.ఆర్. అందిస్తుందన్నారు. సి.ఎం.ఆర్. మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్ బాలాజీ మాట్లాడుతూ తన 380వ షోరూమును హయత్‌నగర్‌లో ప్రారంభించటం చాలా ఆనందంగా ఉందన్నారు. సి.ఎం.ఆర్. అంటే ది వన్ స్టాప్ షాప్ అంటే ఫ్యామిలీ అందరికీ నచ్చే విధంగా అన్ని రకాల వెరైటీలు, డిజైన్స్ లభిస్తాయన్నారు. తమ వద్ద అందరికీ అందుబాటు ధరలలో లక్షలలో డిజైన్లు వేలల్లో వెరైటీలు లభిస్తాయన్నారు. సినీతారలు ఆషికా రంగనాథ్, అమృత అయ్యర్ సందడిచేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు, జ్యోతిప్రజ్వలన చేసి అన్ని సెక్షన్లు తిరుగుతూ షోరూములో ఉన్న అన్నిరకాల డిజైన్లు పరిశీలించారు. సి.ఎం. ఆర్. గత 40సం.గా వస్త్ర వ్యాపార రంగంలో క్వాలిటీకి, డిజైన్స్‌కు ప్రత్యేకతగా నిలుస్తూ తెలుగురాష్ట్రాలలో అగ్రగామిగా నిలిచిందని కొనియాడారు. సిఎంఆర్ అంటే కుటుంబమంతటికీ మెచ్చే కంప్లీట్ ఫ్యామిలీ షాపింగ్ మాల్ అని చెప్పారు, అభిమానులతో సెల్ఫీలు తీసుకుని ఉర్రూతలూగించారు.

## హెచ్‌పిసిఎల్‌లో కాంట్రాక్టు కార్మికుడు మృతి

### న్యాయం చేయాలంటూ మృతిని కుటుంబం డిమాండ్

గాజువాక, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త



హెచ్‌పిసిఎల్ కర్మాగారంలో మనోజ్ ఎంటర్‌ప్రైజెస్ అనే కాంట్రాక్టర్ వద్ద శ్రీహరిపురానికి చెందిన అసంఘటిత కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న ధనాల శంకర్ (35) తన విధుల్లో భాగంగా గురువారం మధ్యాహ్న సమయంలో శంకర్‌ను యాజమాన్యం స్థానిక సింధియా వద్దగల ఈఎస్ఐ ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. అక్కడ వైద్యులు శంకర్ మృతి చెందినట్లు నిర్ధారించడంతో ఆయన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకొని రోధనతో తమ ఆవేదన వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులు మృతి చెందిన శంకర్ ఒంటిపై గాయాలు ఉన్నట్టు గుర్తించారు. దీనికి యాజమాన్యం గాని కాంట్రాక్టర్ గాని ఎవ్వరూ పట్టించుకోకపోవడంతో ఈ విషయం తెలుసుకున్న నగర వైసీపీ ప్రధాన కార్యదర్శి సరగడం పత్ని రావ్ వెంటనే ఈఎస్ఐ ఆసుపత్రికి చేరుకొని బాధితులకు అండగా నిలిచి జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్పీసీఎల్ యాజమాన్యం గాని కాంట్రాక్టర్ కర్మాగారంలో ఏం జరిగిందో వివరించకుండా ఈఎస్ఐ ఆసుపత్రిలో చేరవేసి తప్పుకున్నారని మృతి చెందిన కుటుంబ సభ్యులను ఎటువంటి సానుభూతి తెలపకుండా కనీసం నష్టపరిహారం విషయం కూడా మాట్లాడకుండా ఎవరికి వారే తప్పుకుంటున్నారని మృతుని కుటుంబ సభ్యులకు నష్టపరిహారం చెల్లించే వరకు మృతుని కుటుంబ సభ్యుల తరఫున తాను పోరాడుతానని కంపెనీ యాజమాన్యం పూర్తిస్థాయిలో గతంలో ఎల్జి పాలమరస్‌లో జరిగిన ప్రమాదంలో కుటుంబ సభ్యులకు నష్టపరహారం కోటి రూపాయలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించారని అదేవిధంగా ఈ బాధిత కుటుంబాన్ని ఆదుకునే విధంగా నష్ట పరిహారంగా కోటి రూపాయలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

## కార్పొరేటర్ జీఎన్నార్ ఆధ్వర్యంలో వాలంటీర్లకు వందనం

గాజువాక, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త



జీవీఎంసీ 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు (జీఎన్నార్) ఆధ్వర్యంలో గురువారం నక్కవానిపాలెం వైకాపా కార్యాలయంలో వాలెంటీర్లకు వందనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త ఆడారి ఆనందకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని వాలెంటీర్లకు ప్రశంసా పత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో కలిదండి బద్రీనాథ్, దాడి సత్యనారాయణ, గల్ల శ్రీను, బోగవెల్లి నాగభూషణం, వార్డు అధ్యక్షులు పరపల మహేష్ సచివాలయం కన్వీనర్లు కొట్నాన రవి, గుండపు అశోక్, పెంట్ల బాలకృష్ణ, మీసాల సత్యనారాయణ, శరగడం గంగరాజు, వాలెంటీర్లు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆదుకున్న ఆడారి ఆనంద్ కుమార్

గాజువాక, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త



పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 40వ వార్డ్ ఏకెసి కాలనీలో తెలుగుదేశం నాయకులు కళ్ళూరి రామారావు కుటుంబం, నివాసం ఉంటున్నారు. కళ్ళూరి సురేష్, కళ్ళూరి రత్నకుమారి దంపతుల, పాప కళ్ళూరి వేదవిక (8 నెలలచిన్నారి) పుట్టినప్పటినుండి లివర్ డిసీజ్ వలన ఇబ్బంది పడుతుంది. డాక్టర్లు ఆ చిన్నారికి ఆపరేషన్ చెయ్యడానికి రూ.30లక్షలు ఖర్చు అవుతుందని చెప్పారు. 25 లక్షలవరకు కిమ్స్ ఐకాన్ హాస్పిటల్ వారు సమకూర్చగా, మిగిలిన డబ్బులు కోసం ఇబ్బంది పడుతూ ఉండగా 40వ వార్డ్ కార్పోరేటర్ గుండపు నాగేశ్వరరావు ద్వారా పశ్చిమ నియోజకవర్గం వైకాపా సమన్వయ కర్త ఆడారి ఆనంద్ కుమార్‌ను సంప్రదించగా పార్టీలకు అతీతంగా చిన్నారి వివరాలు తీసుకుని వెంటనే కిమ్స్ ఐకాన్ హాస్పిటల్ వారితో మాట్లాడి మిగిలిన 5లక్షలు తాను భరిస్తానని వెంటనే చిన్నారి ఆపరేషన్‌కి ఏర్పాట్లు చేయమని చెప్పడం జరిగింది. ఆనంద్ కుమార్ మంచిమనసుకు పాప తల్లిదండ్రులు ఆనంద్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మా భూములకు నష్టపరిహారం ఇప్పించండి



నక్కపల్లి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

సాగులో ఉన్న మాభూములకు నష్ట పరిహారం ఇప్పించాలని రీసర్వే డిటి ఈశ్వరరావుకు రాజయ్య పేట మత్స్యకారులు వినతి పత్రం అందజేశారు. గురువారం మత్స్యకార నాయకుడు పిక్కి కోదండరావు ఆధ్వర్యంలో డిటిని కలిసి వారు మా గ్రామంలో భూములు ఏపిఐఐసి వారు భూములు తీసుకొని ఉన్నారు. 30సం.లుగా సాగులో ఉన్నామని, మా భూములకు నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో సర్వే అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిక్కి కోటీ, మైలపిల్లి కాశి, కారే గుర్రన్న, కోదండరావు, పిక్కి మణి, కారే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఈ.వీ.ఎం. స్ట్రాంగ్ రూమ్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

ఎస్పీ కార్యాలయం పక్కన గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్ (గొడౌన్)ను గురువారం జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తనిఖీ చేశారు. నెలవారి తనిఖీలో భాగంగా ఆయన ఆ ప్రాంతాన్ని, సీల్‌ను, సి.సి.టీవీల పుటేజ్‌లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె.వి.మురళీకృష్ణ, అడిషనల్ ఎస్.పి. బి.విజయభాస్కర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, డి.టి. ఎ.రవిబాబు పాల్గొన్నారు.

## పాయకరావుపేట నియోజకవర్గం ఎలక్షన్ డిటిగా చైనులు..



నక్కపల్లి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దారుగా సివి చైన్లు నియమితులయ్యారు. ఈ మేరకు ఇక్కడ పనిచేసిన తాతాచార్యులు బదిలీపై అనకాపల్లి ఆర్డీవో కార్యాలయానికి వెళ్లారు. ఆయన స్థానంలో చైన్లు గురువారం బాధ్యతలు చేపట్టారు.

## జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఆకస్మిక తనిఖీ



నక్కపల్లి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

గుడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9గం.ల వరకు 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను జిల్లా ఉప విద్యాశాఖాధి కారి పెన్నాడ అప్పారావు బుధవారం రాత్రి 7గం.లకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యా ర్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. వారు చెప్పిన జవాబులు విని సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు పరీక్షలు పట్ల భయం పోయేలా వారిలో ఆత్మవిశ్వాసం నింపే మంచి సందేశాన్ని ఇచ్చారు. తదుపరి ధాతల సహాయంతో ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని ఆయన చేతులు మీదుగా విద్యార్థులకు అందించారు. ఉపాధ్యాయులు చేస్తున్న ఇటువంటి మంచి కార్యక్రమం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను ప్రశంశించారు. ప్రత్యేక తరగతులు పట్ల ఉపాధ్యాయులకు తగు సలహాలు, సూచనలు అందించారు. పాఠశాల హెచ్.ఏం. నాగన్నదొర ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు మహేశ్వరీ, సుధాలక్ష్మి, పీ.డీ. కుందూరు రాజు, ఎ.పి.టి.ఎఫ్. మండల అధ్యక్షులు సునీల్, పి.ఆర్.టి.యు. మండల కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ పైన విస్తృత ప్రచారం

నక్కపల్లి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త



బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమంలో భాగంగా శంఖారావం కార్యక్రమాన్ని కొనసాగింపులో భాగంగా ప్రజలకు 2024 ఎన్నికల్లో టిడిపి జనసేన ఉమ్మడి కలయికతో ఇచ్చే హామీలపై విస్తృతస్థాయిలో నక్కపల్లి పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో ఇంటింటికి టిడిపి జనసేన అధికారంలోకి వస్తే మీకు ఇచ్చే గ్యారెంటీ ఇది అంటూ తెలియజేస్తున్నారు. పలు పథకాలపై వివరిస్తున్నారు. మండలాల్లోని నక్కపల్లి శివారు అప్పల పాయకరావుపేటలో టౌన్ పార్టీ అధ్యక్షులు అద్దూరి లోవరాజు, మీసాల ఉమామహేశ్వరరావు, అల్లాడ తాతారావు, అజీమ్‌లు కలిసి వివరించారు.

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ఏర్పాట్లు పూర్తి



నక్కపల్లి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త

శుక్రవారం నుంచి నక్కపల్లి కేంద్రంగా జరిగే ఇంటర్ పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు పరీక్ష కేంద్రాలను గురువారం సీఐ అంబటి విజయకుమార్ పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు శుక్రవారం నుంచి మార్చి వరకు పరీక్షలు జరగనున్నాయి. నక్కపల్లి జూనియర్ కళాశాల రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఎండలు అధికంగా ఉండటంతో విద్యార్థులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు పరీక్షలు జరుగుతున్న కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందని సీఐ అంబటి విజయకుమార్ తెలిపారు. ఈ సంవత్సరంలో జరుగుతున్న పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలతో పాటు ప్రతి తరగతి గదికి ఏర్పాటు చేశారని కళాశాల ప్రిన్సిపాల్ కే.శైలజ చెప్పారు. ఉదయం 9 గంటల నుంచి 12 వరకు పరీక్షలు జరగనున్నాయని కేంద్రానికి ఉదయం 8:30కే చేరుకోవాలని సూచించారు. పరీక్షలు సజావుగా జరిగేందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.

01-3pg7exHMNWJQE.qxd:01-3pg7exHMNWJQE.qxd 1/1/02 8:00 AM Page 1



# ప్రత్తిపాటి కుమారుడు శరత్‌బాబు అరెస్ట్‌ను ఖండిస్తూ నిరసన

## జాతీయ రహదారిపై ఆందోళన, సిఎంకు వ్యతిరేకంగా నినాదాలు, గడ్డిబొమ్మ దహనం



శరత్ అరెస్టును నిరసిస్తూ జాతీయ రహదారిపై ముఖ్యమంత్రి జగన్ గడ్డిబొమ్మను దగ్ధం చేస్తున్న టిడిపి శ్రేణులు

**చిలకలూరిపేట,ఫిబ్రవరి29,ప్రభాతవార్త:** మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్‌బాబును అక్రమంగా అరెస్టు చేశారంటూ టిడిపి శ్రేణులు ప్రత్తిపాటి నివాసం వద్ద ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పెద్దఎత్తున ప్రత్తిపాటి నివాసంనుంచి పార్టీ శ్రేణులు ప్రదర్శనగా బయలుదేరి జాతీయ రహదారిపై ముఖ్య మంత్రి దిష్టిబొమ్మను దగ్గం చేశారు. ఈ సందర్భంగా వారు ఇదేమిరాజ్యం, ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం,దోపిడి రాజ్యం అంటూ నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి సలహామీదనే అదికారులు శరత్‌పై అక్రమ కేసుపెట్టి అదుపులోకి తీసుకున్నారని అన్నారు. వారు చెప్పే కంపెనీకి శరత్‌బాబుకి కానీ,ప్రత్తిపాటి కుటుంబసభ్యులకు కానీ సంబందంలేదని వారెవరూ దానిలో డైరక్టర్లుగా కానీ, షేర్ హోల్డర్స్‌గా లేరని టిడిపి నాయకులు ఈ సందర్భంగా వివరించారు. వెంటనే శరత్‌బాబుపై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈ అరెస్ట్‌ను మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు,తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావులు ఖండిస్తూ ఈ ప్రభుత్వం అభివృద్ది చేయడం చేతకాక తప్పుడు కేసులు పెట్టి వేదిస్తుందని అన్నారు. ఎన్నికేసులు పెట్టినా ఎన్నివేదింపులకు గురిచేసినా మా నాయకులు భయపడరని, న్యాయపరంగా అన్ని కేసులు ఎదుర్కొంటామని వారు వివరించారు. రాబోయే ఎన్నికలలో ప్రత్తిపాటిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని వారు ఈ సందర్భంగా వివరించారు.



## పత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు

**విజయవాడ,ఫి బ్రవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్‌ను గురువారం విజయవాడలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.జీఎస్టీ ఎగవేతకు పాల్పడ్డారన్న ఆరోపణలపై మాచవరం పోలీసు స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదైంది.శరత్‌కు చెందిన అవెక్సా కంపెనీపై 2020లో ఐటీ దాడులు జరిగాయి.ఈ సందర్భంలో జీఎస్టీ విభాగం ఆయనపై అనేక ఆరోపణలు వచ్చాయి మనిలాండరింగ్ ఆరోపణలు చేసింది,జీఎస్టీ విభాగం ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు నమోదు చేసారు.దీనిపై మాచవరం పోలీసులు విచారణనంతరం పత్తిపాటి శరత్‌ను అదుపులోకి తీసుకున్నారు..శరత్ హైదారాబాద్‌లోని బంజారా హిల్స్‌లో నివాసం ఉంటున్నారు.చిలకలూరి పేట టీడీపీ అభ్యర్ధిగా ఉన్న పత్తిపాటి పుల్లారావు ఎన్నికల సమయంలో ఇబ్బంది పెట్టేందుకే ఇలాంటి చర్యలను ప్రభుత్వం చేపడుతున్నారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.అధికార పార్టీ నేతలు పోలీసులతో కుమ్మక్కయ్యారని ఆరోపించారు.పత్తిపాటి శరత్‌ను వెంటనే విడుదల చేయాలని టీడీపీ నేతలు డిమాండ్ ఇది అక్రమకేసు,రాజకీయ కుట్ర విజయవాడ పోలీసులు పన్ను ఎగవేత పేరిట అక్రమకేసులో తన కుమారుడు శరత్‌ను అరెస్ట్ చేయడం రాజకీయ కుట్రని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు ఆరోపించారు.తనకు కుమారుడికి ఏ కంపెనీలేదన్నారు.ఏ కంపెనీలేని తన కుమారుడిపై జీఎస్టీ ఎగవేత,మనిలాండరింగ్ ఆరోపణలు చేసారన్నారు.ఏ కంపెనీతోను తన కుమారుడికి లావాదేవిలు లేని తన కుమారుడికి జీఎస్టీ ఎగవేతతో సంబంధం ఏంటని పత్తిపాటి ప్రశ్నించారు.తక్షణం ఈ కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేసారు.దీనిపై న్యాయపోరాటం చేస్తామన్నారు.

# పవన్‌కి నాలుగో భార్య నాదెండ్ల

## - చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌కి మొగుడు సిఎం జగన్



**మంత్రి అంబటి రాంబాబు**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :** పవన్‌కి నాలుగో పెళ్ళాం నాదెండ్ల మనోహార్ అని , చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌కి మొగుడు సీఎం జగన్ అని చంద్ర బాబు గెలవటమే కష్టం ఇక పవన్ కళ్యాణ్ ఎలా గెలుస్తాడని అగ్నికి వాయువు తోడైతే నాశనమేనని చంద్రబాబు చచ్చు సామెతలు చెప్పారంటూ మంత్రి అంబటి రాంబాబు చంద్రబాబు నాయుడు పవన్‌లపై ఘాటుగా వ్యాఖ్యానించారు. రాజమహేంద్రవరం సెల్టన్ టవర్‌లో జరిగిన మీడియా సమావేశంలో అంబటి రాంబాబు మాట్లాడుతూ నిన్న తాడేపల్లిగూడెంలో జరిగిన జనసేన టిడిపి కార్యక్రమం అట్టర్ ఫ్లాప్ అయ్యిందని ఎద్దేవా చేశారు. తాడేపల్లిలో జరిగిన సభ జెండాల సభ తప్పితే రాజకీయ సభ కాదని, పవన్‌కళ్యాణ్ రాజకీయాలకు పనికిరాని అసమర్దుడని తెలిపారు. జగన్మోహనరెడ్డి గురించి మాట్లాడే నైతిక హక్కు లేని వాడు పవన్ అని తెలిపారు. నీ యొక్క నాలుగో పెళ్ళాం ఎవరో కాదు నాదెండ్ల మనోహార్. జగన్ మీ అందరికీ మొగుడని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడికి తెలుగుదేశం పార్టీకి పవర్ స్టార్లు కావాలి గాని మా వైఎస్సార్‌సిపి పార్టీ నాయకులకు ఏకైక స్టార్ జగనే. రహస్యంగా నీ జనసైనికులను అడుగు ఎవరు గొప్ప అని, వారి నుంచి వచ్చే సమాధానం జగన్.

చంద్రబాబు స్కిల్ స్కాం కేసులో జైలుకి వెళ్తే విలపించేశాడు మరి ముద్రగడను వేధించినప్పుడు పవన్‌కు బాధ వేయలేదా అని ప్రశ్నించారు. వంగవీటిని దారుణంగా హత్య చేసినప్పుడు నీకు బాధ కలగలేదా అని పవన్ కళ్యాణ్‌ను ప్రశ్నించారు. మీరు ఎన్ని కుతంత్రాలు పన్నినా 2024లో వైఎస్సార్‌సిపి పార్టీ 175/175 సీట్లు గెలిచి మళ్ళీ జగన్‌ను సీఎం చేస్తారని హితభోధ చేశారు.

# వైఎస్సార్సీ నుండి టిడిపిలో చేరిన 50 కుటుంబాలు



అధికార వైఎస్ఆర్‌సిపి నుండి షేర్‌మహ్మద్‌పేట, చిల్లకల్లు గ్రామాలకు చెందిన కార్యకర్తలు, గ్రామస్థాయి నాయకులను టిడిపిలోకి స్వాగతిస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్, టిడిపి నాయకులు.

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :** ఎన్నికల నగారా మోగే సమయం దగ్గరపడుతుండగా ప్రధాన రాజకీయపార్టీల వ్యూహ, ప్రతివ్యూహాలు క్రమక్రమంగా గ్రామ, గ్రామాన వేళ్ళూను కుంటున్నాయి. ఈక్రమంలో గురువారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ నుండి ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలోకి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు చేరారు. టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ, జగ్గయ్యపేట అసెంబ్లీ ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అధికార వైఎస్ఆర్‌సిపి నుండి జగ్గయ్యపేట మండలంలోని చిల్లకల్లు, షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన 50 కుటుంబాల కార్యకర్తలు, గ్రామస్థాయి నాయకులను టిడిపిలోకి స్వాగతించారు. వారికి పార్టీ కండువాలు కప్పి అభినందించారు. కార్యక్రమంలో మాజీమున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావుతోపాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు. చంద్రబాబు, లోకేష్ నాయకత్వాన్ని నమ్ముతూ తిరిగి తెలుగుదేశం అధికారంలోకి రావాలని, జగ్గయ్యపేట నుండి రాజగోపాల్ భారీ మెజార్టీతో గెలవాలని తాను శక్తివంచన లేకుండా కృషిచేస్తామని వారు వాగ్దానం చేశారు.

# నేడు ఎన్ఎస్‌పి కుడి కాల్వ ద్వారా ఏపీకీ మూడు టీఎంసీల నీటి విడుదల

**విజయవాడ,ఫి బ్రవరి29,ప్రభాతవార్తప్రతినిధి:** నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి ఆంధ్రప్రదేశ్‌కు మూడు టీఎంసీల నీటిని విడుదల చేసేందుకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు(కెఆర్ఎంబీ) అనుమతినిచ్చింది. సాగర్ కుడి కాల్వ హెడ్ రెగ్యులేటర్ ద్వారా శుక్రవారం ఉదయం 11గంటలకు నీరు విడుదల చేయాలని నిర్ణయించింది. కెఆర్ఎంబీ అధికారుల సమక్షంలో నీటి విడుదల జరుగుతుందని ఇందుకు సంబంధించిన ఉత్తర్వులో బోర్డు పేర్కొంది. కుడి కాల్వ ఆయకట్టుకు ఇప్పుడు నీటి అవశ్యకత అధికంగా ఉన్న నేపథ్యంలో కెఆర్ఎంబీ నిర్ణయం ప్రయోజనకరంగా మారనున్నది

# జగ్గయ్యపేట ప్రభుత్వవైద్యశాలలో వైద్యసేవలు, నాణ్యతా ప్రమాణాలు, పరిశుభ్రతల తనిఖీ



ప్రభుత్వవైద్యశాలను సందర్శించి, వివరాలు నమోదుచేసుకున్న కాయకల్ప్ అసెస్మెంట్ ప్రతినిధులు.

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలోని జగ్గయ్యపేట ప్రభుత్వవైద్యశాలను కాయకల్ప్ అసెస్మెంట్ అధికారుల బృందం గురువారం ఆకస్మికంగా తనిఖీచేశారు. కాయకల్ప్ అసెస్మెంట్ రాష్ట్ర కన్సల్టెంట్ ఉఎన్‌డిపి ఎస్‌పిఒ డాక్టర్ జోషా అభిషేక్, విహెచ్ఎస్ఎన్‌సి కన్సల్టెంట్ సురేష్, జిల్లా క్వాలిటీ కంట్రోల్ నిపుణురాలు షీబా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆళ్ళ హరీష్ వారికి ఆసుపత్రిలో కొనసాగుతున్న సేవలు, అన్ని విభాగాల నిర్వహణ తీరుతెను ్నలు, జరుగుతున్న అభివృద్ధి పనులు

గురించి వివరించారు. వైద్యసేవలతోపాటు ఆసుపత్రిలో పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, పర్యావరణం, నాణ్యతా ప్రమాణాల పాటింపు, రికార్డులను పరిశీలించిన అధికారుల బృందం సంతృప్తివ్యక్తంచేశారు.

# ఆంధ్రప్రదేశ్‌లో 2023-24 వరకు ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ

**విజయవాడ,ఫిబ్రవరి29,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో 2023-24 వరకు ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీని మాఫీ చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలో ఒకే విడత కింద వడ్డీ మాఫీ చేస్తున్నట్లు ఆదేశాలు ఇచ్చింది.2024 మార్చి 31లోపు పన్ను ఒకేసారి లేదా వాయిదాల్లో చెల్లిస్తేనే వడ్డీ మాఫీ వర్తిస్తుందని పేర్కొంది.

గతంలో వడ్డీ చెల్లించి ఉంటే పన్నుల్లో సర్దుబాటు చేస్తామని స్పష్టం చేసింది. కొవిడ్ వేళ ఇబ్బందులపై క్రెడాయి వంటి అసోషియేషన్ల విజ్ఞప్తుల మూరకు వడ్డీ మాఫీ చేస్తున్నట్లు పురపాలక ప్రత్యేక కార్యదర్శి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

దీని వలన ఆస్తిదారులకు మంచి ప్రయోజనం ఉంటుందని పురపాలక పట్టణాభివృద్ధి శాఖ చెబుతుంది.

# శ్రీరేణుకాదేవి అమ్మవారికి పంచామృతాల అభిషేకం

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త :** ప్రాణమున్న వారికి, పశుపక్షాదులు సైతం తలమీదుగా నీరు ప్రవహించేప్పుడు కన్నులు మూసుకోవటం సహజం. అయితే దేవాలయంలో గర్భాలయంలో గల అమ్మవారికి అభిషేకం జరుగుతున్నప్పుడు అమ్మవారు నేత్రాలు తెరుస్తూ, మూస్తూ దర్శనమిస్తున్న సంఘటన ఒకటి ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో భక్తులను తన్మయంతో మంత్రముగ్ధుల్ని చేస్తోంది. జగ్గయ్యపేట చెరువు బజారులో వేంచేసివున్న శ్రీరేణుకాదేవి అమ్మవారి ఆలయంలో 16 రోజుల క్రితం అత్యంత వైభవంగా జీవధ్వజ ప్రతిష్టను నిర్వహించారు. ప్రతిష్ట జరిగి పదహారు రోజులు పూర్తయిన సందర్భంగా వేదపండితులు, సా ్ధనిక శ్రీకనకదుర్గమ్మవారి దేవస్థాన ప్రధాన అర్చకులు శ్రీస్వర్ణఅయ్యప్ప దీక్షితుల ఆధ్వర్యంలో గురువారం అమ్మవారిని పలు విధాలుగా అభిషేకాది అర్చనలు నిర్వహించారు.



# రూ.29కోట్లతో శివం టు శివం రోడ్డు

## రూ.4.5కోట్లతో ఆనకట్ట ఆధునీకరణ

### భూమి పూజలు జరిపిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 29 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో నభూతో అన్నట్లు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.ఈ నేపధ్యంలో గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యంలు ముఖ్యఅతిధులుగా హాజరై భూమి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు.వ్యాఖ్యాతగా గుమ్మడి బాలకృష్ణయ్య వ్యవహారించగా మరో ముఖ్యఅతిధిగా ఆర్‌టిసి వైస్ ఛైర్మెన్ మిద్దెల హరి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ తాము ఛైర్మెన్‌గా బాధ్యతలు నిర్వహించిన రెండేళ్ళలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ముఖ్యంగా పురాతన ఆలయాలకు కొత్త రూపు రేఖలు దిద్దామన్నారు. అనుబంధ ఆలయాలను శోభాయమానంగా తీర్చి దిద్దామన్నారు. ఎందరో దాతలో ఆలయానికి వితరణలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకుఅ వకాశం కల్పించామని వివరించారు. యువ నాయకుడు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చొరవతో సుమారు రూ.200కోట్ల అభివృద్ధి పనులను నిర్వహించామన్నారు.

**అభివృద్ధి పనులకు భూమి పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయం చేపట్టబోయే అభివృద్ధి పనులకు గురువారం శాస్త్రోక్తంగా, సాంప్రదాయబద్దంగా వేదపండితుల వేద మంత్రాలను పఠిస్తుండగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి,ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం హాజరై నిర్వహించారు. ఎంతో కాలంగా ఓ కుటుంబం పరిపాలించినా సాధించలేని శివం టు శివం రోడ్డును రూ.29కోట్లతో చేపట్టారు. అలాగే స్వర్ణముఖి ఆనకట్ట ఎడమవైపు సుందరీకరణ ఒరెండవ దశ పనులను రూ.4.5కోట్లతో చేపట్టారు. ఇక కనకదుర్గమ్మ ఆలయ విస్తరణ అభివృద్ధి పనులను రూ.3.2కోట్లతో చేపట్టారు.ఈ పనులకు భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించారు.

**అభివృద్ధియే అజెండాగా పరిపాలన:** శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకుమాట చెప్పి మడమ తిప్పటం తనకు అలవాటు లేదని శాసనసభ్యుడు వివరించారు. దేవాలయం,పట్టణం, నియోజకవర్గ అభివృద్ధియే అజెండాగా పనులు చేపడుతున్నామన్నారు. గతంలో పరిపాలించిన వారు పట్టించుకోని గిరిప్రదక్షణ రోడ్డును చేపట్టి పూర్తి చేసామన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలను ప్రజలు నచ్చే,మెచ్చే రీతిలో నిర్వహించామన్నారు.ఇక ప్రజలకు ఎల్ల వేళల్లో అందుబాటులో ఉంటూ పరిపాలన సాగించామన్నారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉన్నామన్నారు. కరోనా కష్ట కాలంలో తాము ఇబ్బందులు ఎదుర్కొన్నా ప్రజల సంక్షేమానికి పాటుపడ్డామన్నారు.శ్మశానికి సంబంధించి పట్టణ వాసులు కోర్టులను కూడా ఆశ్రయించారన్నారు.కానీ తాను చొరవ చూపి నిర్మించామన్నారు. ఇక నిరుపేదలకు రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పాతిక వేల ఇళ్ళను ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందించినఘనత ఈ నియోజకవర్గానికే దక్కిందన్నారు. ఇలా ఒకటా రెండా అని ఎంఎల్ఏ వివరించారు.పట్టణాభివృద్ధి దేవస్థానం అభివృద్ధి ఒకదానితో ఒకటి ముడిపడి ఉందన్నారు.ఈ సమావేశంలో బుజ్జిరెడ్డి,వడ్లతాంగాళ్ బాలాజి ప్రసాద్‌రెడ్డి బోర్డు సభ్యులు,ప్రత్యేకాహ్వానితులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సభకు ముందు రిటైర్డ్ విద్యుత్ ఉద్యోగి అక్బర్‌బాషా అందించిన శివతత్వం ప్రసంగం అందరిని ఆకట్టుకుంది.

# బాబు సభను విజయవంతం చేయండి

## ఏర్పాట్లను పరిశీలించిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా టిడిపి నాయకులు

**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త** మార్చి2వ తేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సభను విజయవంతం చేసే దిశగా తెలుగుదేశం క్యాడర్ భారీ సన్నాహాలు చేస్తున్నారు. నెల్లూరు రూరల్ కనపర్తిపాడు వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్లో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి జిల్లా టీడీపీ నాయకులు సభ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ నేపథ్యంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి నారాయణ, జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, జిల్లా ముఖ్య నేతలు సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామాకి కారణం ఆత్మగౌరవం లేని చోట ఎవరు ఉండలేరని అందుకనే ఆయన పార్టీకి రాజీనామా చేశారని చెప్పారు. వేమిరెడ్డి లాంటి మంచి వ్యక్తి సమాజానికి అవసరం, అలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండాలి. ప్రజలకి మంచి జరగాలంటే మంచి నాయకులు అవసరం కాబట్టి ఆయన్ని మా పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. మార్చి2వ తేదీ ఆంధ్ర రాష్ట్రంలోనే ఒక కొత్త వరవడి రానుంది అన్నారు. నెల్లూరు జిల్లా మొత్తం పదికి పది స్థానాలు టీడీపీ కైవసం చేసుకోనుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని, ఆ పార్టీలో విమడకే వేమిరెడ్డి లాంటి సౌమ్యుడు పార్టీకి రాజీనామా చేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఆయన అన్నారు. ఆయనతో పాటు జిల్లాలో ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మండల నాయకులు,

కార్పొరేటర్లు, కౌన్సిలర్లు చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపీ కండువా కప్పుకోనున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి శ్రీనివాసరెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్లు, తాళ్లపాక అనురాధ, విజయ భాస్కర్‌రెడ్డి, దొడ్డపనేని రాజానాయుడు, పొత్తూరు శైలజ, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, ఖాదర్ భాషా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ నాయకులు, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# 'ప్రత్తిపాటి' కుమారుడి అక్రమ అరెస్టు ముమ్మాటికీ ప్రభుత్వ కక్షసాధింపు చర్యే: చంద్రబాబు

**అమరావతి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల వేళ జగన్ కక్షసాధింపు రాజకీయాలు మరింత తీవ్రమయ్యాయని, ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదంతో వ్యవస్థలను అడ్డుపెట్టుకుని టిడిపి నాయకులను వేధిస్తున్నారని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్‌అక్రమ అరెస్టు అని అన్నారు.. శరత్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.. వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ ద్వారా అక్రమ కేసులు పెట్టి టిడిపి నేతలను టార్గెట్ చేస్తున్నారని అన్నారు. ఎపిఎస్‌డిఆర్ఐ ఎందుకు ఏర్పడింది, దాని అసలు లక్ష్యాలేమిటి? మూడేళ్లుగా వాళ్ళ పెట్టిన కేసులెన్ని? ఎవరిపై కేసులు పెట్టారు? అనే వివరాలు ప్రభుత్వం బయటపెట్టగలదా? అని నిలదీశారు. టిడిపి నేతలను వేధజంచటానికి సిఐడిని తన జేబు సంస్థఆ మార్చుకున్నట్టే, ఇపుడు ఎపిఎస్‌డిఆర్ఐ బెదిరింపులు, వేధింపులు తట్టుకోలేక వివిధ వర్గాల వ్యాపారులు కోర్టుకు వెళ్లింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.

# వేదోక్తంగా దేవతామూర్తులకు పూజాదికాలు

## - రసమనోజ్ఞంగా కొనసాగుతున్న మహాశతావధానం



ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణకు జ్ఞాపిక అందజస్తున్న బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మ

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 29, ప్రభాత'వార్త' :** 2016 కృష్ణా పుష్కరాల సందర్భంగా తొలగించిన 7 ఆలయాలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సతీసమేతంగా పాల్గొని పునఃప్రారంభించారు. సీతమ్మవారి పాదాల వద్ద దక్షిణముఖ ఆంజనేయస్వామి ఆలయం, సీతమ్మవారి పాదాలు, కృష్ణలంకలోని శ్రీ సీతారామలక్ష్మణ సమేత శ్రీ దాసాంజనేయ స్వామి వార్ల దేవస్థానం, తుమ్మలపల్లి కళాక్షేత్రం ప్రక్కన శ్రీ వీరబాబు దేవస్థానం, విజయవాడ గోసంరక్షణ సంఘంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం, రథం సెంటర్ వద్ద బొడ్డుబొమ్మ, ఇంద్రకీలాద్రి తొలిమెట్టు వద్ద శ్రీ ఆంజనేయస్వామి, వినాయకస్వామివార్ల దేవాలయంలను ప్రారంభించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**- రసమనోజ్ఞంగా మహాశతావధానం :** 126 మంది పృశ్ఛకులతో ఏకకాలంలో వారడిగిన ప్రశ్నల పరంపరకు ఆశువుగా ఒకరి తర్వాత ఒకరికి సమాధానాలిస్తూ సాగుతున్న మహాశతావధానం గురువారం రసమనోజ్ఞంగా కొనసాగింది. మహాకవి అవధాన సరస్వతి పీఠాధీశుడు, బృహత్ ద్విసహస్రావధాని డా మాడుగుల నాగఫణి శర్మ పృశ్ఛకులందరికి ఇస్తున్న సమాధానాల పరంపర వీక్షకుల మన్ననలందుకుంది. గురువారం నాలుగోరోజు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, దేవదాయ శాఖ, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన నిర్వహణలో విజయవాడ శ్రీ తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో డా మాడుగుల నాగఫణి శర్మ నేతృత్వంలో శ్రీ దుర్గాసౌం దర ్యల హరి మహాశతావధానం వైభవంగా కొనసాగింది. ఈ సందర్భంగా మొత్తం 30 దత్తపదులు, 30 సమస్యలు, 30 వర్ణనలు, ఆశువులు, అప్రస్తుత ప్రసంగాలను డా మాడుగుల నాగఫణి శర్మ తనదైన విద్వత్తుతో అలవోకగా పూరిస్తూంటే ఆహుతులు కరతాళధ్వనులతో హర్షామోదాలు వెల్లడించారు. ఉదయం 9 గంటలకు దేవస్థానం వారి నాదస్వర విద్వాంసులతో కచేరితో వేదపాఠశాల విద్యార్థుల మంత్రోచ్చారణలతో ప్రారంభమై సారస్వత సమారాధనగా కొనసాగింది.

**- మహాశతావధానంలో పాల్గొన్న విఐపిలు:** ఈ మహాశతావధాన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రఘునందనరావు, ఏపి ఉపముఖ్యమంత్రి మరియు దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, ఏపి గవర్నర్ జాయింట్ సెక్రటరి సూర్యప్రకాష్ తదితర ప్రముఖులు పాల్గొని ఆసాంతం కార్యక్రమాన్ని ఆస్వాదించారు. కార్యక్రమానంతరం శ్రీ అమ్మవారి కుంకుమ, ప్రసాదం అందజేశారు.

**- దుర్గమ్మ సేవలో చిలకలూరిపేట స్వామిజి :** అమ్మలగన్న అమ్మ దుర్గమ్మను గురువారం చిలకలూరిపేటకి చెందిన ఆదిపరాశక్తి అమ్మవారి దేవస్థానంకు చెందిన శ్రీశ్రీశ్రీ నిత్య విద్యానంద భారతీ స్వామి వారు దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు. తదుపరి స్వామిజి అనుగ్రహాభాషణం చేశారు.

# ఒక్క నిమిషం ఆలస్యం.. ఆదిలాబాద్‌లో విద్యార్థి ఆత్మహత్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త నెట్‌వర్క్:** తెలంగాణ విద్యాశాఖ ఇంటర్మీడియట్ పరీక్షల సమయంలో ఒక్క నిమిషం ఆలస్యం నిబంధనను అమలుచేస్తూ ఉండటం ఒక విద్యార్థి ఆత్మహత్యకు దారితీసింది. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని మాంగుర్ల గ్రామానికి చెందిన టేకం శివకుమార్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు రాస్తున్నాడు. బుధవారం టీఎస్ఎస్‌డబ్ల్యూఆర్ జూనియర్ కళాశాల వద్ద ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రానికి రెండు నిమిషాలు అలస్యంగా చేరుకున్నాడు. పరీక్ష హాలులోకి ప్రవేశించేందుకు సమయం ముగియడంతో గేట్లు మూసివేశారు. దీనితో పరీక్ష రాయలేకపోయానన్న మనోవేదనకు గురయ్యా డు. సాత్నాల ప్రాజెక్ట్ డ్యామ్ నుంచి నీటిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శివకుమార్ తన తండ్రికి సూసైడ్ లేఖ రాసినట్లు సమాచారం. నిమిషం నిబంధన కారణంగా పరీక్ష రాయలేక పోయానని, ఈ బాధ భరించలేక పోతున్నానని లేఖలో పేర్కొన్నాడు. నన్ను క్షమించండి నాన్న అంటూ తండ్రికి రాసిన లేఖలో పేర్కొన్నాడు. కాగా ఈ ఘటనపై ఆదిలాబాద్ జిల్లా విద్యార్థి, యువజన సంఘాల జేఏసీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు మైనం భాస్కర్ మాట్లాడుతూ ఒక్క నిమిషం నిబంధన పేరుతో విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆరోపించారు. శివకుమార్‌ది ఆత్మహత్య కాదని ప్రభుత్వ హత్యగా భావిస్తున్నట్లు చెప్పాడు. వెంటనే ఈ నిబంధనను ఎత్తివేసి విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు,



### ఇంటర్ సెకండియర్ పరీక్షలో ఒక మాల్‌ప్రాక్టీస్ కేసు

**హైదరాబాద్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గురువారం నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. రాష్ట్రంలో కేవలం ఖమ్మంలో మాత్రమే ఒక మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయింది. రాష్ట్ర వ్యాప్తంగా గురువారం జరిగిన సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2 పరీక్షకు 97.13 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం జరిగిన పరీక్షకు ఇంటర్ బోర్డు నుంచి జోగులాంబ గద్వాల్, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలకు అబ్జర్వర్స్‌ను పంపించినట్టు బోర్డు అధికారులు తెలిపారు. ఖమ్మంలో ఒకటి మాల్‌న ప్రాక్టీస్ కేసు నమోదైనట్టు అధికారులు తెలిపారు.

# భువనేశ్వరిని కలిసిన మాజీ ఎమ్మెల్యే కోళ్ళ

శృంగవరపుకోట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో నారా చంద్రబాబు సతీమణి భువనేశ్వరి గురువారం నిజం గెలవాలి పేరిట విచ్చేసిన పర్యటనలో భాగంగా ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి భువనేశ్వరిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. అలాగే టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు కూడా కోళ్ళ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కోళ్ళ వెంట పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# పిహెచ్‌సి పరిధిలో మార్చి 3 జరగబోయే పల్స్‌పోలియో చుక్కలు కార్యక్రమం

బలిజిపేట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



బలిజిపేట మండల కేంద్రంలో గల పిహెచ్‌సి పరిధిలో మార్చి 3 జరగబోయే పల్స్‌పోలియో చుక్కలు కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంపిడిఒ రమేష్‌నాయుడు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో బలిజిపేట పిహెచ్‌సి సంబదించినటువంటి మెడికల్ ఆఫీసర్ డాక్టర కె.క్రాంతి కిరణ్మయి మాట్లాడుతూ చిన్న పిల్లల భవిష్యత్‌ను మనం కాపాడాలని అందరూ నిబద్దతతో పని చేయాలని చెప్పారు. ప్రతి పిల్లవాడికి పోలియో చుక్కలు తప్పనిసరిగా ఆ రోజు వేసుకునేట్లు అందరూ తగు చర్యలు తీసుకోవాలని దిగువ సిబ్బందికి ఆదేశించడం జరిగింది. అందరూ కలిసికట్టుగా పనిచేస్తే విజయం సాధించవచ్చునని పాల్గొన్నారు. మెడికల్ ఆఫీసర్ 2 మాధురి, కర్ణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎఎన్ఎం ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# జయహో బీసీ విజయవంతం

బలిజిపేట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



మండలంలోని తమం ాడ గ్రామంలో జయ హో బీసీ బుధవారం విజయ వంతం చేసినం దుకు అరుకు పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షుడు బోరాడ రామ్మో హనాయుడు కృతజ్ఞ తలు తెలిపారు. ముఖ్య అతిధిగా పార్వతీ పురం మన్యం నియోజకవర్గ తెలుగుదేశం శాసనసభ అభ్యర్థి బోనాల విజయ్‌చంద్ర పాల్గొని స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశంపార్టీ స్థాపించినప్పటి నుంచి ఇప్పటి వరకు తెలుగుదేశంలో బీసీలకు స్థానం కల్పిస్తూ పెద్దపీట వేశారని అబివర్ణించారు. రాష్ట్రంలో బీసీలు సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఇప్పటి తెలుగుదేశం నారా చంద్రబాబునాయుడు అదే కోణంలో బీసీలకు పెద్దపీట వేశారని ప్రసంగించారు. అరకు పార్లమెంటు బీసీ సెల్ ఇన్‌చార్జి బి.రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ వైఎస్సార్‌సిపి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేపోయిందని కొనియాడారు. రాష్ట్రంలో రాజదాని లేదు పోలవరం లేదు, ప్రభుత్వ ఉద్యోగతి ఒకటవ తారీఖను జీతాలు లేవు, రోడ్డున పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ అద్యక్షుడు వేణునాయుడు, రాంబాబు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్స్‌పోలియో పోస్టర్ ఆవిష్కరణ

కొత్తవలస, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



పిల్లలు అందరికీ పోలియో చుక్కలు వేయించండి, సమాజం నుంచి పోలియో తరిమికొట్టడండి వైద్యాధికారి డాక్టర్ గోపాలకృష్ణ మార్చి 3న జరిగే పల్స్‌పోలియో చుక్కలు వేయాలని తెలిపారు. పిహెచ్‌సి పరిధిలో 19 బూత్‌లలో 1710 మంది పిల్లలకి పోలియో చుక్కలు వేస్తామని తెలిపారు. 4,5 తేదీలలో ఇంటింటికి వెళ్ళి ఎవరైనా వేయలేని వారుంటే పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. గ్రామాలలో మైగ్రేటెడ్ చిల్ర డ్రన్స్, కోళ్ల ఫరాలు, ఇటుకు బట్టీలు దగ్గర నివాసం ఉనన వారిని కవర్ చేయాలని తెలిపారు. సిబ్బంది, ఎంపిహెల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎం, అంగన్వాడీ, ఆశ వర్కర్స్ అందరూ పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి జగదాం, హెచ్.వి.పద్మావతి, హెచ్ ఎస్ ఈశ్వరరావు, పార్మసిస్ట్ ఆశాజ్యోతి, అసిస్టెంట్ సత్యారావు, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

# టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం

రామభద్రపురం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో టీడీపీకి అధికారం ఖాయమని బొబ్బిలి నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి బేబినాయన అన్నారు. రామభద్రపురంలో టీడీపీ కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలు నాయకులు తనను గెలిపించాలని కోరారు. చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్ ఉంటుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చింతల రామకృష్ణ నాయుడులు వెంకటి, మజ్జి రమేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయి.

పార్వతీపురం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



ఉద్యోగి విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి లోచర్ల రమేష్ అన్నారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన ఇ.సూర్యారావును కార్యాలయ సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్చం అందజేసి దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా లోచర్ల రమేష్ మాట్లాడుతూ సర్వీసులో చేరిన ప్రతీ ఒక్క ఉద్యోగికి బదిలీలు, పదవీ విరమణ సాధారణమన్నారు. పనితనంతో ప్రదర్శించిన సేవలే చిరస్థాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు. క్రమశిక్షణతో విధుల్లో సూర్యారావు చూపిన నిబద్దత అంకిత భావం అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అధికరుల పట్ల సూర్యారావు వినయ విధేయతలతో మెలిగేవారిని కొనియాడారు. సహోద్యోగుల బెనిఫిట్స్ సకాలంలో అందేవిధంగా ఆయన చూపిన చొరవ స్ఫూర్తిదాయకమన్నారు. శేష జీవితంలో ఆయురోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం సిబ్బంది సూర్యారావుకుఘనంగా వీడ్కోలు పలికారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి చేతుల మీదుగా జ్ఞాపికను అందజే శారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిఐపి గనేష్‌బాబు, సహాయ కార్యనిర్వాహక సమాచారం ఇంజనీరు ఎం.గణపతి రావు, సహాయ ఇంజనీరు సి.హెచ్ శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ సుజాత, సిబ్బంది పాల్గొన్నా రు.

# అక్కా చెల్లెమ్మల కోసం జగనన్న మహిళా మార్ట్ : డిప్యూటీ సీఎం పీడిక



సాలూరు, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అక్కచెల్లెమ్మల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో జగనన్న మహిళమార్ట్‌లు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా పట్టణంలో మున్సిపాల్ కమిషనర్ ప్రసన్నవాణి, మెప్మా సీఎంఎం పుష్పా ఆధ్వర్యంలో మహిళ మార్ట్‌ను ఏర్పాటు చేయగా ప్రత్యేక ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర, రాష్ట్ర మెప్మా మిషన్ డైరెక్టర్ విజయలక్ష్మి హాజరయ్యారు. గురువారం ఉదయం ఈ కార్యక్రమంలో ముందుగా రాజన్నదొర చేతుల మీదుగా మహిళమార్ట్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తరువాత డిప్యూటీ సీఎం, మెప్మా ఎండి మార్ట్‌లో సేల్స్‌కు పెట్టిన ఎస్.ఎచ్.జి ప్రొడక్ట్స్ అలాగే వివిధ కంపెనీలలో తయారు చేసి ప్రొడక్ట్స పరిశీలించారు. అనంతరం రాజన్నదొర మాట్లాడుతూ ఏ ప్రభుత్వం లోనూ కూడా మహిళలకు ఉపాధి కల్పించే ఇటువంటి మహిళా మార్ట్‌లు పెట్టలేదని ఒక్క జగనన్న ప్రభుత్వం అక్కా చెల్లమ్మల ఆర్థిక అభివృద్ధి కోసం ఇటువంటి మార్ట్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఎం.డి విజయలక్ష్మి, చైర్స్ పర్సన్ ఈశ్వరమ్మ, సూరిబాబు, గిరి, రఘు, రాపాక మాధవరావు, రమణ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణానికి ప్రాధాన్యత ఎమ్మెల్యే

కురుపాం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



కురుపాం నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి మొదట ప్రాధాన్యత ఇస్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. గురువారం కురుపాం నుంచి మండ వరకు 3.90 కోట్ల రూపాయలు సిఎంఒ నిధులతో రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన ఎమ్మెలే ్య పాముల పుష్పశ్రీవాణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లి సుజాత, జిల్లా కోఅప్షన్ సభులు షేక్ నిషార్, వైసిపి జిల్లా ప్రతినిధి నాగేశ్వరరావు, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అందవరపు కోటేశ్వరరావు, సర్పంచ్ గార సుజాత, ఎంపిటిసి బంగారునాయుడు, స్వామి, సంతోషి తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# ఎస్.కోట టీడీపీ టిక్కెట్ గొంపకృష్ణకేనా?

లక్కవరపుకోట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



ఎస్.కోట నియోజకవర్గంలో టీడీపీ పార్టీ నుంచి ఎమ్మెల్యే టిక్కెట్ కోసం యువ నాయకుడు రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి గొంప కృష్ణ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి కోళ్ళ లలితకుమారీలు పోటాపోటీగా ప్రయత్నిస్తూ అంతే పోటాపోటీగా పార్టీ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే వీరిద్దరి మధ్య సయోధ్య కుదరక టీడీపీ క్యాడర్‌లో నాయకులు రెండు వర్గాలుగా చీలిపోయి ప్రచారం చేస్తున్నారు. ఈ మధ్య లోకేష్ శంఖారావం సభకు జనాలను తరలించడంలో కూడా అంతే పోటీ పడ్డారు. అదిష్టానం ఇద్దరు మధ్య టిక్కెట్ ఎవరికి అనేది తేల్చకపోవడంతో సోంపురం సభలో గొంపకృష్ణకు మాట్లాడే అవకాశం కూడా ఇవ్వకుండా అంతా తానై కోళ్ళ లలికుమారి సభను నడిపించారు. దీంతో లలితమ్మకే టిక్కెట్ అని అందుకే గొంపకు మాట్లాడే అవకాశం కూడా ఇవ్వలేదని అక్కడికి వచ్చిన కార్యకర్తలు అనుకున్నారు. ఇలా అదిష్టానం టిక్కెట్ ఎవరికిచ్చేది తేల్చకుండా నియోజకవర్గ నాయకుల్ని కార్యకర్తలను అయోమయంలో పడేశారు. అయితే టీడీపీ జనసేనల తొలి జాబితా టిక్కెట్స్ ప్రకటించడంతో రెండో జాబితాపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇక్కడ టీడీపీ అభ్యర్థికి టిక్కెట్ ఇవ్వడం ఖాయమని అదిష్టానం నిర్ణయించడంతో లోకల్ సర్వే ఆధారంగా గొంప కృష్ణకు టీడీపీ టిక్కెట్ కేటాయించినట్లు ప్రచారం జరుగుతోంది. ఒకవేళ నిజంగానే గొంపకి టిక్కెట్ ఇస్తే లలితకుమారి వర్గం ఎలా రియాక్ట్ అవుతారో వేచి చూడాలి. ఏదిఏమైనా టీడీలో టికెట్ ఎవరికి ఇచ్చిన ఇగోలు వదిలి కలిసి పని చేస్తే గెలుపు సాధ్యమని, లేదంటే పార్టీకి నష్టం తప్పదని విశ్లేషకులు అంటున్నారు.

# అట్టహాసంగా రాజబంగారమ్మతల్లి ఆలయ ప్రతిష్టా మహోత్సవం

## ఘనంగా జరిగిన గౌరీ కుంకుమ పూజ ప్రముఖుల హాజరు



నెల్లిమర్ల, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త

నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేట ముఖద్వారం వద్ద పునర్నిర్మాణం చేసిన గ్రామ దేవత రాజబంగారమ్మ ఆలయం ప్రతిష్టా మహోత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. ఉదయం 8.10 గంటలకు మండ పున: పూజలు , సువాసనీ పూజ, 108మంది ముత్తైదవులతో గౌరీ కుంకుమ పూజ పెద్దఎత్తున నిర్వహించారు. ఉదయం 11.25 గంటలకు వేద పండితలు యంత్ర సహిత విగ్రహ ప్రతిష్ట కలశ వాహన పూజ, దేవీ దర్శనం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర వ్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ నిర్మాణ కమిటి ప్రతినిధులు చినమద్దిల కుటుంబీకులతో పాటు గ్రామ పెద్దలు, గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ ప్రతిష్టా మహోత్స వాల



కుఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు)తో పాటు అవనాపు విక్రమ్, వైసిపి సీనియర్ నాయకుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్, టిడిపి నాయకులు కంది చంద్రశేఖరరావు, సువ్వాడ రవిశేఖర్, లెంక అప్పలనాయుడు , గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అనంతరం వేలాది మందికి భారీ స్థాయిలో అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.

# 90 మద్యం సీసాలతో వ్యక్తి అరెస్టు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



నెల్లిమర్లలో గురువారం ఉదయం స్తానిక మొయిద జంక్షన్ లో జరిపిన వాహనాల తనిఖీలో నెల్లిమర్లకు చెందిన పి. వెంకట మురళీ వద్ద నుంచి 90 మద ్యం సీసాలను స్వాధీనం చేసుకుని ఆయనను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంటు బ్యూరో నెల్లిమర్ల సిఐ పి.టి.వి కుమార్ చెప్పా రు. ఈ దాడులను జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెం అధికారిణి అస్మాఫర్వీన్ బేగం, అసిస్టెంట్ స్పెషల్ ఎన్‌పోర్స్‌మెంటు అధికారి డివిజె రాజు ఆదేశాల మేరకు తమ శాఖ ఇంటిలిజెన్స్ వింగ్ విజయనగరం సిఐ, డిఎస్ఇఒ సిఐ, సిబ్బంది నిర్వహించారని తెలిపారు.

# దేశానికి రైతు వెన్నెముక జిల్లా వ్యవసాయాధికారి వి.టి రామారావు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



రైతు దేశానికి వెన్నెముక వంటి వాడని, రైతు సమృద్ధి సాధించిననాడు దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని జిల్లా వ్యవసాయ శాఖాధికారి వి.టి రామారావు అన్నారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో గురువారం నిర వ్వహించిన రైతు సమ్మేళనం ముగింపు కార్యక్రమానికి ఆయనముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల మేలు రకాలైన వంగడాలతో పంటలు పండించడం, రసాయనాల వాడకం తగ్గించడం చేయాలని అన్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ శశిభూషణరావు మాట్లడుతూ ప్రతి ఒక్కరు వ్యవసాయ అక్షరాస్యత కలిగి ఉండాలని అన్నారు. అగ్రికల్చర్ బిఎస్‌సి చదివే విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసం కాకుండా అవసరమైతే స్వయం ఉపాధి కింద వ్యవసాయాన్ని తీసుకోవాలని అన్నారు. బ్రెడ్స్ ఎన్‌జిఒ సిఇఒ ఎ.రామకృష్ణంరాజు మాట్లాడుతూ సెంచూరియన్ సహకారంతో వ్యవసాయ ఉత్పత్తుల సంఘాలను (ఎఫ్.పి.ఒ)లను బలోపేతం చేస్తామని అన్నారు. స్మార్ట్ అగ్రికల్చర్ స్కూల్ వల్ల జిల్లా కు విశేష ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. యాజమాన్య ప్రతినిధి ఎస్.రవీంద్ర మాట్లాడుతూ సెంచూరియన్ వ్యవసాయ రంగానికి విశేష కృషి చేస్తున్నదని అన్నారు. రైతులకు సాంకేతిక మెళకుకలను తెలియజేసేందుకు సెంచూరియన్ అందుబాటులో ఉంటుందని ఐక్యూఎసి డీన్ పిఎస్‌వి రమణారావు అన్నారు. సభకు అధ్యక్షత వహించిన అగ్రికల్చర్ స్కూల్ డీన్ డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడి సాధించేందుకు అవసరమైన మెళకువలను అందించడంతో పాటు వారు సమృద్ధి సాధించడానికి అవసరమైన చర్యలుచేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ రైతులుకు ధృవపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి భ్యుడు మధుసూదనరావు, ఐక్యూఎసి డీన్ ప్రొఫెసర్ పిఎస్‌వి రమణారావు, డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, అసిస్టెంట్ డైరెక్టర్ మహారాజన్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసమే టిడిపి,జనసేన కూటమి ఏర్పాటు

## గజపతినగరం కూటమి అభ్యర్థి శ్రీనివాస్



గజపతినగరం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల నాయకులు ఉమ్మడి గా తాడేపల్లి గూడెం నిర వ్వహించిన సభ చూసి తాడేపల్లి లోని సిఎం పాలెస్ దద్దరిల్లిందని గజపతినగరం అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గజపతినగరంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి దొంగలకు వ్యతిరేకంగా టిడిపి , జనసేనపోరాడుతున్నాయని అన్నారు. రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకమని అన్నారు. టిడిపి, జనసేన చేతులు కలిపింది తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని, 5 కోట్ల ప్రజల భవిష్యత్తు కోసం అని ఆయన వివరించారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రజలు పెట్టుకున్న కూటమి ఇదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రాన్ని జగన్మోహనరెడ్డి విధ ్వంసంలోనికి తీసుకువెళ్లారని అన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో డ్రైవర్ సుబ్రహ్మణ్యంను వైసిపి ఎంఎల్‌సి అనంతబాబు హత్య చేసి ఆ మృదదేహాన్ని వారి ఇంటికి డోర్ డెలివరీ చేశారని విమర్ ్శించారు. అన్న క్యాంటీన్‌లను జగన్ రెడ్డి మూయించారనిఅన్నారు జగన్‌కు ఎందుకు ఓటేయాలని ఆయన ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్, మెగా డిఎస్‌సి, ఉచిత ఇసుక ఎక్కడ అని ఆయన ప్రశ్నించారు. ప్రజల ప్రయోజనాల కోసం సూపర్ 6 ని ప్రవేశ పెట్టినల్లు శ్రీనివాస్ చెప్పారు. రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే బ్లూప్రింట్‌టిడిపి దగ్గర ఉందని , ప్రజల సొమ్ము దోచుకోకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఆయన వివరించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి గంట్యాడ శ్రీదేవి, బొండపల్లి మండల మాజీ వైస్ ఎంపిపి బొడ్డు రాము, దత్తిరాజేరు మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్‌కనిమెరక ఎంపిటీసీ పడాల అప్పలనాయుడు, బోడసింగిపేట సర్పంచ్ జానకిరావు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త 25 Glorious years

# పేదలందరికీ స్వంత ఇల్లు ఉండాలనేదే ప్రభుత్వ ధ్యేయం;ఎంఎల్ఏ బొత్స అప్పలనర్సయ్య

గజపతినగరం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



పేదలందరికీ స్వంత ఇళ్ల ఉండాలనేదే తమ వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఎ బొత్స అప్పలనర్స య్య అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గజపతినగరం, దత్తిరాజేరు మండలాలకు చెందిన సుమారు 950 మంది లబ్ధిదారులకు ఇళ్లపట్టాలపై హక్కు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ అప్పలనర్స య్య మాట్లాడారు. నవరత్నాల్లో భాగంగా పేదలందరికీ ఇళ్ల పదకాన్ని సిఎం జగనో ్మహనరెడ్డి రూపొందించారని అన్నారు. ఈ పథకంలో రాష్ట్ర వ్యాప్తంగా 35 లక్షల కుటుంబాలకు ఉచితంగా ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన ఘనత సిఎం జగన్మోహనరెడ్డిదేనని అన్నారు. గజపతినగరం, దత్తిరాజేరు మండలాల్లో 950 మందికి పట్టాలు పంపినీ చేసినట్లు వివరించారు. తమ వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, కార్యక్రమాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ వైసిపి కి ఓటు వేసి సిఎంగా జగన్‌కు అధికారం కట్టబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, జెడ్‌పిటిసి గార తవుడు, పిఎసిఎస్ అద్యక్షుడు కరణం ఆదినారాయణ, సర్పంచ్‌లు నరవ కొండమ్మ, శొంఠ్యాన విజయలక్ష్మి, ఉప సర్పంచ్ మండల సురేష్, మండల స్తాయి అధికారులు, దత్తిరాజేరు జెడ్‌పిటిసి రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీ కర్రి శ్రీదేవి, మాజీ ఎంపీపీ కంది తిరుపతినాయుడు, తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీని వీడి వైసీపీలో చేరిన మాజీ కౌన్సిలర్

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



రాష్ట్రంలో అవినీతి రహితంగా, పారదర్శకంగా పాలన సాగుతుందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. గురువారం 38వ డివిజన్‌కు చెందిన మాజీ కౌన్సిలర్ బొబ్బాది త్రినాదరావు, బొబ్బాది విజయలక్ష్మి తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి డిప్యూటీ స్పీకర్ పార్టీ కండువాలను వేసి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాము చేస్తున్న అభివృద్ధితో పాటు నిరంతరం తాను అందుబాటులో ఉండడం వల్లనే తమ పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయన్నారు. బొబ్బాదిపేట ప్రాంతానికి చెందిన మాజీ కౌన్సిలర్లు త్రినాథ్, విజయలక్ష్మితో పాటు కర్రోతు అప్పారావు, సీతంనాయుడు తదితరులు కోలగట్ల సమక్షంలో వై.ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేయాలని, రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోలగట్ల ఈ సందర్భంగా వారికి సూచించారు. ఎన్నోఏళ్లుగా తెలుగుదేశం పార్టీలో ఉంటూ సేవలు అందించిన మాజీ కౌన్సిలర్ బొబ్బాది త్రినాథరావు, బొబ్బాది విజయలక్ష్మి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభపరిణామమన్నారు. పట్టణంలో అన్ని ప్రాంతాల్లో మౌళిక వసతులను కల్పించి ప్రజలకు చేరువయ్యానన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయ యాదవ్, జోనల్ ఇన్‌చార్జి డాక్టర్ వి.ఎస్.ప్రసాద్, స్థానిక కార్పొరేటర్ తోగురోతు సంధ్యారాణి, 37వ డివిజన్ కార్పొరేటర్ కడియాల రామకృష్ణ, పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైకాపా నుంచి టీడీపీలోకి చేరికలు



విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో చేరికలు జోరందుకున్నాయి. ఇందులో భాగంగా విజయనగరం మండలం రీమాపేట పంచాయ తీకి చెందిన చిల్ల సత్యనారాయణ, తాడ్డి నారాయణప్పడు, శనపతి పైడపునాయుడు, రేవళ్ళ సత్యనారాయణ, తాడ్డి అప్పలనాయుడు, రేగాన ప్రకాశరావుతో పాటు సుమారు వంద కుటుంబాల వారు గురువారం పార్టీ కార్యాలయం అశోక్‌బంగ్లాలో తెలుగుదేశం, జనసేన పార్టీల విజయనగరం శాసనసభ నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి నియోజకవర్గ ఇన్‌చార్జి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు సమక్షంలో వైకాపా నుంచి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి అదితి విజయలక్ష్మి నూతనంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో కూడా అన్ని ప్రాంతాల్లో చేరికలు జరిగాయని తెలిపారు. పార్టీలో చేరిన వారంతా అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలని సూచించారు. ఈ రాష్ట్రానికి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే మంచి జరుగుతుందని అన్నారు. బాబుష్యూరిటీ, భవిష్యత్ గ్యారంటీ వంటి పథకాలను అమలు చేసి సామాన్య మధ్య తరగతి ప్రజల జీవన విధానాన్ని మార్చే శక్తి చంద్రబాబునాయుడుకు ఉందని అందువల్ల ప్రజలంతా ఈసారి సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం తెలుగు దేశంపార్టీ పార్లమెంటరీ ప్రదాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు బొద్దల నర్సింగరావు, గంటా పోలినాయుడు, పట్టణ అద్యక్ష కార్యదర్శులు ప్రసాదుల లక్ష్మీ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు పిళ్ళా విజయ్‌కమార్, అవనాపు విజయ్ తదితరులు పాల్గొన్నారు. కాగా గురువారం ఉదయం 5,7వ డివిజన్లకు చెందిన పలువురు నగర పార్టీ అద్యక్షుడు ప్రసాదుల ప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా అదితి గజపతి రాజు మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో జరిగిన జెండా సభ చూసి వైసీపీ నాయకుల్లో వణుకు మొదలైందన్నారు.

# విద్యార్థినీ విద్యార్థులకు సిరి సహస్ర వితరణ

విజయనగరం అర్బన్, పిబ్రవరి 29 ప్రభాతవార్త



రాజాం మండలంలోని కంచరాం, డోలపేట, పోగిరి గ్రామాల్లోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ గౌరవాధ్యక్షురాలు సిరి సహస్ర పరీక్షలకు సంబంధించిన మెటీరియల్‌ను పంపిణీ చేశారు. పరీక్షల రాసే ముందు ఎటువంటి తొందర పడకుండా, ధీమాతో పరీక్ష రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అవసరమైన స్టేషనరీని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మీ భవిష్యత్ కోసం మీ తల్లిదండ్రులు ఎన్నో కలలు గంటున్నారని ఆ కలలు నెరవేర్చాలని విద్యార్థులను సూచించారు. విద్యార్థుల భవిష్యత్‌కు పదో తరగతే ప్రధమ మెట్టు అని ఆ తరువాత బాగా చదివి మంచి భవిష్యత్‌ను చేజిక ్కించుకోవాలని తద్వారా ఆర్థికంగా మీ కుటుంబాలు బాగుండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిన్నశ్రీను సోల్జర్స్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొబ్బిలి తాహశీల్దార్ గా త్రినాధరావునాయుడు

బొబ్బిలి: పిబ్రవరి 29ప్రభాతవార్త



బొబ్బిలి తాహశీల్దార్‌గా త్రినాధరావునాయుడు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల నిబందన కారణంగా బొబ్బిలిలో ఉన్న కిరణ్‌కుమార్‌కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో త్రినాధరావు బొబ్బిలి వచ్చారు. ఎన్నికల విధుల్లో సక్రమంగా విధులు నిర్వర్తించాలని ఆయన ఈ సందర్భంగా సిబ్బందిని కోరారు. ఎన్నికలలో ఎలాంటి లోపాలు లేకుండా ఓటర్లు జాబితా సిద్ధం చేయాలని అన్నారు.

## అనంత్ అంబానీ పెళ్లివేడుకలో పాప్‌స్టార్స్ సందడి!

దిగ్గజ పారిశ్రామికవేత్త ముఖేస్‌అంబానీ వారసుడు, అనంత్ అంబానీ పెళ్లి సందడిలో దేశ, విదేశాల నుంచి టాప్ సెలబ్రిటీలు హాజరవుతున్నారు. జామ్ నగర్‌లో జామ్ జామ్ అంటూ అనంత్ అంబానీ -రాధిక మర్చంట్ వివాహం వైభవంగా సాగుతోంది.. ప్రీ వెడ్డింగ్ కోసం పాప్‌స్టార్ రిహన్నటీం జామ్‌నగర్‌కు చేరుకుంది.. ఆస్కార్ విజేత, పాపులర్ మ్యూజిక్ డైరెక్టర్ ఆడమ్ బ్లాక్ స్టోన్, అమెరికన్ సింగర్ జెబ్రౌన్, ఈ ఈవెంట్‌కోసం వచ్చినవారిలోఉన్నారు. కాగా ఈఏడాది



అతిపెద్ద వివాహ వేడుకల్లో ఒకటిగా అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ వివాహం పతాకశీర్షికల్లో నిలుస్తోంది. ప్రీవెడ్డింగ్ వేడుకల్లో పాల్గొంటున్న అతిథులు, పెర్ఫామర్ల పేరుకూడ హెడ్‌లైన్స్ లోనిలుస్తు నాయి.. ప్రీవెడ్డింగ్‌కు కేవలం ఒక రోజుమాత్రమే ఉండటంతో బాలీవుడ్ సెలబ్రిటీలు, గ్లోబల్ స్టార్స్ సహా పలువురు అతిథులు ఇప్పటికే గుజరాత్‌లోని జామ్‌నగర్‌కు రావటం జరుగు తోంది. జామ్‌నగర్ విమానాశ్రయం సహా వెడ్డింగ్ వేదిక నుంచి ఫొటోలు,, వీడియోలు వైరల్‌అవు తున్నాయి. ఇదిలా ఉండగా అంబానీ వివాహ వేడుకలో ఆలియా-రణబీర్ ప్రదర్శన కూడ ఉంటుందని ఒకింత టాక్ విన్పిస్తోంది.

## 'సాగు' వంటి మంచి కాన్సెప్ట్ సినిమాలను పోత్సహించాలి: నిహారిక

వంశీ తుమ్మల, హారిక బల్ల ప్రధాన పాత్రలుగా సాగు అనే ఓ ఇండిపెండెంట్ ఫిల్మ్ ఇపుడు అందరినీ ఆకట్టుకుంటోంది.. వినయ్ రత్నం తెరకెక్కించారు.. ఈచిత్రాన్ని డాక్టర్ యశస్వి వంగా నిర్మించారు.. సాగు సినిమా కాన్సెప్ట్ నచ్చి మెగా డాటర్ కొణిదెల నిహారిక ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. ప్రేమ, వివక్షతో నిండిన సమాజాన్ని ఎదురిస్తుంది.. ఓడిస్తుంది...సాగు హరిబాబు , సుబ్బలక్ష్మిల కథ.. వాళ్లకునన అడ్డులు తొలగించుకుని, వాళ్ల ఆశలు, ఆశయాల కోసం పోరాడి వాళ్లకునన బీడు భూమికి నీళ్లు తెచ్చుకుంటారు.. ప్రేమ ఎలాంటి క్లిష్టమైన సవాలునైనా



ఎదుర్కొంటుంది అన్నదానికి నిదర్శనంగా సాగు ఉంటుందన్నారు. నిహారిక మాట్లాడుతూ, సాగు అనే మూవీ నాకు ఎంతో ప్రత్యేకమైందన్నారు.. ఇలాంటి సినిమాను అందరి ముందు తీసుకు రావటం ఆనందంగాఉందన్నారు.. కార్యక్రమంలో దర్శకుడు వినయ్ రత్నం, నటుడు వంశీ,హారిక బల్ల తదితరులు మాట్లాడారు.

## ముచ్చటగా మూడో సినిమా



శ్రీదేవి మూవీస్ పతాకంపై ప్రేక్షకులకు మంచి చిత్రాలు అందించి తన అభి రుచి చాటుకున్నారు ప్రముఖ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్. సమంత నటించిన యశోదతో పాన్‌ఇండియా సక్సెస్ అందు కున్నారు.. క్రికెటర్ ముత్తయ్య మురళీధరన్ బయోపిక్‌కు సమర్పకులుగా వ్యవహరించిన సంగతి తెలిసిందే.. ఇపు డు ఫీల్‌గుడ్ చిత్రాల దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటితో కొత్త సినిమా ప్రారంభిం చటానికి సిద్ధమయ్యారు.. వీరి కలియికలో తొలిసారి జెంటిల్ మన్ హిట్ అందుకుంది.. ఆ తర్వాత సుధీర్‌బాబు,ఆదితీరావు హైదరీ జంటగా సమ్మోహనం వచ్చింది.. ఇపుడు మూడో చిత్రంలో ప్రియదర్శి హీరోగా నటించనున్నారు.. బలగం మూవీతో ఆయ భారీ విజయం అందుకున్న సంగతి తెలిసిందే.. త్వరలో ఈచిత్రం మొదలు కానుంది.. మరిన్ని వివరాలు తెలియజేయనున్నారు.



## ఫ్యాన్స్‌కు అందాల విందు

అందాల భామ మలైకా అరోరా తన అందం, ఫ్యాషన్‌తో ఫ్యాన్స్‌ను ఇట్టే ఆకట్టుకుంటోందనే సంగతి తెలిసిందే. ఇటీవల ఆమె ఫొటో షూట్ చేసింది.. అద్భుతమైన ఎరుపు రంగు గౌనులో కన్పించింది.. ముత్యాలు, స్టైలిష్ స్లీవ్ పొడిగింపులతో నేలను తాకుతూ పొడువైన వస్త్రధారణ ఆమ్మడు మనోహరంగా కన్పించింది.. డైమండ్ రంగులు, చెవిపోగులతో, లైనర్ గ్లామర్‌ను జోడిం చింది.. అంతేకాదు లూజ్‌గా వదిలిన ఆమె హెయిర్ స్టైల్ ఆకట్టుకుంది.. ఈ ఫొటోలను ఫ్యాన్స్ వైరల్ చేస్తూ సంబరపడిపోతున్నారు.

## సెలబ్రిటీ క్రికెట్ లీగ్ ప్రేక్షకులకు కనుల పండుగ: తెలంగాణ మంత్రి 'జూపల్లి'

సెలబ్రిటీ క్రికెట్ లీగ్ ప్రేక్షకులకు కనులపండువ కానుందని, తెలంగాణ టూరిజమ్ ఇందులో భాగం కావటం ఆనందంగా ఉందని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సెలబ్రిటీ క్రికెట్ లీగ్ సీజన్ 10లో భాగంగా మార్చి 1 నుంచి హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో మ్యాచ్‌లు



జరగనున్నా యి.. ఈ నేపథ్యంలో తెలుగు వారి యర్స్ టీం మీడియాతో మాట్లా్ాడింది.. మంత్రి మాట్లాడుతూ, క్రీడాభి మానులు, ప్రేక్షకులను ఈ లీగ్ ద్వారా అలరిస్తునన 8 జట్ల సభ్యులకు, నిర్వాహకులకు అభినందనలు అని తెలిపారు.. కార్యక్రమంలో తెలుగు వారియర్స్ టీమ్ సభ్యుడు హీరో సుధీర్‌బాబు, హీరో అశ్విన్‌బాబు, హీరో సుశాంత్, ఆది, తమన్ తదితరులు మాట్లాడారు.

## బిడ్డకు స్వాగతం పలికేందుకు సిద్ధం..

బాలీవుడ్ స్టార్ జోడీ రణబీర్ సింగ్, దీపికా పడుకొనేలు అభిమా నులకు శుభ'వార్త' తెలిపారు.. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న తియ్యటి వార్త వచ్చేసింది.. ఈ ఏడాది సెప్టెంబర్ లో రణబీర్-దీపిక తమ మొదటి బిడ్డను ప్రపంచంలోకి స్వాగ తించ నున్నట్టు దీపిక ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించింది.. పుట్టబోయే బిడ్డకు అవసరమయ్యే అన్నింటినీ ఇన్‌స్టాలో ఓ డిజైన్ రూపం లో పోస్ట్‌చేశారు. దీంతో ఈ జోడీకి సోషల్ మీడియాలో శుభాకాంక్షల వెల్లువ స్టార్టయ్యింది.. సెలబ్రిటీలు, అభిమా నులు, సినీ



ప్రేక్షకులు, స్నేహతులు అందరూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. కాగా దీపిక టాలీవుడ్‌లో చేసిన 'కల్కి 2898' మూవీతో లాంచ్ అవుతున్న సంగతి తెలిసిందే.. ఇప్పటికే ఆమె షూటింగ్‌లో పాల్గొ నటం కూడ జరిగింది.. కల్కి మూవీ మే 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. అంతేకాకుండా దీపిక బాలీవుడ్‌లో సింగం ఎగైన్ మూవీలో నటిస్తోంది.

## 'ఆపరేషన్ వాలెంటైన్' ప్రేక్షకులు గర్వపడేలా ఉంటుంది

### నిర్మాతలు సిద్ధుముద్దా, నందకుమార్ అబ్బినేని

**మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ ఎయిర్‌ఫోర్స్ యాక్షనర్ 'ఆపరేషన్ వాలెంటైన్'.. శక్తి ప్రతాప్‌సింగ్ హడా దర్శకత్వం వహించారు.. సోనీ పిక్చర్స్ ఇంటర్నేషన్ ప్రొడక్షన్స్, సిద్ధు ముద్దా రినైసన్స్ పిక్చర్స్ నిర్మించారు.. గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్ , నందుకుమార్ అబ్బినేని సహనిరానమతలు.. టీజర్, ట్రైలర్, ప్రమోషన్ కంటెంట్ ప్రేక్షకులను అద్భుతంగా ఆకట్టుకోవటంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.... ఈచిత్రం మార్చి 1న తెలుగు హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో నిర్మాతలు సిద్ధు ముద్ధా, నందకుమార్ అబ్బినేని మీడియాతో మాట్లాడారు..**

**'ఆపరేషన్ వాలెంటైన్' ప్రాజెక్టు ఎలా స్టార్ట్ అయ్యింది?**

దర్శకుడు శక్తిప్రతాప్‌సింగ్ చేసిన షార్ట్‌ఫిల్మ్ మాకు,, వరుణ్‌కు చాలా నచ్చింది.. ఫుల్‌లెంగ్త్ ఫీచర్‌ఫిల్మ్‌లా చేయాలనే ప్రయత్నాల్లో దర్శకుడు ఉన్నాపుడు మేం, వరుణ్ కలిసి కథ విన్నాం. కథ విన్న వెంటనే మాకు చాలా నచ్చింది. వెంటనే సినిమా చేయాలని అనుకున్నాం. సోనీ పిక్చర్స్ నిర్మాణ భాగస్వామిగా రావటంతో తెలుగు, హిందీలో చాలా గ్రాండ్‌గా రూపొందించాం.



**కొత్త దర్శకుడికి ఇలాంటి వార్ సబ్జెక్టుతో అవకాశం ఇవ్వటం రిస్క్ అన్పించలేదా?**

దర్శకుడికి చాలా క్లారిటీ ఉంది.. తన విజన్ క్లియర్‌గా ఉంటుంది.. సినిమాకు ఏం కావాలో తనకి తెలుసు.. అలాగే తనకు విఎఫ్‌ఎక్స్‌పై పట్టుకుంది.. తను అదే నేపథ్యం నుంచి వచ్చారు.. ఫైటర్ తర్వాత ఇలాంటి భారీ ఎయిర్ సీక్వెన్స్‌తో ఇండియా వచ్చిన సినిమా ఇదే.. సినిమాను చాలా అద్భుతంగా తీశాడు... చాలాగ్రాండ్‌గా వచ్చింది.. గ్వాలియర్ ఎయిర్ బేస్‌లోసినిమాను షూట్ చేశాం.. అందుకే విజువల్స్ అంత నేచురల్‌గా వచ్చాయి.. అవుట్‌పుట్ చాలా బాగా వచ్చింది.

**ఎయిర్‌ఫోర్స్ అధికారులు సినిమా చూసి ఎలా స్పందించారు?**

ఎయిర్‌ఫోర్స్ అధికారులు సినిమా చూసిన తర్వాత చాలా ఆనందాన్ని వ్యక్తం చేశారు.. ఏం చెప్పారో అదే తీశారని ప్రశంసించారు. ఈసినిమా షూటింగ్ సమయంలో కూడ వారు చాలా సపోర్ట్‌చేశారు.. రియల్ ఎయిర్ బేస్‌లో షూట్ చేయటం ఒక డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ . సైనికుల త్యాగాలను, ధైర్య సాహసాలను స్మరించుకుంటూ వాళ్ల కథను ప్రేక్షకులకు చూపించాలనే గొప్ప ఉద్ధేశనయంతో ఈసినిమా చేశాం.. ఇలాంటి రియల్ హీరోస్ సినిమాలు మరిన్ని చేయాలనే స్ఫూర్తి కల్గింది.. తప్పకుండా ఈసినిమా అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది.

**వరుణ్‌తేజ్ ఈసినిమాతో బాలీవుడ్‌లో ఎంట్రీ ఇస్తున్నారు. ప్రమోషన్స్ ఎలా జరుగు తున్నాయి?**

ఇప్పటికే అక్కడ చాలా బాగా ప్రమోషన్స్ జరిగాయి.. వరుణ్‌గారు అక్కడ చాలా ఇంటర్వ్యూస్‌లో పాల్గొన్నారు. అక్కడ నుంచి చాలా మంచి స్పందన వస్తోంది.. ప్రీమియర్స్‌కూడ ప్లాన్ చేశాం.

**సోనీ పిక్చర్స్‌తో కలిసి పనిచేయటం ఎలా అన్పించింది?**

సోనీవారిది కార్పొరేట్ స్టైల్.. వారి పద్ధతులతోపై అవగాహన ఉంది.. తెలుగు ఫ్లేవర్ మిస్‌కాకుండా మ్యూజిక్ ఇచ్చారు.. పాలు ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతాయి.. ఇప్పటికే పాటలకు చాలా మంచి స్పందన వచ్చింది., అలాగే నేపథ్య సంగీతం కూడ అద్భుతంగా ఉంటుంది.

**ఇందులో మానుషి చిల్లర్ పాత్ర ఎలా ఉంటుంది?**

మానుషి పాత్ర ఇందులో చాలా కీలకంగా ఉంటుంది.. దేశభక్తి ఒక కోణం అయితే, వరుణ్, మానుషి పాత్రలు మధ్య ఉండే రిలేషన్‌షిప్ కూడ కథలో చాలా కీలకంగా ఉంటుంది.

**ఇప్పటికే వరుణ్‌తేజ్‌తో సినిమాలు తీశారు.. బయట హీరోలతో సినిమా చేయటానికి ప్లాన్ చేస్తున్నారా?**

కచ్చితంగా అందరి హీరోలతో సినిమాలు చేయాలని ఉంది.. నితిన్‌థో ఓసినిమా అనుకున్నాం.. ప్రస్తుతం మాదృష్టి ఆపరేషన్ వాలెంటైన్ విడుదల పైనే ఉంది.. ఈసినిమా కోనసం అహర్నిశలు కష్టపడ్డాం..దీని తర్వాత చిన్న బ్రేక్ తీసుకుని ఆగస్టు నుంచి కొత్త ప్రాజెక్టులపై వర్క్‌చేసానతం.. ఇప్పటి వరకు స్పోర్ట్స్, ఏరియల్ యాక్షన్ జోనర్స్‌లో లార్జర్ సినిమాలు చేశాం.. ఇలా హెవీ సీజీ వర్క్స్, స్టేడియంలు లేకుండా ఒక డిఫరెంట్ లవ్‌స్టోరీ చేయాలనే ఆలోచన ఉంది.. (నవ్వుతూ)

## హీరో శ్రీవిష్ణు కొత్త చిత్రం

హీరో శ్రీవిష్ణు పుట్టిన రోజైన గురువారం ప్రతిష్టాత్మక ప్రొడక్షన్ హౌస్ గీతా ఆర్ట్స్ నుంచి అద్భు తమైన బర్త్‌డే ప్రజెంటేసన్ అందుకున్నారు.. కార్తీక్ రాజు దర్శకత్వం వహించే ఆయన తదుపరి చిత్రం కోసం ప్రొడక్షన్ హైస్‌లో శ్రీవిష్ణుతో కొలాబరేషన్ అనౌన్స్ చేసింది.. గీతా ఆర్ట్స్‌తో కలిసి కళ్యా ఫిల్మ్స్ ఈ ప్రాజెక్టును నిర్మిస్తోంది... మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో విద్యా కొప్పినీడి, భానుప్రతాప, రియాజ్ చౌదరి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎస్‌వి 18 గ్రాండ్ రివీల్ వీడియో ద్వారా చేశారు. మంచి ప్రేమ కథతోపాటు ఫన్ రోలర్ కోస్టర్ రైడ్‌గా ఉండబోతోంది.. మరిన్ని వివరాలను తెలియజేయనున్నారు.



## 'వళరి' కోసం ఎదురుచూస్తున్నా: హరీశ్‌శంకర్

శ్రీరామ్, రితికా సింగ్ ప్రధాన పాత్రల్లో నటించిన యూనిక్ హారర్ మూవీ వళరి.. ఎం.మృతిక సంతోషిణి దర్శకత్వం వహించిన ఈచిత్రానికి జె.సత్యసాయిబాబు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. తెలుగు ఓటిటి వేదిక ఈటీవి విన్‌లో మార్చి 6వ తేదీ నుంచి ఈచిత్రం స్ట్రీ మింగ్‌కు కానుంది.. ఈ నేపథ్యంలో బ్లాక్‌బస్టర్ దర్శకుడు హరీష్‌శంకర్ ముఖ్యఅతిథిగా ట్రైలర్ ను రిలీజ్ చేశారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ, ట్రైలర్ చాలా బాగుందని సినిమా కోసం వెయిట్ చేస్తున్నానని అన్నారు.. శ్రీరామ్ మాట్లాడుతూ, దర్శకు రాలికి చాలా క్లారిటీతో ఈసినిమా ను తీశారన్నారు రితికాసింగ్, దర్శకురాలు ఎం.మృతిక సంతోషిణి తదితరులు మాట్లాడారు.






## ప్రేక్షకులకు సరికొత్త థ్రిల్: శివ కందుకూరి

శివ కందుకూరి హీరోగా రూపొందిన చిత్రం భూతద్దం భాస్కర నారాయణ . స్నేహాల్, శశిధర్ కార్తీక్ నిర్మించి ఈసినిమా కు పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహించారు.. సస్పెన్స్ థ్రిల్లర్ గా రూపొందుతోంది.. మార్చి1 ఈచిత్రం విడుదల కానుంది.. ఈనేపథ్యంలో హీరో శివ కందుకూరి మీడియాతో మాట్లాడారు. మును పెన్నడూ చూడనివిధంగా సినిమా ఉంటుందన్నారు.. దివి గురించి పురాణాల్లో ఒక కథ ఉంది.. దాన్ని ఈకథకు చాలా అద్భుతంగా దర్శకుడు మలిచారన్నారు. విఎఫ్‌ఎక్స్ ఉండే సినిమా ఇది.. ఈ విషయంలో నిర్మాతలకు ధన్యవాదాలు అని అన్నారు. సీజీ వర్క్ అద్భుతంగా వచ్చింది.. ఇందులో నా పేరు భాస్కర్ నారాయణ. ఆ పాత్రకు భూతద్ధం సైజు కళ్లద్దాలు ఉంటాయి. దీంతో అందరూ భూతద్దం భాస్కర నారాయణ అని పిలుస్తారు. ఇలాంటి సమయంలో రాశీ ఈప్రాజెక్టులోకి వచ్చారు.. తనకు తెలుగు రాకపోయినా చాలా స్పష్టంగా మాట్లాడింది.. కొత్త ప్రాజెక్టుల విషయా నికొస్తే ప్రమోద్ అనే కొత్త దర్శకుడితో ఓ సినిమాచేస్తున్నాను. ఓల్డ్‌సిటీ నేపథ్యంలో ఉంటుంది.. వినోదం, భావోద్వేగాలు కూడా ఉంటాయి. మార్చి 4నుంచి షూట్‌కు వెళ్తున్నాం.. ఇది కాకుండా మరోరెండు సినిమాలు కూడా ఉన్నాయి.



## అద్భుతమైన కంటెంట్‌తో 'తంత్ర'

అనన్య నాగళ్ల, ధనుష్ రఘుముద్రి ప్రధాన పాత్రల్లో నటించిన కొత్త చిత్రం తంత్ర.. టీజర్, సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చిం ది.. శ్రీనివాస్ గోపిశెట్టి దర్శకత్వం వహిం చారు. ఫస్ట్ కాపీ మూవీ స్, బిదవే ఫిల్మ్స్ , వైజా గ్ పిల్మ్స్ ఫ్యాక్టరీ బ్యార్లపై నరేష్‌బాబు, పి.రవి చైతన్య నిర్మిస్తు న్నారు. మార్చి 15న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో యూనిట్ ట్రైలర్‌ను విడుద లచేశారు.. హీరోయిన్ అనన్య నాగళ్ల, హీరో ధనుష్ రఘుముద్రి, దర్శకుడు శ్రీనివాస్ గోపిశెట్టి, సంగీత దర్శకుడు ఆర్ఆర్ ధృవన్ మాట్లాడారు.



## ప్రముఖ స్టార్ కమెడియన్ కన్నుమూత

ప్రముఖ అమెరికన్ స్టార్‌కమెడియన్ రిచర్డ్ ఫిలిప్ లూయిస్ కన్నుమూశారు. నటుడిగా, రచయితగా మంచి సంపాదించు కున్నా రాయన.. ప్రపంచ వ్యాప్తంగా కూడ పెద్దఎత్తున ఫ్యాన్స్‌ను సొంతం చేసుకున్నారు. కాగా ఆయన మృతికి అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు.నటుడిగా ఎన్నో సినిమాల్లో నటిస్తూ మెప్పించిన రిచర్డ్ పలు ఫిక్షన్ సినిమాల్లో కూడ రాణించారు.. తన శైలిలో విభిన్న మైన కామెడీతో ప్రేక్షకులను ఆయన అలరించారు.



1970- 80 కాలంలో స్టాండప్ కమెడియన్‌గా ప్రపంచ వ్యాప్తంగా అంతులేని అభిమానుల ఆదరణను సొంతం చేసుకున్నారు. హాలీవుడ్‌లో ఆయన తన నటనకు ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకు న్నారు. లాస్ ఏంజిల్స్‌లోని తన నివాసంలో ఆయన గుండెపోటుతో మృతి చెందినట్టు భార్య ధృవీకరించారు. సోషల్ మీడియాలో ఈ విషయాన్ని ఆమె వెల్లడిం చా రు. రిచర్డ్ ఇండస్ట్రీకిచేసిన సేవలను స్మరించు కుంటూ అభిమానులు,,హాలీవుడ్ సినీ ప్రము ఖులు నివాళులు అర్పించారు. గొప్ప కమెడి యన్‌ను కోల్పోయాం ..అంటూ పలువురు సోషల్ మీడియాలో పోస్టులు పెడతున్నారు.

## ఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చౌదరి పురుషోత్తం నాయుడు

శ్రీకాకుళం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్, నాన్ గెజిటెడ్ (ఎన్జీఓ, జీఓ) అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చౌదరి పురుషోత్తంనాయుడు ఎన్నికయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయన నాలుగు పర్యాయాలు ఉపాధ్యక్షుడుగాను, నాలుగు పర్యాయాలు సమాధ్యక్షులుగాను పని చేశారు. అధ్యక్షులుగా ఉండే బండి శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ కావడంతో తాజాగా ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా శివారెడ్డిని, ప్రధాన కార్యదర్శిగా పురుషోత్తమనాయుడును ఎన్నుకున్నారు. ఈ అసోసియేషన్‌లో ప్రధాన కార్యదర్శి పదవి శ్రీకాకుళం నుంచి గాని, ఉత్తరాంధ్ర నుంచి గాని గతంలో ఏ ఒక్కరికి దక్కలేదు. దశాబ్దాల తరబడి అసోసియేషన్‌కి ఆయన చేసిన సేవలు గుర్తింపుగా పురుషోత్తంనాయుడుకి ఈ పదవి దక్కిందని పలువురు విశ్లేషిస్తున్నారు. ఉద్యమ ఊటబావిగా గుర్తింపు పొందిన చౌదరి తేజేశ్వరరావు తనయుడిగా ఉద్యోగుల సమస్యలపై దశాబ్దాల తరబడి అలుపెరగని పోరాటం చేశారు. పురుషోత్తమనాయుడు ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల జిల్లాలోని ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయనను ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

## విత్తు నుంచి ధాన్యం కొనుగోలు దాకా రైతు భరోసా కేంద్రాల ద్వారా సేవలు

### నాడు నేడు ద్వారా సర్వాంగ సుందరంగా పాఠశాల భవనాలు ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆముదాలవలస, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విస్తృతమైన సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. గురువారం ఆమదాలవలస మండలం కనుగులవలస గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా సుమారు 21.80 లక్షల అంచనాలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని మరియు సుమారు 31.75లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాలను స్పీకర్ తమ్మినేని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్, రబీ సీజన్‌లో రైతులకు మేలైన సాగుకు రైతు భరోసా కేంద్రాలు సాయంగా నిలుస్తున్నాయన్నారు. పంట ప్రారంభకాలంలో విత్తనాలు, ఎరువులు వంటివి రైతులకు సబ్సిడీతో కూడిన ధరలకు అందుబాటులో ఉన్నాయన్నారు. పంటకు మెరుగైన మద్దతు ధర కూడా ఆర్‌బికెల ద్వారా దక్కుతున్నాయన్నారు. ప్రతి గ్రామంలో నాడునేడు కార్యక్రమం ద్వారా పాఠశాల భవనాలు సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంటున్నాయని అన్నారు. విద్యా విధానంలో పెను మార్పులు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిసి జయప్రకాష్, అగ్రికల్చర్ ఏడి బగ్గు రజిని, స్థానిక నాయకులు డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, ఎంపీటీసీ పొన్నాడ అనసూయమ్మ, స్థానిక నాయకులు మండల సచివాలయాల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్‌బాబు, పొన్నాడ కృష్ణారావు, బొడ్డేపల్లి అనిల్, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, సర్పంచ్‌లు గురుగుబెల్లి నీలారావు, చల్లా సింహాచలం, గోంటి కృష్ణ, దశరథ, దన్నాన సూర్యం, ఎన్ని రామచంద్రయ్య, అప్పలనాయుడు, కూటికుప్పల సన్యాసిరావు, గురుగుబెల్లి గిరి తదితర వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్తగా డాక్టర్ చిట్టిబాబు

ఆముదాలవలస, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



ఆముదాలవలస వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్తగా డాక్టర్ జి.చిట్టిబాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. కేంద్రంలో ఇన్‌చార్జ్ ప్రధాన శాస్త్రవేత్తగా ఇంత వరకు రాగోలు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి.వి.సత్యన్నారాయణ వ్యవహరించారు. డాక్టర్ చిట్టిబాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయన గతంలో ఆముదాలవలస ఏరువాక కేంద్రంలో, కృషి విజ్ఞాన కేంద్రంలో శాస్త్రవేత్తగా పని చేసి జిల్లా రైతులకు విస్తరణ సేవలు అందించారు. అనంతరం జిల్లాల పునర్విభజన నేపథ్యంలో భాగంగా ఏరువాక కేంద్రం, పాడేరుకు బదిలీ అయ్యారు. ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయం డాక్టర్ చిట్టిబాబును వ్యవసాయ పరిశోధన స్థానానికి అధిపతిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులకు విస్తృతంగా సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

### ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు

వీరఘట్టం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



ఉద్యోగ విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపు నిస్తాయని ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు అన్నారు. వీరఘట్టం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఓఎస్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన వారాడ ప్రమీలను గురువారం ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వీసులో చేరిన ప్రతి ఒక్క ఉద్యోగికి బదిలీలు, పదవీ విరమణ సాధారణమన్నారు. పనితనంతో ప్రదర్శించిన సేవలే చిరస్థాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు. క్రమశిక్షణతో విధుల్లో ఆమె చూపిన నిబద్ధత, అంకితభావం అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అధికారుల పట్ల వినయ విధేయతలతో మెలిగే వారని కొనియాడారు. శేష జీవితంలో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది బంధువులు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.వి.బాల సుబ్రహ్మణ్యం,ఏఓ వై.వెంకటరమణ,రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి గేదెల ఆనందరావు, పద్మావతి, రిటైర్డ్ హెచ్‌ఎం రౌతు రంగారావు, రౌతు కన్నబాబు, మణిమాల, డాక్టర్ మనోజ్‌కుమార్,అనూష, కరణం జయకృష్ణ, అధ్యాపకులు, మంజూష సిబ్బంది, పాల్గొన్నారు.

## తాడేపల్లి గూడెం సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లింది

### మాజీ శాసనసభ్యులు, ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి




నరసన్నపేట, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త

నరసన్నపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం రమణమూర్తి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ దొంగలకు వ్యతిరేకంగా తెదేపా జనసేన పోరాడుతున్నాయి. నిన్న తాడేపల్లిగూడెంలో జరిగిన టీడీపీ జనసేన సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లింది. రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకం. టీడీపీ జనసేన చేతులు కలిపింది. మా వ్యక్తిగత ప్రయోజనాల కోసం అధికారం కోసం కాదు 5 కోట్ల రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం చేతులు కలిపాం. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రజలు పెట్టుకున్న కూటమి. ఇది రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు పెట్టుకున్న కూటమి ఇది రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు చేతులు కలపాలి. జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని విధ్వంసంలోకి తీసుకెళ్లారు. టీడీపీ అన్న క్యాంటీన్లు తెరిచి పేదలకు రూ.5లతో భోజనం పెడితే జగన్‌రెడ్డి వాటిని మూయించారు. వైఎస్సార్ సీపీ వేధింపులు భరించలేక అంతర్జాతీయ క్రికెట్ ప్లేయర్ హనుమ విహారి పారిపోయాడు. వైనాట్ 175 అంటున్నాడు జగన్‌రెడ్డి. ఆయనకు మనం ఎందుకు ఓటు వేయాలో అడుగుతున్నాం. ఆయన ఏం సాధించారు. జాబ్ క్యాలెండర్ ఎక్కడ? డిఎస్సీ ఎక్కడ? ఉచిత ఇసుక ఎక్కడ? వైనాట్ పులివెందుల. పులివెందులలో జగన్‌రెడ్డికి ఓటమి తప్పదు. ప్రజల ప్రయోజనాల కోసం సూపర్ సిక్స్‌ని ప్రవేశపెట్టాం. రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే బ్లూప్రింట్ టీడీపీ దగ్గర ఉంది. ప్రజల సొమ్ము దోచుకుంటూ సంక్షేమ పథకాలు అమలు చేస్తాం. సాగునీరు అందించి రైతులను ఆదుకుంటాం. యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం. పాలన ద్వారా సంపాదించిన సొమ్మును పేదలకు అందజేస్తాం. టీడీపీ జనసేన పొత్తు సూపర్ మిట్. టీడీపీ విన్నింగ్.. వైకాపా లూసింగ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు బలగ ప్రహర్ష, ప్రధాన కార్యదర్శి గుర్రాల సుశాంత్‌కుమార్, నియోజకవర్గ అధ్యక్షులు మెండ గౌరినాయుడు, సభ్యులు యాళ్ల వరుణ్, తెలుగు యువత సభ్యులు తంగి తారకేశ్వరరావు, బొచ్చ జయరాం, ముద్దాడ రామకృష్ణ పాల్గొన్నారు.

## యూఎస్ సోయాబీన్ ఎక్స్‌పోర్ట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో భారతదేశంలో సోయా ఎక్సలెన్స్ సెంటర్ ప్రారంభం

గార, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త

యుఎస్ సోయాబీన్ ఎక్స్‌పోర్ట్ కౌన్సిల్ (యుఎస్ఎస్ఈసీ) భారతదేశంలో సోయా ఎక్సలెన్స్ సెంటర్ (ఎస్ఈసీ)ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది భారతీయ ఆహారం మరియు వ్యవసాయ రంగాలకు మద్దతు ఇవ్వడానికి ప్రారంభ వృత్తి మధ్యతరగతి ప్రోటీన్ నిపుణులను లక్ష్యంగా చేసుకుంది. స్థిరమైన వృద్ధి, వ్యవసాయ వ్యాపారంలో ఉద్యోగులు మరియు యజమానులకు విద్యాభివృద్ధిని పెంపొందించడానికి, తద్వారా నైపుణ్యం మరియు సామర్థ్యాలను పెంపొందించడానికి ఎస్ఈసి రూపొందించబడింది. ప్రపంచ జనాబా 10 బిలియన్లకు చేరుకోవడంతో 2031 నాటికి గ్లోబల్ ప్రోటీన్ డిమాండ్ 15 శాతం పెరుగుతుందని అంచనా వేయబడింది. ఆహారం మరియు వ్యవసాయ రంగాలు మానవ చరిత్రలో అతిపెద్ద ఆహార ఉత్పత్తి సవాళ్లలో ఒకటిగా ఉన్నాయి. ఈ పరిస్థితి సమానంగా ముఖ్యమైన విద్యా సవాళ్లను అందిస్తుంది. భారతదేశంలో సోయా ఎక్సలెన్స సెంటర్‌ను ప్రారంభించడం అభివృద్ధి చెందుతున్న అవసరాలకు ప్రతిస్పందనగా ఉంది మరియు యువత భవిష్యత్తు కోసం వారిని సిద్ధం చేయడానికి వారి నైపుణ్యాన్ని పెంపొందించడంపై దృష్టి సారించే స్కిల్స్ ఇండియా చొరవతో సజావుగా సమలేఖనం చేయబడింది.

## నాలుగు ఎకరాలు ప్రభుత్వ భూమి ఆక్రమణపై ఫిర్యాదు

రేగిడి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



మండలం గుల్లపాడు పంచాయతీ పరిధి కొండల మామిడివలస గ్రామంలో సర్వే నెంబర్ 1లో నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణ తొలగించాలని స్థానిక సర్పంచ్ వియ్యపు లావణ్య, స్థానిక వైసీపీ నాయకులు చక్రపాణితో పాటు గ్రామస్తులు, డిప్యూటీ తహశీల్దార్ సత్యన్నారాయణకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ కొండ పోరంబోకు సంబంధించి మాజీ సర్పంచ్ వియ్యపు సూర్యనారాయణ పేదల కోసం 24 ఇళ్ల స్థలాన్ని కేటాయించి నిర్మానాలకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. గ్రామానికి చెందిన భూస్వామి చల్ల రాజరత్నం, చల్ల మధుసూదనరావు పేదల ఇళ్లకు ఇచ్చిన స్థలంతో పాటుగా నాలుగు ఎకరాల వరకు ఆక్రమించుకోవడం అన్యాయమని తెలిపారు. ఈ స్థలంలో ఇల్లు నిర్మాణాలు చేయడం విడ్డూరమని అన్నారు. ప్రభుత్వ భూమిని పేదలకు ఇవ్వమని అడిగినప్పటికీ ఇవ్వకపోగా కోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు వెల్లడించారు. దీంతో నాలుగు ఎకరాలు స్టే విధించడం జరిగినట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు పోలీసులు స్పందించి ఆక్రమించిన స్థలంపై విచారణ జరిపి పేవలకు న్యాయం చేయాలని కోరారు. డిప్యూటీ తహశీల్దార్ సత్యన్నారాయణపై అధికారుల దృష్టిలో పెట్టి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.

## నేడు మండలంలో విద్యుత్‌కు అంతరాయం

వీరఘట్టం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త

పాలకొండ విద్యుత్ కేంద్రం మరియు వీరఘట్టం ఉపకేంద్రం పరిధిలో మార్చి 1వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 12.30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టిజికె.మూర్తి గురువారం విలేకర్లకు తెలిపారు. వీరఘట్టం ఉపకేంద్రం నిర్వహణ పనులు మరియు 133 కెవి పాలకొండ సబ్‌స్టేషన్ నిర్వహణ కొత్తపనులు చేయుట వలన విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఆయన కోరారు.

## వాహన తనిఖీల్లో మద్యం సీసాలు పట్టివేత, ఇద్దరు అరెస్ట్

కొత్తూరు, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



మండలంలోని వంశధార నదీతీర గ్రామమైన మాతల బస్టాండ్ వద్ద బుధవారం రాత్రి స్థానిక ఎస్సై ఎం.ఎ.అహమ్మద్ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు జరుపుతుండగా అదే సమయంలో విజయనగరం జిల్లా ఆర్ఎ వలసకు చెందిన బి.సురేష్, కొత్తూరు మండలం మాకవరం గ్రామానికి చెందిన ఎస్.తిరుపతి రావులు అక్రమంగా ఒడిషా నుంచి 48 మద్యం సీసాలు, ద్విచక్ర వాహనంపై తరలిస్తుండగా పట్టుబడ్డారు. తనిఖీల్లో పట్టుబడ్డ 48 మద్యం సీసాలను ఇరువురు నుంచి స్వాధీనం చేసుకుని ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.ఎ.అహమ్మద్ స్థానిక విలేకర్లకు ప్రకటనలో తెలిపారు. వాహన తనికీల్లో ఎస్సై వెంట సిబ్బంది కూడా ఉన్నారు.

## జిల్లాస్థాయి పోటీలలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళిలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి క్విజ్‌పోటీల్లో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. సారవకోట మండలం మదనాపురం పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో 56 టీంలు పాల్గొనగా సంతబొమ్మాళి పాఠశాలకు ద్వితీయ స్థానం దక్కింది. ఈ మేరకు గురువారం 2222 రూపాయల నగదు, షీల్డ్, సర్టిఫికేట్లు సారవకోట మండలం ఎంఈఓలు వెంకటరమణ, భూలక్ష్మి అందజేశారు. ద్వితీయస్థానంలో నిలిచిన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారులు జె.చిన్నవాడు, డి.అర్జునుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగూరు రామారావు, ఉపాధ్యాయులు లఖినాన వెంకటరమణ, సనపల నరసింహామూర్తి, హరి, ప్రసాద్, మయూరి, కానూరు ఆనందరావు, సిమ్మన్న, భవాని, రోజా రమణి, రజిని, పాలిన సుధాకృష్ణ, పావని, విద్యార్థులు ఆశీర్వదించి అభినందించారు.

## శ్రీశ్రీశ్రీ ఉమాసోమేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవం

పాతపట్నం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త

పాతపట్నం మండలం కొరసవాడ-కాగువాడలో గల శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి వారి ఆలయ ప్రతిష్ట కొరసవాడ-కాగువాడ ప్రజలందరూ కలిసి ఈ ప్రతిష్ట మహోత్సవాన్ని విజయవంతంగా జరిపించారు. ఈ ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు రెడ్డి శాంతి పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సదానంద సరస్వతి గురుస్వామి కొరసవాడ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ప్రజలు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ప్రజలు తండోపతండాలుగా వచ్చి అన్నప్రసాదం స్వీకరించారు.

# శ్రీకాకుళం వార్త



## చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

సంతకవిటి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



మందరాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రికార్డ్ అసిస్టెంట్‌గా పదవీ విరమణ పొందిన దేశలంక రామదాసుకు పాఠశాల హెచ్‌ఎం మరియు ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఇదే పాఠశాలలో 18 సంవత్సరాలు రామదాసు పాఠశాలకు ఎనలేని సేవలను అందించారు. నిస్వార్థమైన విధులను నిర్వర్తించినందుకు గాను ఆయన సేవలను గుర్తించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఆయన సేవలను గుర్తించి కొనియాడారు. వృత్తిపట్ల ఆయన నిబద్ధత నిజాయితీ పనితీరును గురించి పలువురు ఈ సమావేశంలో కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామదాసు బంధువులు, మిత్రులు మరియు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ ప్రజాపోరు ర్యాలీ

పాతపట్నం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త

గురువారం ప్రజాపోరు-2 కార్యక్రమంలో భాగంగా పాతపట్నం అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ శరత్‌కుమార్ ఆధ్వర్యంలో పెద్దర్యాలీగా 20కార్లు, 40 ఆటోలు ఎల్ఎన్.పేట మండలం బొర్రంపేట గ్రామం నుంచి హిరమండలం, మెట్టూరు, కొత్తూరు, నవగాం, సిడి మాతల, రొంపివలస కొమలోకొట్టు జంక్షన్‌లలో సభలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం బిజెపి అధ్యక్షులు ఉమామహేశ్వరరావు పాతపట్నం అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ సలాన శరత్‌కుమార్, అన్నెపు ఉమామహేశ్వరరావు, శ్రీకాంత్‌రెడ్డి, రోజా, అమర చిరంజీవి, బడియాల బాబూరావు, ఐదు మండలాల అధ్యక్షులు ప్రజాపోరు-2 పార్లమెంట్ కన్వీనర్ బూరి నరేంద్ర చక్రవర్తి, కో-కన్వీనర్ సింగపూర్ వెంకటరమణ, అమర చిరంజీవి, జిల్లా సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తూరు కళాశాలలో సీసీ కెమెరా నిఘాలో ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

కొత్తూరు, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేటి నుంచి మార్చి 2024 ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బండారు రవికుమార్ స్థానిక విలేకర్లకు గురువారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం నుంచి జరుగు ఇంటర్ ప్రథమ సంవత్సరం రెగ్యులర్ మరియు బాక్‌లాగ్ (ప్రైవేటు) పరీక్షలకు 324 మందికి అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం రెగ్యులర్ మరియు బాక్‌లాగ్ 261 మందికి కళాశాల పరీక్షా కేంద్రంగా మారిందని ప్రిన్సిపాల్ రవికుమార్ పేర్కొన్నారు. ఈ ఇంటర్ పరీక్షలు సీసీ కెమెరాల నడుమ అత్యంత పకడ్బందీగా ఉదయం 9 నుంచి 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షా సమయానికి అరగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని విద్యార్థులను కోరారు. ఉదయం 9 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించబడదని ఆయన తెలిపారు.

## కలెక్టర్ ఆకస్మిక పర్యటన

ఆముదాలవలస, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ ఆముదాలవలస పట్టణం లో గురువారం ఆకస్మికంగా పర్యటన చేపట్టి తనిఖీలు నిర్వహించడంతో అధికారులు పరుగులు తీశారు. కలెక్టర్ ముందుగా తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని ఇటీవల నిర్వహించిన జగనన్న భూ రీసర్వే వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల ప్రక్రియ నిర్వహణపై అడిగి తెలుసుకోవడంతో పాటు సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం స్థానిక జూనియర్ కళాశాల వద్ద ఉన్న పోలింగ్ కేంద్రంతోపాటు డ్రిస్టిబ్యూషన్ సెంటర్, స్ట్రాంగ్ రూంలను పరిశీలించారు. మోనంగివీధిలో ఉన్న అర్బన్ హెల్త్ కేంద్రాన్ని సందర్శించి హాజరు పట్టికను పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీసి ప్రజలకు ప్రభుత్వ వైద్యశాఖ అందించాలని, అందుబాటులో ఉండాలని వైద్యసిబ్బందికి సూచించారు. తనిఖీ అనంతరం మండలంలోని రాధాకృష్ణాపురం వద్ద నున్న 30 పడకల ఆసుపత్రిని సందర్శించి పలు విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్యసేవలు, ఓపి వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల దగ్గరకు వెళ్లి వైద్య సేవలు అందుతున్న తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. వైద్యసేవలు అందించడంలో సిబ్బంది ఆలసత్వం వహించరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ ఎం.రవిసుధాకర్, తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ రాంబాబు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ మురళీధర్‌నాయక్, మండల సర్వేయర్ బొడ్డేపల్లి గోవిందరావు పాల్గొన్నారు.

## డయాబెటిక్ రోగులు రోజువారీ ఆహారంలో మార్పులు తప్పనిసరి

టెక్కలి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త

జన్యు సిద్ధత, ఆహారంలో మార్పులు వేగవంతమైన జీవనశైలి మార్పులు వంటి కారణాల వల్ల టైప్ 2 మధుమేహం భారతదేశంలో ముఖ్యమైన ఆరోగ్య సమస్యగా మారుతుందని మధుమేహ రోగులు తమ రోజువారి ఆహారంలో తప్పనిసరిగా కొన్ని మార్పులు చేసుకోవాలని పలువురు ఆహార రంగ నిపుణులు వ్యాఖ్యానించారు. ది లాన్సెట్ డయాబెటిస్ అండ్ ఎండోక్రినాలజీ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం 2030 నాటికి భారతదేశంలో దాదాపు 98 మిలియన్ల మందికి టైప్ 2 డయాబెటిస్ ఉండవచ్చన్నారు. ఒక గుప్పెడు బాదంపప్పులను తీసుకోవడం వల్ల ప్రమాదకరంగా లేని టైప్ 2 మధుమేహం ఉన్న వ్యక్తులకు స్వల్ప కాలిక మరియు దీర్ఘకాలికంగా రక్తంలో చక్కెర నియంత్రణకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. బాదంపప్పులో ఫైబర్, ఫోలేట్, విటమిన్ ఈ వంటి విటమిన్లు ఫైటోస్టెరాల్స్ ఫ్లేవనాయిడ్స్ వంటి ఫైటోకెమికల్స్, మెగ్నీషియం, పొటాషియం, కాల్షియం వంటి ఖనిజాలు, అలాగే అసంతృప్త కొవ్వు అమ్లాలు ఉంటాయని గుండె జబ్బులు కూడా తగ్గుతాయన్నారు. ఆకు కూరలను తీసుకోవడం వల్ల కూడా దయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించవచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయన్నారు. దహీ అని పిలవబడే ఇంట్లో తయారు చేసిన పెరుగు కూడా వీరికి మేలు చేస్తుందని చెప్పారు.

## అటల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లో పాతపట్నం ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

పాతపట్నం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త



ఐతం ఇంజనీరింగ్ కళాశాల టెక్కలిలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉన్న అటల్ లేబోరేటరీస్ కలిగిన అన్ని పాఠశాలలకు నిర్వహించిన అటల్ ఇన్నోవేషన్ చాలెంజ్ పోటీలలో పాతపట్నం మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన మల్టీ ఫంక్షనల్ అగ్రికల్చరల్ రోబోకు ద్వితీయ స్థానం లభించింది. ద్వితీయ బహుమతిగా నాలుగు వేలు రూపాయల నగదు, మెరిట్‌సర్టిఫికేట్స్‌ను 9వ తరగతి విద్యార్థులు రోహిత్, శ్రీసాయి, ప్రీతం, కిరణ్‌లు పాల్గొని అందుకున్నారు. ఈ ప్రాజెక్ట్‌కి అటల్ ఇన్‌చార్జ్ టీచర్ బి.చిన్నబాబు గైడ్ టీచర్‌గా వ్యహరించారు. ఈ నెలలోనే రెండు రోజులు అటల్ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఐతం ఇంజనీరింగ్ కాలేజీ, టెక్కలిలో వర్క్‌షాప్ నిర్వహించి విద్యార్థులకు పలు మెళుకవలు నేర్పించారు. విజేతలకు ప్రిన్సిపాల్ కె.వి.రత్నకుమారి, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాదరావు, ఇతర ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



మెళియాపుట్టి మండలంలోని పెద్దలక్ష్మీపురంలో శ్రీశ్రీశ్రీ పాలపోలమ్మ తల్లి గ్రామదేవత ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభాతవార్త-పాతపట్నం:


### ఇచ్ఛాపురం పురపాలక సంఘం

ఆర్.ఓ.నెం1396/2024/ఏ1 తేది :29.02.2024

### బహిరంగ వేలం ప్రకటన (రెండవ పిలుపు)

ఇచ్ఛాపురం పురపాలక సంఘంనకు సంబంధించిన ఈ దిగువ తెలిపిన గుత్తలను 2024-2025 సంవత్సరం అనగా 01-04-2024 నుండి తేది 31-03-2025 వరకు గల కాలమునకు తేది 12-03-2024 మంగళవారం ఉదయం 11:00 గంటలకు కమిషనరు వారిచే గానీ, లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని పురపాలక సంఘం ఆవరణ లో బహిరంగ వేలం నిర్వహించబడును. సదరు వేలం పాట నందు పాల్గొనదలచిన పాటదారులు అందరూ గౌరవ జిల్లా కలెక్టర్, శ్రీకాకుళం వారు ఆమోదించిన గజిట్ నోటిఫికేషన్ నెం.48; తేది:11.01.2024 లోని నియమ, నిబంధనలకు లోబడి (బద్ధులై) యుండవలెను. ఇతర వివరములకు ఆఫీసు పనిచేయు వేళలో రెవెన్యూ విభాగం నందు తెలుసుకోనవచ్చును.

| వ. నెం. | వేలం వివరము | ధరవత్తు రూ॥లు | సాల్వెన్సీ ధృవీకరణ పత్రం |
|---|---|---|---|
| 1. | రోజు వారి మార్కెట్ ఆశీలు వసూలు మరియు వీధి గుత్త, వీధిలలో తిరిగి అమ్ముకొనుట పై రుసుము వసూలు చేసుకునే హక్కు | రూ.3,50,000/- లు | రూ.20,00,000/-లు |
| 2. | కమేళా నందు ఆశీలు వసూలు చేసుకునే హక్కు | రూ.15,000/- లు | రూ.50,000/-లు |

షరతులు:

1. వేలం పాటలో పాల్గొనదలచిన వారు స్థిర ఆస్తుల పై సాల్వేన్సీ ధృవీకరణ పత్రం తో పాటు ఇ.సి. పత్రం లేదా తహశిల్దారు హోదా తక్కువ కాని అధికారి వారిచే తేది: 08.02.2024 తదుపరి జారీచేసిన మోతుబరి ధృవపత్రంతో పాటు ఇ.సి. పత్రంను మరియు ధరవత్తు సొమ్మును వేలం పాట సమయమునకు ఒక గంట ముందు ఈ కార్యాలయమునకు దాఖలు / జమ చేయవలెను.
2. మీరు సమర్పించిన సాల్వేన్సీ యొక్క ఆస్తి 'ఒరిజినల్ డాక్యుమెంట్' ను పరిశీలన నిమిత్తం తీసుకొని రావలెను.
3. సాల్వెన్సీ ధృవపత్రం బదులుగా ఎట్టి పరిస్థితులలోను డబ్బు స్వీకరించబడదు.
4. ఎప్పటికప్పుడు ప్రభుత్వం వారు జారీచేయుచున్న ఉత్తర్వులు ననుసరించి సంబంధిత పన్నులను పాట సొమ్ముకు అదనంగా చెల్లించవలసియున్నది.
5. హెచ్చు పాట ఆమోదించిన ఎడల, వెంటనే 1/4 వంతు పాట సొమ్మును కార్యాలయమునకు చెల్లించవలెను మరియు సబ్ రిజిస్టర్ ఆఫీసు వారి రేట్లు అనుసరించి పాటదారుని సొంత ఖర్చులతో రిజిస్టర్ అగ్రిమెంట్ చేయించి ఇవ్వవలయును.
6. వేలం పాటలో పాల్గొనదలచిన వారు ఈ పురపాలక సంఘంనకు ఎటువంటి బకాయిలు లేనట్లు ధృవపత్రం జతపరచవలెను.
7. వేలం పాట రద్దు పరుచుటకు గాని ఖాయపరుచుటకు గాని కౌన్సిల్ వార్కి పూర్తి అధికారం కలదు.

కమీషనరు
ఇచ్ఛాపురం పురపాలక సంఘం

# వాణిజ్యం

## పేటిఎంలో సాఫ్ట్‌బ్యాంకు వాటా విక్రయం

**ముంబై, ఫిబ్రవరి 29:** నియంత్రణపరమైన చిక్కులు ఎదుర్కొంటున్న ఫిన్‌టెక్ సంస్థ పేటిఎం నుంచి సాఫ్ట్‌బ్యాంకు మరిన్ని వాటాలను విక్రయించింది. గత నెల రోజుల్లో ఓపెన్ మార్కెట్‌ద్వారా దాదాపు 13.7 మిలియన్ల షేర్లను అమ్మేసింది. దీంతో పేటిఎం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్‌లో ఆ కంపెనీ వాటా 5.01 శాతం నుంచి 2.83 శాతానికి తగ్గినట్లు గురువారం నాటి రెగ్యులేటరీ ఫైలింగ్ ద్వారా తెలుస్తోంది. 2022 సెప్టెంబరు నాటికి పేటిఎంలో సాఫ్ట్‌బ్యాంక్‌కు 17.5శాతం వాటా ఉండేది. అప్పటి నుంచి పలు మార్లు ఓపెన్ మార్కెట్ ద్వారా తమ వాటా లను విక్రయిస్తూ వచ్చింది. చివరిసారిగా జనవరి 24న మరో రెండు శాతం వాటాను కుదించుకున్నట్లు వెల్లడించింది. మొత్తానికి పేటిఎం నుంచి పూర్తిగా నిష్క్రమించే యోచనలో ఉన్నట్లు తెలిసింది. సాఫ్ట్‌బ్యాంకు తమ పెట్టుబడులపై స్వల్ప లాభాలతో పేటిఎం నుంచి బయటకు వచ్చే అవకాశం ఓ దశలో ఉండేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. కానీ పేటిఎం పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్‌పై ఆర్‌బిఐ ఆంక్షల తర్వాత పరిస్థితులు తారుమారయ్యాయని చెప్పాయి. దాదాపు 100-150 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లే అవకాశం ఉందని వెల్లడించాయి. మరోవైపు వారెన్ బఫెట్‌కు చెందిన బెర్క్‌షైర్ హాత్‌వే, చైనా అలీబాబాగ్రూప్ వంటి అంతర్జాతీయ పెట్టుబడి సంస్థలు 2023లోనే పేటిఎం నుంచి వైదొలిగాయి. జనవరి 31న పిపిబిఎల్‌పై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆంక్షలు విధించిన విషయం విదితమే. 2024 మార్చి 15 తర్వాత డిపాజిట్లను స్వీకరించొద్దు. వినియోగదారుల ఖాతాలు, ప్రీ పెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్‌లు, వాలెట్‌లు, ఫాస్ట్‌ట్యాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ (ఎన్‌సిఎంసి) కార్డులు తదితరాల్లో క్రెడిట్ లావాదేవీలు లేదా టాప్‌అప్‌లు చేయొద్దు. ఈ ఆంక్షల నేపథ్యంలో కంపెనీ షేరు విలువ పతనమవుతూ వస్తోంది. గురువారం బిఎస్ఇలో ఓదశలో 3.5శాతానికి పైగా నష్టపోయి రూ.390 వద్ద ట్రేడయింది.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు క్రితం నష్టాల నుంచి కోలుకుని గురువారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలతో ఆద్యంతం ఒడుదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ, చివరికి లాభాల్లోనే ముగిసాయి. సెన్సెక్స్ 72,220.57 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైన సూచి ఇంట్రాడేలో 72,099 -72,730 మధ్య చలించింది. చివరికి 195.42 పాయింట్లు పెరిగి 72,500.30 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 31.65 పాయింట్లు పెరిగి 21,982.80 పాయింట్ల వద్ద నిలిచింది. సెన్సెక్స్ ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్ కంపెనీ, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు పుంజుకున్నాయి. టాటామోటార్స్, టిసిఎస్, భారతీ ఎయిర్‌టెల్, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




డాలరుతో మారకంలో రూపాయి విలువ 82.91 రూపాయలుగా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 83.37 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్సు ధర 2042 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

ప్రముఖ క్రిప్టో కరెన్సీ బిట్‌కాయిన్‌లో కొనుగోళ్ల మద్దతు కొనసాగుతోంది. 2021 నవంబర్ తర్వాత తొలిసారి గురువారం 62వేల డాలర్ల మార్కును అధిగమించింది. కొత్తగా అమెరికాలో బిట్‌కాయిన్ ఎక్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ ప్రారంభించడంతో బిట్‌కాయిన్ విలువ అంతకంతకూ బలపడుతోంది. బిట్‌కాయిన్ ఓ దశలో 63,933 వద్ద చేతులు మారింది. ఒక్క నెలలోనే ఈ క్రిప్టో 47శాతం మేర బలపడింది. మొత్తం క్రిప్టో మార్కెట్ విలువ 2.3 లక్షల కోట్ల డాలర్లు కాగా, ఒక్క బిట్‌కాయిన్ విలువే 1.21 లక్షల కోట్ల డాలర్లుగా ఉంది. ఇదే ఒరవడి కొనసాగితే బిట్‌కాయిన్ జీవన కాల గరిష్టమైన 69 వేల డాలర్ల మార్కును త్వరలోనే దాటేసే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ఇకపై నెలకు 11 రోజులు వర్క్‌ఫ్రమ్ హోమ్

**ముంబై, ఫిబ్రవరి 29:** వర్క్ ఫ్రమ్ హోమ్ విధానానికి పూర్తిగా స్వస్తి పలుకుతూ ఉద్యోగులను కంపెనీలు బలవంతంగా ఆఫీస్‌లకు పిలిపిస్తున్న ప్రస్తుత తరుణంలో దేశీయ ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ కాస్త ఊరట కలిగిస్తోంది. పూర్తిగా వర్క్ ఫ్రమ్ ఆఫీస్‌కాకుండా హైబ్రిడ్ వర్క్ మోడల్‌ను అనుసరిస్తోంది. తాజాగా ఉద్యోగులకు నెలకు 11 రోజుల పాటు వర్క్ ఫ్రమ్ హోమ్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తోంది. ఇన్ఫోసిస్ ఉద్యోగుల ఎక్స్‌పీరియన్స్ ప్లాట్‌ఫామ్ ఇన్ఫీమీ కొన్ని ఎంపిక చేసిన ఆఫీసుల్లో నెలలో 11 రోజుల పాటు ఇంటి నుంచి పని కోసం దరఖాస్తు చేసుకోవడానికి అనుమతిస్తుంది. 'మనం ఇప్పుడు హైబ్రిడ్ వర్క్ మోడల్‌లో ఉన్నాం. మీరు నెలకు పేర్కొన్న కొన్ని వర్క్ ఫ్రమ్ హోమ్ రోజులను పొంద వచ్చు. మిగిలిన రోజులలో ఆఫీస్ నుంచి పని చేయవచ్చు. అదనపు వర్క్ ఫ్రమ్ హోమ్ కోసం అభ్యర్థనలు మీ మేనేజర్ ఆమోదానికి లోబడి ఉంటాయి' అని ఇన్ఫీమీ ప్లాట్‌ఫామ్‌లోని సందేశం పేర్కొంది. వారానికి ఐదు రోజులు వర్క్ ఫ్రమ్ హోమ్ ఆఫీస్ అమలు చేస్తున్న ఇతర కంపెనీలకు భిన్నంగా ఇన్ఫోసిస్ గత సంవత్సరం నవంబరు 20 నుంచి జూనియర్, మధ్య స్థాయి ఉద్యోగులను నెలకు 10 రోజులు మాత్రమే వర్క్ ఫ్రమ్ ఆఫీస్ అమలు చేస్తోంది. ఇప్పుడు తాజాగా కల్పించిన వెసులుబాటుతో వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగులకు, ముఖ్యంగా మహిళలకు ఊరట కలుగుతుంది.




## ఇంటెల్ ఇండియా మాజీ చీఫ్ కన్నుమూత

**ముంబై, ఫిబ్రవరి 29:** ప్రముఖ టెక్నాలజీ కంపెనీ ఇంటెల్ ఇండియా మాజీ చీఫ్ అవతార్ సైనీ (68) గురువారం ఉదయం కన్నుమూశారు. నవీ ముంబై టైన్‌షిప్‌లో సైక్లింగ్ చేస్తున్న సమయంలో ఓ క్యాబ్ వచ్చి ఢీకొట్టడంతో తీవ్రంగా గాయ పడ్డారు. వెంటనే ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మరణించినట్లు వైద్యు లు ధ్రువీకరించారు. క్యాబ్ డ్రైవర్‌ని పోలీసులు అదుపులోకి తీసుకున్నా రు. కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. సైనీ ఇంటెల్ 386, 486 మైక్రోప్రాసెసర్ల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. పెంటియం ప్రాసెసర్ డిజైన్ బృందానికి నేతృత్వం వహించారు. ఇంటెల్ దక్షిణాసియా విభాగానికి డైరెక్టర్‌గా వ్యవహరిం చారు. ఆయన సతీ మణి మూడేళ్ల క్రితమే చనిపోయా రు. కుమార్తె, కుమారుడు అమెరికాలో నివాసముంటున్నారు. సైని మృతిపై ఇంటెల్ ఇండియా తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ఆయన ఓ విజయవంతమైన ఆవిష్కర్తగా, అత్యుత్తత నాయకుడిగా, విలువైన మెంటార్‌గా గుర్తుండిపోతారని పేర్కొంది.



## ఎయిరిండియాకు డిజిసిఎ జరిమానా

**న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 29:** ప్రముఖ విమానయాన సంస్థ ఎయి రిండియాకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవి యేషన్ (డిజిసిఎ) భారీ జరి మానా విధించింది. వీల్‌చైర్ కొరత కారణంగా విమానం నుంచి టెర్మినల్ బిల్డింగ్ వరకు నడవడంతో 80యేళ్ల వ్యక్తి మరణించిన ఘటనలో ఎయి రిండియాకు రూ.30లక్షల ఫైన్ విధిస్తూ నిర్ణ యం తీసుకుంది. ఫిబ్రవరి 12న భారత సంతతికి చెందిన వృద్ధ ప్రయాణికులు తన భార్యతో కలిసి ఎయిరిండియా విమానంలో న్యూయార్క్ నుంచి ముంబైకి వెళ్లిన సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. అంతేకాకుండా ఈ ఘటనకు సంబంధించి సదరు ఉద్యోగులపై ఎయిర్‌లైన్ తీసుకున్న చర్య గురించి స్పష్టతలేకపోవడం, భవిష్యత్తులోఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తీసుకున్న దిద్దుబాటు చర్యలగురించి చెప్పడంలో ఎయిరిండియా విఫలం కావడంతో జరిమానా విధించినట్లు ఓ అధికారి తెలిపారు. వైకల్యం ఉన్న వ్యక్తులకు సంబంధించి ఉన్న నిబంధలను పాటించడంలో ఎయిరిండియా వైఫల్యాన్ని ఎత్తిచూపుతూ వచ్చిన ఫిర్యాదులు, వార్తలను అనుసరించి డిజిసిఎ నిర్ణయం తీసుకుంది.

## జిపిటి హెల్త్‌కేర్ లిస్టింగ్ ర్యాలీ

**ముంబై, ఫిబ్రవరి 29:** జిపిటి హెల్త్‌కేర్ కంపెనీ ఐపిఒ స్టాక్ మార్కెట్ ప్రయాణంలోనూ ఐపిఒ షేర్లు బలమైన ప్రారంభాన్ని నమోదు చేశాయి. జిపిటి హెల్త్‌కేర్ షేర్లు బిఎస్ఇలో 16శాతం కంటే ఎక్కువ లాభంతో రూ.216.15 రేటు వద్ద జాబితా చేయపడ్డాయి. ఇదే క్రమంలో ఎన్ఎస్ఇలో 15.59శాతం ప్రీమియంతో రూ.215 వద్ద లిస్టయ్యాయి. వాస్తవానికి కంపెనీ ఇన్వెస్టర్లకు ఒక్కో షేరును రూ186 రేటు వద్ద కేటాయించబడ్డాయి. ఈ క్రమంలో ఫిబ్రవరి 22-26 వరకు రిటైల్ ఇన్వెస్టర్ల కోసం అందుబాటులో ఉన్నాయి. అయితే లిస్టింగ్ తర్వాత కొద్దిసేపటికే జిపిటి హెల్త్‌కేర్ షేర్లు పడిపోయాయి. బిఎస్ఇలో కంపెనీ షేర్లు 5శాతం క్షీణించి రూ.205కి చేరుకోగా ఎన్ఎస్ఇలో దాదాపు 4శాతం క్షీణతతో రూ.207.20వద్ద ట్రేడవుతున్నాయి. పెట్టుబడిదారుల కోసం కంపెనీ ఒక్కో లాట్ పరిమాణాన్ని 80షేర్లుగా నిర్ణయించింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.525.14 కోట్లను విజయవంతంగా సమీకరించింది. జిపిటి హెల్త్‌కేర్ ఐపిఒ మొత్తం 8.52 సార్లు సభ్యత్వం పొందింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 2.44 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 11.02 రెట్లు, క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ విభాగం 17.30 రెట్లు వాటాను పొందింది. జిపిటి హెల్త్‌కేర్ 1989లో ప్రారంభించింది. కంపెనీ తూర్పు భారతదేశంలో ఐఎల్ఎస్ హాస్పిటల్స్ బ్రాండ్ పేరుతో మల్టీ స్పెషాలిటీ ఫుల్ సర్వీస్ హాస్పిటల్ చైన్ నిర్వహిస్తోంది.




## స్పామ్ కాల్స్ నియంత్రణకు ట్రాయ్ కీలక నిర్ణయం..

**ముంబై, ఫిబ్రవరి 29:** రోజూ పదుల సంఖ్యలో వస్తున్న స్పామ్ కాల్స్ చూసి విసుగురాక మానదు. వీటిని అరికట్టేందుకు టెలికం నియంత్రణ సంస్థ కూడా రంగంలోకి దిగింది. ఫోన్ చేసే వ్యక్తి ఎవరో తెలుసుకునేందుకు వీలుగా ఓ కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకురానున్నట్లు తెలుస్తోంది. మొబైల్స్ ద్వారా వచ్చే ఇబ్బందికరమైన, మోసపూరిత స్పామ్ కాల్స్ పరిష్కారానికి టెలికం రెగ్యులేటర్ ట్రాయ్ కీలక నిర్ణయం తీసుకుంది. కాల్ వచ్చేటప్పుడు కాలర్ల పేర్లను ప్రదర్శిం చాలని గతంలోనే ప్రతిపాదించింది. కాగా ఇప్పుడు దాన్ని అమలు చేసేందుకు అడుగులు వేస్తోంది. ఇందుకు వీలుగా కాలర్ వివరాలను అందించేందుకు కస్టమర్ అప్లికేషన్ ఫారమ్ (సిఎఎఫ్)ను ప్రామాణికంగా తీసుకోనుంది. కాలింగ్ నేమ్ ప్రెజెంటేషన్ (సిఎన్‌పి) అనే సప్లిమెంటరీ సర్వీస్‌ను భారతీయ టెలికమ్యూ నికేషన్ నెట్‌వర్క్ లో ప్రవేశపెట్టాలని టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) సిఫార్సు చేసింది. ఎవరైనా కాల్ చేసినప్పుడు ఫోన్ స్క్రీన్‌లపై కాలర్ పేరు ప్లాష్ అయ్యేలా చేసేందుకు ఈ సర్వీస్ ఉపయోగపడుతుంది. కస్టమర్ అప్లికేషన్ ఫారమ్‌లో సబ్‌స్క్రైబర్ అందించిన పేరు, గుర్తింపు సమాచారాన్ని ఈ ప్రయోజనం కోసం ఉపయోగించాలని నియంత్రణ సంస్థ భావిస్తోంది. ట్రూకాలర్, భారత్ కాలర్ ఐడి, యాంటీ స్పామ్ వంటి థర్డ్-పార్టీ యాప్‌లు కూడా ఈ తరహా కాలింగ్ పార్టీ పేరు గుర్తింపు సేవలను అందిస్తున్నాయి. ఇవి క్రౌడ్-సోర్స్ డేటా ఆధా రంగా ఉంటాయి కాబట్టి అంత నమ్మదగినవి కాదు. ఇప్పటికే సిఎన్‌పి సేవపై వాటాదారులు, ప్రజలు, ఇండస్ట్రీ ప్లేయర్స్ వ్యాఖ్యలను కోరుతూ ట్రాయ్ ఒక సంప్రదింపు పత్రాన్ని విడుదల చేసింది. వివిధ వర్గాల నుంచి వచ్చిన ఇన్‌పుట్‌ల ఆధా రంగా దాని స్వంత విశ్లేషణతో భారత టెలి కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లో కాలింగ్ నేమ్ ప్రెజెంటేషన్ సర్వీస్ పరిచయంపై తన సిఫార్సులను ఖరారు చేసింది. రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా వంటి ప్రముఖ సంస్థలు కాలింగ్ నేమ్ ప్రెజెం టేషన్ అమలును తప్పనిసరి చేయకూడదని, ఐచ్ఛికంగా ఉంచాలని గతంలో వాదించారు.




# స్వదేశంలో టీమ్ ఇండియా భారీ విజయాలు



## టెస్టు క్రికెట్ చరిత్రలో రికార్డు సృష్టించిన రాజ్‌కోట్

**హైదరాబాద్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:** భారత్ జట్టు మూడు ఫార్మాట్‌లలో కొంత కాలంగా భారీ విజయాలతో దూసుకుపోతోంది. ఎలాంటి జట్టునైనా చీల్చిచెండాడుతోంది. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీజ్‌ను భరత్ మరో మ్యాచ్ మిగిలుండగానే గెలుచుకుంది. ఈ క్రమంలో టీమ్ ఇండియా స్వదేశంలో చివరి 16 టెస్టు సిరీస్‌లను కైవసం చేసుకుని జైత్రయాత్ర కొనసాగిస్తుంది. అయితే బజ్‌బాల్ వ్యూహాన్ని నమ్ముకొని భారత్ పర్యటనకు వచ్చిన ఇంగ్లాండ్‌పై టీమిండియా పూర్తి ఆధిపత్యం చలాయిస్తోంది. ఈ క్రమంలో ప్రస్తుత సిరీస్‌లో రాజ్‌కోట్ టెస్టులో టీమ్ ఇండియా 434 పరుగుల భారీ తేడాతో నెగ్గి సంచలనం సృష్టించింది. పరుగుల పరంగా టెస్టుల్లో అతిపెద్ద టెస్టులో అతిపెద్ద విజయాన్ని నమోదు చేసి భారత్ రికార్డు కొట్టింది. అయితే గతంలోనూ సొంత గడ్డపై టీమ్ ఇండియా ఇంగ్లాండ్‌ను చిత్తు చిత్తుగా ఓడించిన సందర్భాలు ఉన్నాయి. అందులో కొన్ని భారీ విజయాలను పరిశీలిస్తే..

**గుజరాత్ (2024):** రాజ్‌కోట్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్టులో భారత్ 434 పరుగుల తేడాతో గెలిచి రికార్డు సృష్టించింది. టెస్టు క్రికెట్ చరిత్రలోనే పరుగుల పరంగా భారత్ జట్టు ఇదే అత్యంత పెద్ద విజయం కావడం విశేషం. అద్భుతమైన ఆటతీరుతో రోహిత్‌శర్మ సేన ఈ గ్రాండ్ విక్టరీని తమ ఖాతాలో వేసుకుంది.

**మొహాలి (2001):** తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 238 పరుగులకే ఆల్ అవుట్ అయింది. టీమ్ ఇండియా ఆల్ రౌండర్ హర్భజన్‌సింగ్ ఐదు వికెట్ల ప్రదర్శనతో మెరిశాడు. ఆ తర్వాత దీప్‌దాస్‌గుప్తా (100), సచిన్ తెండూల్కర్ (88), రాహుల్ ద్రవిడ్ (86) రాణించడం వల్ల టీమ్ ఇండియా 231 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. ఇక రెండో ఇన్నింగ్స్‌లో అనిల్‌కుంబ్లే బౌలింగ్‌తో మాయాజాలం చేశాడు. ఏకంగా 6 వికెట్లు నేలకూల్చి ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు. ఫలితంగా రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 235 పరుగులకే ఆల్‌అవుట్ అయి భారత్‌కు కేవలం 5 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ అతి స్వల్ప లక్ష్యాన్ని ఛేదించిన భారత్ ఘన విజయాన్ని నమోదు చేసింది.

**చెన్నై (2008):** అప్పటి ఇంగ్లాండ్ కెప్టెన్ అతి విశ్వాసంతో రెండో ఇన్నింగ్స్‌ను 311-9 వద్ద డిక్లేర్డ్ చేశాడు. ఇక తొలి ఇన్నింగ్స్‌లో 75 పరుగుల ఆధిక్యం సాధించిన ఇంగ్లాండ్ 387 రన్స్ టార్గెట్‌ను భారత్ ముందుంచింది. ఈ క్రమంలో టీమ్ ఇండియా ధాటిగా ఆడింది. దిగ్గజ ప్లేయర్ సచిన్ తెండూల్కర్ (103 నాటౌట్) శతకానికి తోడు, వీరేంద్ర సెహ్వాగ్ (83), యువరాజ్ సింగ్ (85 నాటౌట్), గౌతమ్ గంభీర్ (66) సమిష్టిగా రాణించి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించారు.

**అహ్మదాబాద్ (2012):** ఛైతేశ్వర్ పూజారా (206) డబుల్ సెంచరీకి తోడు వీరేంద్ర సెహ్వాగ్ (117), యువరాజ్‌సింగ్ (74) భారీ ఇన్నింగ్స్‌తో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 521-8 వద్ద డిక్లేర్డ్ చేసింది భారతన స్పిన్నర్ ప్రజ్ఞాన్ ఓజా అద్భుత బౌలింగ్‌తో తొలి ఇన్నింగ్‌సలో 5 వికెట్లు దక్కించుకున్నాడు. ఫలితంగా ఇంగ్లాండ్ 191 పరుగులకే ఆల్ అవుట్ అయింది. దీంతో భారత్ ప్రత్యర్థిని ఫాలోఆన్‌లోకి నెట్టింది. రెండో ఇన్నిర్స్‌లో ఇంగ్లాండ్ 406 పరుగులు చేసి, భారత్‌కు 77 పరుగుల టార్గెట్‌ను నిర్దేశించింది. ఈ స్వల్ప టార్గెట్‌ను టీమ్ ఇండియా 1 వికెట్ కోల్పోయి ఛేదించింది.

**చెన్నై (2016):** తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ 477 పరుగులు చేసి ఫుల్ కాన్ఫిడెన్స్‌గా ఉంది. అయితే కరుణ్‌నాయర్ (303) ట్రిపుల్ సెంచరీకి తోడు కెఎల్ రాహుల్ (199), పార్థివ్ పటేల్ (71), రవిచంద్రన్ అశ్విన్ (67), రవీంద్ర జడేజా (51) రాణించడం వల్ల భారత్ టెస్టు చరిత్రలో అత్యధిక స్కోర్ (759/7) నమోదు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో తేలిపోయిన ఇంగ్లాండ్ కేవలం 207 పరుగులకే ఆల్ అవుట్ అయింది. దీంతో భారత్ ఇన్నింగ్స్, 75 పరుగుల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది.

## రాహుల్ ఔట్, బుమ్రా ఇన్

### ధర్మశాల టెస్టుకు జట్టును ప్రకటించిన బిసిసిఐ

**హైదరాబాద్, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:** ఇంగ్లం డ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా మిగిలి ఉన్న ఐదో టెస్టుకు బిసిసిఐ భారత్ జట్టును ప్రకటించింది. మార్చి 7 నుండి ధర్మశాల వేదికగా మొదలు కాబోయే ఈ టెస్టులో ఇంగ్లండ్, ఇండియా మధ్య జరుగనుంది. ఈ టెస్టులో ఆడతాడనుకున్న మిడిలార్డర్ బ్యాటర్ కెఎల్ రాహుల్ తొడ కండరాల గాయంతో ఇబ్బంది పడుతుండ టంతో బిసిసిఐ అతడిని కూడా పరిగణలోకి తీసుకోలేదు. నాలుగో టెస్టులో విశ్రాంతి తీసుకున్న స్టార్ పేసర్ జస్ప్రిత్ బుమ్రా తిరిగి జట్టులోకి చేరనున్నాడు. ఈ 2 మార్పులతో పాటు, నాలుగో టెస్టువరకూ జట్టుతోనే ఉన్న వాషింగ్టన్ సుందర్‌ను బిసిసిఐ రిలీజ్ చేసిం ది. అతడు రంజీ ట్రోఫీలో భాగంగా మార్చి 2 నుండి ముంబైతో జరుగబోయేసెమీస్ మ్యాచ్ కొరకు తమిళనాడుకు ఆడనున్నాడు. ఈ మూడు మార్పులు తప్ప భారత్ జట్టులో మార్పులేమీ చోటు చేసుకోలేదు. ఇదిఇలా ఉండగా హైదరాబాదన టెస్టులోఆడి ఆ తర్వా త గాయంతో వెనుదిరిగిన కెఎల్ రాహళ్ త్వరలోనే లండన్ వెళ్ల నున్నట్లు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఒక ప్రకటనలో వెల్ల డించింది. కాగా ఐదో టెస్టుకు భారత్ జట్టు ను ప్రకటించగా, అందులో రోహిత్‌శర్మ (కెప్టెన్), జస్ప్రిత్‌బుమ్రా (వైస్‌కెప్టెన్), యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రజత్ పాటిదార్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), కెఎస్ భరత్ (వికెట్ కీపర్), దేవదత్ పడి క్కల్, ఆర్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ముకేష్ కుమార్, ఆకాశ్‌దీప్ ఉన్నారు.


**16th DEATH ANNIVERSARY**

"He Whose Mind is Not Shaken By Adversity, Who Does Not Hanker After Pleasures, Who is free from Attachment, fear and Anger, He is The Saga of Steady Wisdom". Bhagvad Gita



D.O.B : 03 - 07 - 1921    D.O.D : 01 - 03 - 2008

**SHRI RAM SHARANJI SANGHI**

Founder Chairman
Sanghi Group of Industries

IN LOVING MEMORY

His Guiding Spirit has Been and will always be the Source of Inspiration for all of us.

ANJANA ANAND SANGHI
SUDHIR - USHA SANGHI
RAVI - ANITA SANGHI
GIREESH - ALKA SANGHI
SHOBHA - RAMESH JAIN
JAISHREE - SHASHI MITTAL
ALL GRAND CHILDREN & GREAT GRAND CHILDREN
AND ENTIRE FAMILY


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14 Air Surcharge: Delhi : 40 Ps.